
సంపుటి 6, సంచిక 17

మార్చి 1-15, 2026

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్




ఇ-కాపీ కోసం



# ప్రగతి

## వేగం, పరిధి, విజయం

వికసిత్ భారత్ @ 2047 – ఒక జాతీయ సంకల్పం. సమయ నిర్దేశిత లక్ష్యం. ప్రగతి దానికి ఒక శక్తిమంతమైన సాధనంగా మారింది. జాతీయ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో చేరేందుకు భరోసా అందిస్తోంది.

కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం : మార్చి 10, ఆవిర్భావ దినోత్సవం

# విధినిర్వహణపై చెక్కుచెదరని అంకిత భావం

**గత 57 సంవత్సరాలుగా కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్) జాతీయ భద్రతలో అత్యున్నత ప్రమాణాలు అందిస్తోంది. "భద్రతా కవచం"గా పేరొందిన సిఐఎస్ఎఫ్ సిబ్బంది దేశవ్యాప్తంగా పోర్టులు, విమానాశ్రయాలు, మెట్రో స్టేషన్ల వంటి కీలక రవాణా కేంద్రాలను నిత్యం సందర్శించే కోటి మంది పైగా ప్రజలకు అన్ని రకాల ముప్పుల నుంచి రక్షణ కల్పిస్తోంది.**



- దేశ పారిశ్రామిక, విద్యా సంస్థల సంరక్షణలోను, అవి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కీలకంగా పని చేయడంలోను సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం.
- సిఐఎస్ఎఫ్ సిబ్బంది దేశంలో నూతనంగా నిర్మించిన పార్లమెంటు భవన సంరక్షణ బాధ్యత కూడా వహిస్తున్నారు.
- వినయం, సంయమనంతో సిఐఎస్ఎఫ్ సిబ్బంది నిత్యం ఢిల్లీ మెట్రోలో తిరిగే 70 లక్షల మంది పైగా ప్రజలకు సురక్షిత ప్రయాణావకాశం కల్పిస్తున్నారు.

**250** పైగా పోర్టుల భద్రతను వారు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

"సిఐఎస్ఎఫ్ సిబ్బంది అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. వృత్తి నైపుణ్యం, అంకిత భావం, సాహసానికి మారుపేరుగా ఈ దళం మన్ననలందుకుంటోంది. మన దేశానికి చెందిన కీలకమైన మౌలిక వసతులను నిరంతరం సంరక్షిస్తూ, కోట్లాది మందికి భద్రత కల్పిస్తూ ఈ దళం సిబ్బంది మన భద్రతా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు. విధి నిర్వహణ పట్ల వారికి గల చెక్కు చెదరని సంకల్పం అత్యంత ప్రశంసనీయం.

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 17 | మార్చి 1-15, 2026



సంపాదకులు

ధీరేంద్ర ఓఝూ

ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,

పత్రికా సమాచార కార్యాలయం,

న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్

సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్

పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్

అఖిలేష్ కుమార్

చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు

సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)

రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)

నదీమ్ అహ్మద్ (ఉర్దూ)


సీనియర్ డిజైనర్

ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్

అభయ్ గుప్తా

సత్యమ్ సింగ్


13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి


https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:

https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...




**ముఖపత్ర కథనం**

2015 సంవత్సరం మార్చిలో ఏర్పాటు చేసిన ప్రగతి వేదిక గత దశాబ్ది కాలంలో 50 సమావేశాలు నిర్వహించింది. రూ.85 లక్షల కోట్లకు పైబడిన విలువ గల 382 ప్రాజెక్టుల వేగం పెంచింది. ఈ వేదిక దేశవ్యాప్తంగా విభిన్న రాష్ట్రాల్లో దీర్ఘకాలంగా నిలిచిపోయిన ప్రాజెక్టులు వేగంగా పూర్తి కావడానికి దోహదపడింది. 140 కోట్ల మంది ప్రజల అభివృద్ధికి ఇది భరోసాగా నిలుస్తోంది. |12-31

**సేవా తీర్థ్, కర్తవ్య భవన్**




సేవా తీర్థ్, కర్తవ్య భవన్ రెండూ కేవలం భవనాలు కాదు, మారిన పని సంస్కృతీ చిహ్నాలు. పాలించడం కాదు, సేవ చేయడమే స్ఫూర్తి గా పని చేస్తున్న ప్రదేశాలు. |7-9




**జాతీయ గేయంలోని 6 చరణాలు పాడాల్సిందే...**

**సమయం : 3 నిముషాల 10 సెకండ్లు**

జాతీయ గీతం, వందే మాతరం గేయంపై కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. |10-11


**సంక్షిప్త సమాచారం** |4-5

**వ్యక్తిత్వం : రైఫిల్ మ్యాన్ సంజయ్ కుమార్**
వారి ఆయుధాలతోనే శత్రువును తుదముట్టించిన యోధుడు |6

**కనెక్టివిటీ వేగం పెంపునకు అనుమతి, అర్బన్ చాలెంజ్ ఫండ్ ప్రారంభం**
పలు నిర్ణయాలు తీసుకున్న కేంద్ర కేబినెట్ |32-34

**పిఎం మోదీ మంత్రం : విద్య, కళలు రెండూఉపయోగకరమే**
పిఎం మోదీ "పరీక్షా పే చర్చ" 2026 ఎపిసోడ్ 2 |35-37

**నేడు భారత్ ముందువరుసలో నిలిచి నాయకత్వం వహిస్తోంది**
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం |38-41

**ఇటి నౌ శిఖరాగ్ర సదస్సు 2026 : పిఎం నరేంద్ర మోదీ ప్రసంగం**
అందుకే మేం మొత్తం వ్యవస్థను మార్చేందుకు కృషి చేశాం |42-43

**భద్రత, అభివృద్ధిలో కొత్త అధ్యాయం**
అసోంకు అభివృద్ధి కానుకలు అందించిన పిఎం మోదీ |44-45

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు-ఎక్స్‌పో 2026**
సరికొత్త ఆలోచనలు, ఇన్నోవేషన్, ఉద్దేశాల సంగమం |46-47

**...ఆ రకంగా జనాభాలో ఆ అర్ధభాగం అభివృద్ధికి చోదక శక్తులుగా నాయకత్వం వహిస్తారు**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేకం |48-51

**స్నేహం నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యానికి**
ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రెండు రోజుల మలేసియా పర్యటన సందర్భంగా కీలక అంగీకారాలు |52-53

**సరికొత్త అవకాశాలకు ద్వారాలు తెరిచిన భారత-అమెరికా వాణిజ్య ఒప్పందం**
ప్రపంచంలోని రెండు అతి పెద్ద ప్రజాస్వామిక, ఆర్థిక శక్తుల మధ్య కుదిరిన అంగీకారం |54-56



Published: Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
Communication Address : Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
E-Mail : response-nis@pib.gov.in, RNI No. : DELTEL/2020/78829

# సంపాదకీయం...

## ప్రగతి : అభివృద్ధిని వేగవంతం చేసే పరివర్తిత వేదిక

***నమస్కారం,***

జనశక్తి అత్యంత శక్తిమంతమైన సాధనం. పౌరుల ప్రయోజనాన్ని ఆశించి చేపట్టిన సంక్షేమ ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయకపోతే దాని ప్రభావం నేరుగా జాతి పురోగతిపై పడుతుంది. ప్రాజెక్టులు ప్రారంభించినా తరచు అవి అసంపూర్తిగా ఉండిపోయిన కాలం ఒకటుంది. సంబంధిత శాఖలు, ఇతర భాగస్వామ్య వర్గాల సమన్వయ లోపం కారణంగా సమస్యలు పరిష్కారం కాకుండా నిలిచిపోయేవి లేదా సరైన పర్యవేక్షణకు నోచుకునేవి కాదు. ఫలితంగా అభివృద్ధి స్తంభించిపోవడంతో పాటు ప్రాజెక్టు వ్యయాలు గణనీయంగా పెరిగిపోయేవి. 2015 మార్చిలో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఆధారిత, బహుముఖీన వేదిక ప్రగతి (సానుకూల పాలన, సకాలంలో అమలు) గత దశాబ్ది కాలంగా గేమ్ చేంజర్‌గా మారింది. ప్రగతికి నివేదించిన ప్రాజెక్టులన్నింటినీ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వయంగా పర్యవేక్షిస్తారు. సంబంధిత శాఖలు, మంత్రిత్వ శాఖలు, రాష్ట్రప్రభుత్వాల అధికారులు, ఇతర భాగస్వామ్య వర్గాలన్నీ ఈ సమీక్షలో పాల్గొంటారు. ఆ ప్రాజెక్టుల్లో ఎదురవుతున్న సమస్యలన్నింటికీ అవసరమైన పరిష్కారాలు చూపడం ద్వారా ఈ వేదిక వాటికి కొత్త ఉత్తేజం కల్పిస్తుంది.

గత 10 సంవత్సరాల కాలంలో నిరంతర సమీక్ష, సకాలంలో అమలు, స్పష్టమైన ఆదేశాల ద్వారా ఈ వేదిక దేశాభివృద్ధిని వేగవంతం చేసింది. ఇటీవలే ప్రగతి 50వ సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ఈ వేదిక రూ.85 లక్షల కోట్లకు పైబడిన వ్యయంతో చేపట్టిన 382 జాతీయ స్థాయి ప్రాజెక్టులకు వేగం, పరిధి కల్పించింది. సకాలంలో ప్రాజెక్టుల పూర్తికి ప్రగతి ఒక చిహ్నంగా మారింది. ఇది పరివర్తితమైన చర్య అని ఆక్స్‌ఫర్డ్ తన అధ్యయనంలో తేల్చింది. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాన్ని చేరే దిశగా సాగుతున్న ప్రయాణానికి ప్రగతి కొత్త ఉత్తేజం ఇచ్చింది. ఈ సంచికలో ముఖపత్ర కథనంగా దీన్ని ప్రచురిస్తున్నాం.

వ్యక్తిత్వ విభాగంలో పరమ వీర చక్ర అవార్డు గ్రహీత రైఫిల్‌మాన్ సంజయ్ కుమార్ గురించి చదవండి. భారత–అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం, రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సమాధానం ఎడిటెడ్ చేసిన వెర్షన్, ఆయన మలేసియా పర్యటన, పరీక్షా పే చర్చ, గత 15 రోజుల్లో ప్రధానమంత్రి పాల్గొన్న కార్యక్రమాలు ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు.

మార్చి 10 కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లోపలి కవర్ పేజీలో ప్రత్యేక కథనం, మార్చి 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంపై వెనుక కవర్ పేజీ ప్రత్యేక కథనం ఈ సంచికలో భాగంగా ఉన్నాయి.


***మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి***

**( ధీరేంద్ర ఓఝా)**

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**

*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్




### పత్రికలోని సమాచారం అత్యంత స్ఫూర్తిదాయకం, చదివేందుకు ఆనందకరం

న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదవడాన్ని నేనెంతో ఆనందిస్తున్నాను. ఈ పత్రికలో అందిస్తున్న సమాచారం అత్యంత ఉపయోగకరం. భారత ప్రజలందరినీ పరస్పరం సన్నిహితులను చేస్తున్నందుకు ధన్యవాదాలు. ఇందులోని సమాచారం అత్యంత స్ఫూర్తిదాయకంగా ఉంది. పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇందులో ప్రచురించే వ్యాసాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. ఈ పత్రికను ఎంతో చక్కగా డిజైన్ చేస్తున్నారు.

**శ్రీకృష్ణ మండల్**

### దేశాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై విశ్వసనీయ సమాచారం

ఎంతో ప్రత్యేకమైన, ముఖ్యమైన సమాచారం అందిస్తున్నందుకు న్యూ ఇండియా సమాచార్ టీమ్ అందరికీ ధన్యవాదాలు. పౌరులకు సంపూర్ణ సమాచారం అందించే మీ ప్రయత్నాల్లో విజయం కొనసాగాలని నేను ఆకాంక్షిస్తున్నాను. ఈ పత్రిక చదివితే దేశాభివృద్ధి కోసం ప్రభుత్వం రూపొందించిన విధానాలు, కార్యక్రమాల గురించిన సుస్పష్టమైన, విశ్వసనీయమైన అవగాహన యువతకు ఏర్పడుతుంది.

thirubjp2020@gmail.com

### కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమగ్ర, విశ్వసనీయ సమాచారం

ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, పథకాలకు సంబంధించిన సవివరమైన, విశ్వసనీయ సమాచారం అందిస్తున్న అద్భుతమైన పత్రిక న్యూ ఇండియా సమాచార్. ఈ పత్రిక అందిస్తున్న సమాచారం ఎంతో సమాచారయుతంగాను, ఉపయోగకరంగాను ఉన్నట్టు నేను గుర్తించాను. తనపై గల బాధ్యతలు చక్కగా నెరవేరుస్తున్న బలమైన, బాధ్యతాయుతమైన ప్రధానమంత్రి ఉండడం భారతదేశానికి అదృష్టం. ఈ అంశాలన్నింటినీ పౌరులకు సుస్పష్టంగా అందించడంలో న్యూ ఇండియా సమాచార్ పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయం.

**మొహిత్ చౌహాన్**
mohit.cm1326@gmail.com

### వ్యాసాలు, నివేదికలు అత్యంత స్ఫూర్తిదాయకం

నేను ప్రస్తుతం న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదువుతున్నాను. ఈ పత్రికలోని వ్యాసాలు, నివేదికలు అత్యంత స్ఫూర్తిదాయకం. న్యూ ఇండియా సమాచార్ ఎల్లప్పుడూ అత్యంత ఉపయోగకరమైన సమాచారంతో ఆసక్తికరంగా ఉంటుంది.

**హెచ్.శర్మ**
hsonai@hotmailcom

### పరీక్షలకు తయారయ్యేందుకు అత్యంత సహాయకారి

నేను సివిల్ సర్వీసుల పరీక్షలకు తయారవుతున్నాను. న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా చదువుతాను. నేను పరీక్షలకు తయారుకావడానికి ఈ పత్రిక ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఏదైనా కొత్త విషయం నేర్చుకునేలా ఈ పత్రిక విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటోంది. భారతదేశ అభివృద్ధి, పురోగతి గురించి తెలుసుకునేందుకు విద్యార్థులకు ఈ పత్రిక సహాయకారిగా ఉంది. ఈ పత్రికలో ప్రచురించే వ్యాసాలు తేలిగ్గా అర్థం చేసుకోదగిన సరళమైన భాషలో ఉంటాయి.

**మొహిత్ మౌర్య**
studentindia72@gmail.com

**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నెం-1077, సూచన భవన్, CGO కాంప్లెక్స్, న్యూఢిల్లీ -110003**
**e-Mail: response-nis@pib.gov.in**

*ప్రతి శనివారం-ఆదివారం మధ్యాహ్నం 3:00 నుండి 3:15 వరకు ఆల్ ఇండియా రేడియో FM గోల్డ్‌లో న్యూ ఇండియా సమాచార్ వినడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి.*

సంక్షిప్త సమాచారం




## న్యూఢిల్లీలోని ఏఐఐఏలో
## నగదు రహిత చికిత్స

జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ పరిధిలో పని చేస్తున్న దేశంలోని మొత్తం 32 జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల మెడిక్లెయిమ్ పాలసీలున్న వారికి న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదలో (ఏఐఐఏ) నగదురహిత చికిత్స అందిస్తోంది. ఏఐఐఏ 2026 ఫిబ్రవరి 10వ తేదీన జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్‌తో (జిఐసి) కామన్ ఎంపానెల్‌మెంట్ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌పై (ఎంఓయు) సంతకాలు చేసింది. ఈ చొరవ ఆయుర్వేద ఆరోగ్య సంరక్షణ మరింత సరసమైనదిగా, అందరికీ అందుబాటులో ఉండేదిగా చేస్తుందని ఏఐఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ (వైద్య) పి.కె.ప్రజాపతి అన్నారు. ఫలితంగా రోగులకు ఆయుర్వేద వైద్యంపై విశ్వాసం పెరిగి మెరుగైన ప్రయోజనాలు అందించడం సాధ్యమవుతుందని చెప్పారు. చరిత్రలో తొలిసారిగా ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆయుష్ హెల్త్ ఇన్సూరెన్స్ హెల్ప్‌లైన్ 1800-11-0008ను ఏర్పాటు చేసింది. లబ్ధిదారుల్లో ఏర్పడే బీమా సంబంధిత ప్రశ్నలకు జవాబులు ఇవ్వడంతో పాటు ఆయుష్ బీమా కవరేజిపై ఈ హెల్ప్‌లైన్ అవగాహన కల్పిస్తుంది.



## సైబర్ నేరస్థుల నుంచి
## రూ.8,000 కోట్లకు పైగా ఆదా



దేశంలో డిజిటల్ సేవలు విస్తరిస్తున్న కొద్ది కొత్త రకం ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్నాయి. నానాటికీ పెరుగుతున్న సైబర్ మోసాల నుంచి పౌరులను రక్షించేందుకు ప్రభుత్వం వివిధ స్థాయిల్లో ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్‌ను (ఐ4సి) ప్రారంభించారు. అన్ని రకాల సైబర్ నేరాలపై ఫిర్యాదు చేసేందుకు ఈ ఐ4సి కింద 2021 సంవత్సరంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌ను (https://cybercrime.gov.in), సిటిజెన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను (సిఎఫ్‌సిఎఫ్ఆర్ఎంఎస్) ఏర్పాటు చేశారు. 2025 డిసెంబర్ 31 నాటికి 23.61 లక్షల ఫిర్యాదుల ఆధారంగా రూ.8,189 కోట్లకు పైబడిన విలువ గల సొమ్మును ఆదా చేసినట్టు ఒక నివేదిక తెలుపుతోంది. ఆన్‌లైన్ సైబర్ నేరాలపై ఫిర్యాదుల నమోదుకు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1930ని కూడా నిర్వహిస్తున్నారు.

## 6జిలో ప్రపంచానికి నాయకత్వం వహించనున్న భారత్

ఇండియా ఇక ఏ మాత్రం టెక్నాలజీని అనుసరించే దేశంగా ఉండబోదు. ప్రపంచ డిజిటల్ లీడర్‌గా ఎదిగింది. భారతదేశంలో కమ్యూనికేషన్ విప్లవం ఇక ఏ మాత్రం మెట్రోపాలిటన్ నగరాలకే పరిమితం కాదు. అది గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తోంది. గ్రామీణ ప్రజల జీవితాలు, విద్య, ఆరోగ్యం, జీవనోపాధి రంగాలను ఉత్తేజితం చేస్తోంది. భారతదేశం 4జి విషయంలో ప్రపంచాన్ని అనుసరించిందని, 5జి విషయంలో ప్రపంచంలో కలిసి అడుగేసిందని, 6జి విషయంలో ప్రపంచానికి నాయకత్వం వహించనున్నదని కేంద్ర కమ్యూనికేషన్లు, ఈశాన్య ప్రాంత వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం.సింధియా పార్లమెంటులో ప్రకటించారు. భారతదేశం 5జి సర్వీసులను ప్రపంచంలోనే అమిత వేగంగా విస్తరించింది. కేవలం 22 నెలల కాలంలో 5జి సేవలను 99.9 శాతం జిల్లాల్లో ప్రవేశపెట్టింది. ప్రస్తుతం దేశంలో 40 కోట్ల మంది పౌరులు 5జి సర్వీసుల ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. 2030 నాటికి 100 కోట్ల మంది పౌరులకు 5జి కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది.



# వెలుగుతున్న భారత క్రికెటింగ్ ప్రతిభ

గత 10 సంవత్సరాలకు పైగా దేశంలో క్రీడా వాతావరణం పటిష్ఠం అయింది. మహిళా క్రికెట్ కావచ్చు, అంధ మహిళల క్రికెట్ కావచ్చు లేదా పురుషుల క్రికెట్ కావచ్చు అన్నింటిలోనూ మన క్రీడాకారులు ప్రపంచంలో తమ గుర్తింపును నిరూపించుకుంటున్నారు. జింబాబ్వేలోని హరారేలో జరిగిన వన్ డే ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో అండర్-19 క్రికెట్ టీమ్ వరుసగా ఆరో సారి కప్ గెలుచుకుని చరిత్ర సృష్టించింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ క్రికెట్ టీమ్‌కు అభినందన సందేశం ఇస్తూ "అండర్-19 టీమ్ దేశానికి ప్రపంచ కప్ తెచ్చినందుకు గర్వంగా ఉంది. మన టీమ్ టోర్నమెంట్ అంతటా అసాధారణ నైపుణ్యాలు ప్రదర్శిస్తూ చక్కగా ఆడింది. ఈ విజయం ఎందరో యువ క్రీడాకారులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుంది. రాబోయే క్రీడా కార్యక్రమాల్లో కూడా వారు విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు. ఇది చారిత్రాత్మక విజయం అని పేర్కొంటూ యువ చాంపియన్లను ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ అభినందనలు తెలిపారు. యువ స్టార్, ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ వైభవ్ సూర్యవంశీని రికార్డ్ బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడినందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు.




## భారతీయ అంతరిక్ష కేంద్రానికి మార్గం సుగమం

భారతీయ అంతరిక్ష కేంద్రం అయిదు మాడ్యూళ్ల స్థూల నిర్మాణాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఖరారు చేసింది. సమీక్ష అనంతరం తొలి మాడ్యూల్‌ను ఆమోదించింది. 2028 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం (బిఏఎస్-01) తొలి మాడ్యూల్‌ను అభివృద్ధి చేసి ప్రయోగిస్తారు. ఇస్రో సెంటర్లు/యూనిట్లలో బిఏఎస్-01 మాడ్యూల్ సబ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, టెక్నాలజీ అభివృద్ధి ప్రస్తుతం పురోగతిలో ఉంది. భారతీయ అంతరిక్ష కేంద్రానికి అత్యాధునిక లైఫ్-సపోర్ట్ సిస్టమ్‌లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంటాయి. దిగువ భూ కక్ష్యలో సుదీర్ఘకాలం పాటు ఉండే మానవ ఆవాసాలకు ఇది వీలు కల్పిస్తుంది. సమాజం పైన, ఆర్థిక వ్యవస్థ పైన సానుకూల ప్రభావం చూపే కొత్త టెక్నాలజీలపై అడ్వాన్స్‌డ్ శాస్త్రీయ పరిశోధన, పరీక్షలకు ఇది మద్దతు ఇస్తుంది. తదుపరి దశలో దిగువ భూ కక్ష్యకు ఆవలకు వెళ్లే మానవ సహిత అంతరిక్ష యాత్రలకు కూడా ఇది మద్దతు ఇస్తుంది. గతంలో నిర్వహించిన అంతరిక్ష యాత్రలను; బిఏఎస్-1 అభివృద్ధి, ప్రయోగాన్ని సవరించిన గగన్‌యాన్ కార్యక్రమంలో చేర్చులూ ప్రభుత్వం దాని బడ్జెట్‌ను రూ.20,193 కోట్లకు పెంచింది.




## వందే భారత్ 260 రేక్‌ల తయారీకి ప్రణాళిక

భారతీయ రైల్వే వ్యవస్థ ఎప్పటికప్పుడు ఆధునికతను సంతరించుకుంటూ ఏటా 720 కోట్ల మంది ప్రయాణికులను గమ్యాలకు చేర్చుతోంది. వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ పేరిట నిరంతరం సేవలను కొత్తగా జోడిస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల వందే బారత్ స్లీపర్ రైలును కూడా ఇటీవల ప్రారంభించారు. ఆ సర్వీసును మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సురక్షితం, విశ్వసనీయం, సౌకర్యవంతమైన వందే భారత్ స్లీపర్ ట్రెయిన్ సెట్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని కేంద్ర రైల్వే శాఖ, సమాచార-ప్రసారాల శాఖ, ఎలక్ట్రానిక్స్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. బిఇఎంఎల్, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, ఇతర సాంకేతిక భాగస్వాములు దశలవారీగా వందే భారత్ స్లీపర్ రైళ్ల ప్రోటోటైప్ అభివృద్ధి, టెస్టింగ్, సీరీస్ ఉత్పత్తి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వందే భారత్ స్లీపర్ 260 రేక్‌లను తయారుచేసి డిమాండు, నిర్వహణాపరమైన సంసిద్ధత ఆధారంగా దశలవారీగా సర్వీసులో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.



# వారి ఆయుధాలతోనే శత్రువుల నిర్మూలన



జననం : మార్చి 3, 1976

***కార్గిల్ యుద్ధ కాలంలో అసమాన సాహసాన్ని ప్రదర్శించి వారి ఆయుధాలతోనే శత్రువులను పరాజితులను చేసిన రైఫిల్ మాన్ సంజయ్ కుమార్‌కు పరమ్ వీర చక్ర బహూకరించారు. శరీరం యావత్తు రక్తసిక్తం అయినప్పటికీ యుద్ధభూమి నుంచి వెనక్కి తిరిగి రావడానికి ఆయన నిరాకరించాడు. పాయింట్ ఫ్లాట్ టాప్ పూర్తిగా శత్రువుల నుంచి విముక్తం అయ్యే వరకు ఆయన పోరాటం సాగిస్తూనే ఉన్నాడు.***

హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాకు చెందిన కలోల్ బకైన్ గ్రామంలో 1976 మార్చి 3వ తేదీన జన్మించిన సంజయ్ కుమార్ ముగ్గురు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లల్లో అందరి కన్నా చిన్నవాడు. బాల్యం నుంచి సైన్యంలో చేరాలని కలలు కంటూ ఉండే వాడు. 1965 భారత-పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్న తన పినతండ్రి, ఇతర గ్రామస్థులు చెప్పే యుద్ధక్షేత్రంలోని సాహస గాథలు సంజయ్ కుమార్ సైన్యంలో చేరేందుకు స్ఫూర్తిగా నిలిచాయి. దృఢనిశ్చయుడైన సంజయ్ కుమార్ ఎట్టకేలకు 1996లో సైన్యంలో చేరాలన్న ఆకాంక్ష నెరవేర్చుకోవడంలో విజయుడయ్యారు. జమ్ము, కశ్మీర్ రైఫిల్స్ 13వ బెటాలియన్‌లో సైనికుడుగా చేరాడు.

1999 జూలై 4వ తేదీన 13వ జమ్ము, కశ్మీర్ రైఫిల్స్‌లో ఒక దళానికి నాయకుడైన సంజయ్ కుమార్‌ను జమ్ము కశ్మీర్‌లోని ముష్కో లోయ స్వాధీనం చేసుకునేందుకు పంపారు. ఆ శిఖరాన్ని చేరగానే శత్రువుల బంకర్ నుంచి అతనిపై తీవ్రమైన కాల్పులు జరిగాయి. అలా ఎదురెదురు పోరాటంలో ముగ్గురు చొరబాటుదారులను కాల్చి చంపినప్పటికీ ఆ క్రమంలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన చేసిన పోరాటం, ప్రదర్శించిన సాహసం శత్రు సైనికులను తీవ్ర సంభ్రమానికి గురి చేసింది. వారు యూనివర్సల్ మెషీన్ గన్ వదిలేసి పారిపోయారు. రైఫిల్‌మాన్ సంజయ్ కుమార్ శత్రువులు వదిలేసిన మెషీన్ గన్ తీసుకుని పారిపోతున్న వారిపై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో కూడా చాలా మంది మరణించారు. ఒక పక్క తీవ్రస్థాయిలో రక్తస్రావం అవుతున్నా ఆయన వెనక్కి వెళ్లడానికి నిరాకరించాడు. ఆయన ప్రదర్శిస్తున్న పరాక్రమం సహచరుల్లో కూడా స్ఫూర్తిని నింపింది. ఆ స్ఫూర్తితో వారు శత్రువులను తరిమికొట్టి చిట్టచివరికి ఫ్లాట్ టాప్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు.

అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు రైఫిల్ మాన్ సంజయ్ కుమార్‌కు ఆ యుద్ధం అనంతరం ప్రభుత్వం పరమ్ వీర్ చక్ర బహూకరించింది. 2014 జూలై 2వ తేదీన నయాబ్ సుబేదార్ సంజయ్ కుమార్‌ను భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా నియమించారు. ఆయన అంకిత భావాన్ని గుర్తించిన ప్రభుత్వం 2022 ఫిబ్రవరిలో సుబేదార్ మేజర్‌గా పదోన్నతి కల్పించి నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఇన్‌స్ట్రక్టర్‌గా నియమించింది. 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత సైన్యం ఆయనకు ఆనరరీ కెప్టెన్ ర్యాంకు ఇచ్చింది.




# 'నవ తీర్థాలు'
## సేవ, కర్తవ్య ప్రతీకలు

***కేంద్రప్రభుత్వం "సేవా తీర్థ్", "కర్తవ్య భవన్"లను కేవలం నూతన భవనాలుగా కాకుండా పరివర్తిత పాలనా సంస్కృతి, సత్పపాలన పట్ల కట్టుబాటుకు చిహ్నాలుగా అభివృద్ధి చేసింది. ప్రభుత్వ పనితీరు అధికారం అనే మనస్తత్వం నుంచి సేవాభావం అనే ధోరణికి మారిందనేందుకు ఇవి ప్రతీకలుగా నిలుస్తాయి. ఇది కేవలం వ్యవస్థాత్మక పరివర్తన కాదు...మారిన ఆలోచనా ధోరణి, పనితీరుకు ప్రతిబింబం. ఫిబ్రవరి 13వ తేదీన విజయ ఏకాదశి పర్వదినం నుంచి ప్రధానమంత్రి కార్యాలయం "సేవా తీర్థ్"గా నూతన గుర్తింపు సంతరించుకుంది. అదే పవిత్ర దినాన సాధారణ కేంద్ర సచివాలయ భవనాలు కర్తవ్య భవన్-1, కర్తవ్య భవన్-2 కూడా ప్రారంభమయ్యాయి. వికసిత్ భారత్ దిశగా ప్రయాణంలో ఇది సరికొత్త ఆరంభం.***

నవభారతం సరికొత్త శకంలోకి ప్రయాణిస్తోంది. 2082 విక్రమ సంవత్సరం ఫాల్గుణ మాస శుక్లపక్షంలో విజయ ఏకాదశి పర్వదినాన అంటే ప్రస్తుత కాలెండర్ ప్రకారం 2026 ఫిబ్రవరి 13వ తేదీన భారతదేశ అభివృద్ధి యానంలో నూతన ఆరంభానికి నాంది పడింది. వికసిత్ భారత్ సంకల్పంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సేవా తీర్థ్, కర్తవ్య భవన్‌లను ఆ రోజున ప్రారంభించారు. గతంలో వలస పాలకుల అవసరాలు, ఆలోచనా ధోరణితో నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లను నిర్మించారు. బ్రిటిష్ సామ్రాజ్యాధినేత ఆకాంక్షలకు అనుగుణంగా ఆ భవనాలు నిర్మించినట్టు ఆ సమయంలో వైస్రాయ్ ప్రకటించారు. ఈ భవనాలు అన్నింటి కన్నా ఎత్తైన ప్రదేశంలో ఉండాలని, వాటికి ఏ ఒక్కటీ పోలికగా ఉండరాదని భావించి వాటికి రైసినా హిల్స్‌ను ఎంచుకున్నారు. రైసినా హిల్స్‌కు పూర్తి భిన్నంగా సేవా తీర్థ్ కాంప్లెక్స్‌ను పూర్తిగా భూమికి సమాంతరంగా నిర్మించారు. నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లు వలస పాలన కాలం నాటి ఆలోచనా ధోరణులకు అనుగుణంగా నిర్మాణం అయితే సేవా తీర్థ్, కర్తవ్య భవన్ భారత ప్రజల ఆకాంక్షల సాధన లక్ష్యంగా నిర్మాణం అయ్యాయి. ఈ భవనాల్లో తీసుకునే నిర్ణయాలు 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు తీరడానికి పునాదిగా నిలుస్తాయి.

ఇప్పుడు 21వ శతాబ్ది తొలి పావు భాగం పూర్తయింది. ప్రభుత్వ విధానాలు, పథకాల్లోనే కాదు..కార్యస్థలాలు, భవనాల్లో కూడా వికసిత్ భారత్ విజన్ ప్రతిబింబించడం తప్పనిసరి అని ఈ సందర్భంగా ప్రధానమంత్రి అన్నారు. దేశాన్ని పరిపాలించే ప్రదేశాలు సమర్థవంతం, స్ఫూర్తిదాయకం, ఆకర్షణీయం, చైతన్యశీలంగా ఉండాలని ఆయన నొక్కి చెప్పారు.

సౌత్ బ్లాక్, నార్త్ బ్లాక్‌లలో స్థలం తగినంతగా లేక ఇరుగ్గా ఉండేవి.




**సేవా తీర్థ :** ఈ భవన సముదాయంలో ప్రధానమంత్రి కార్యాలయం, జాతీయ భద్రతా మండలి సచివాలయం, కేబినెట్ సచివాలయం ఉంటాయి. గతంలో ఈ కార్యాలయాలన్నీ వేర్వేరు ప్రాంతాల నుంచి పని చేసేవి.

**కర్తవ్య భవన్ 1 & 2 :** ఆర్థిక మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖ, సమాచార-ప్రసారాల మంత్రిత్వ శాఖ, వ్యవసాయం-వ్యవసాయదారుల సంక్షేమ మంత్రిత్వ శాఖ, రసాయనాలు-ఎరువుల మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ

**ఆధునిక వసతులు :** ఈ భవన సముదాయాలు రెండూ డిజిటల్ అనుసంధానిత కార్యాలయాలు, ప్రజలతో ముఖాముఖికి అనువైన వ్యవస్థీకృత ప్రదేశాలు, కేంద్రీయ రిసెప్షన్ వసతులు కలిగి ఉంటాయి. ఈ భవనాల్లో పునరుత్పాదక ఇంధన, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలు ఉన్నాయి. అలాగే స్మార్ట్ యాక్సెస్ కంట్రోల్ వ్యవస్థ, నిఘా వ్యవస్థలు, ఆధునిక ఎమర్జెన్సీ స్పందన మౌలిక వసతులు వంటి సమగ్ర భద్రతా మౌలిక వసతులు ఈ భవనాలకు ఉన్నాయి.

“


**భారత ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం లక్ష్యంగా సేవా తీర్థ్, కర్తవ్య భవన్‌ల నిర్మాణం జరిగింది. ఇక్కడ తీసుకునే నిర్ణయాలు ఒక నియంత ఆలోచనా ధోరణికి దర్పణంగా ఉండవు. 140 కోట్ల మంది పౌరుల అంచనాలు ముందుకు నడిపేందుకు పునాది వేస్తాయి.**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

## కర్తవ్యం పునాదిగా వికసిత్ భారత్ నిర్మాణం

కర్తవ్యమే కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు పునాది
కర్తవ్యం ఒక ఆరంభం; ఈ శక్తిమంతమైన జాతికి జీవం అందించే సాధనం కర్తవ్యం.
కర్తవ్యం కరుణ, శ్రద్ధలపై ప్రేమ అనే పొడవైన సూత్రంతో ముడిపడిన భావం
కర్తవ్యం ఆకాంక్షల సాధనపై ఆశ
కర్తవ్యం శ్రమించి పని చేయడానికి పరాకాష్ఠ
కర్తవ్యం ప్రతీ ఒక్క సమస్యకు పరిష్కారం; వికసిత్ భారత్‌పై విశ్వాసం కర్తవ్యం
కర్తవ్యం అంటే సమానత్వం, కర్తవ్యం అంటే ఆదర భావం, కర్తవ్యం అంటే సార్వజనీనత, కర్తవ్యం అంటే అన్నింటి కూడిక
కర్తవ్యం ప్రతీ ఒక్కరి మద్దతు, ప్రతీ ఒక్కరి అభివృద్ధి స్ఫూర్తితో ముడిపడిన మంత్రం
కర్తవ్యం జాతి పట్ల అంకిత భావానికి స్ఫూర్తి
కర్తవ్యం ప్రతీ ఒక్కరి జీవితాల్లో వెలుగులను ఉద్దీపింపచేయగల ఆత్మవిశ్వాసం
కర్తవ్యం స్వయం-సమృద్ధ భారత్ ఆనందం
కర్తవ్యం భవిష్యత్ తరాల ఉజ్వల భవిష్యత్తుకు హామీ
కర్తవ్యం మా భారతి జీవన శక్తి పతాకాన్ని మోసే సాధనం
కర్తవ్యం జాతి పట్ల అంకిత భావంతో చేపట్టే ప్రతీ ఒక్క కార్యాచరణ
కర్తవ్యం “నాగరిక్ దేవో భవ” ఆచరణను చైతన్యపరిచే ఒక బాట

సౌకర్యాలు కూడా తగినంతగా లేవు. అవి సుమారు 100 సంవత్సరాల కాలం నాటి నిర్మాణాలు కావడం వల్ల లోపలి భాగాలు క్రమంగా దెబ్బ తింటున్నాయి. అన్నింటితో పాటు ఎన్నో ఇతర సవాళ్లు కూడా ఎదురవుతున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన దశాబ్దాల తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు ఢిల్లీలోని 50కి పైగా విభిన్న ప్రదేశాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి అని ప్రధానమంత్రి అన్నారు. ఆయా మంత్రిత్వ శాఖల భవనాలకు ప్రతీ ఏటా రూ.1,500 అద్దె చెల్లిస్తున్నట్టు చెప్పారు. సుమారు 8,000 నుంచి 10,000 మంది ఉద్యోగులు ఒక భవనం నుంచి మరో భవనానికి తిరగడానికి రోజువారీ లాజిస్టిక్ వ్యయాల భారం దీనికి అదనం అన్నారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్‌ల నిర్మాణంతో ఈ వ్యయాలన్నీ తగ్గి, ఉద్యోగుల సమయం కూడా ఆదా అవుతుందని చెప్పారు. పాత భవనాలను జాతీయ మ్యూజియంకు అంకితం చేయాలని నిర్ణయించినట్టు పిఎం ప్రకటించారు. అవి



## ప్రధానమంత్రి నూతన కార్యాలయం సేవా తీర్థ్

సేవా స్ఫూర్తి భారతదేశ ఆత్మ. సేవా స్ఫూర్తి బారతదేశ గుర్తింపు.

ప్రభుత్వం అంటే సేవ. బాధ్యత అంటే అంకిత భావం.

సేవా తీర్థ్ కేవలం పేరు కాదు; అది ఒక సంకల్పం.

సేవా తీర్థ్ పౌరులకు సేవ అన్న పవిత్ర భావం తొణికిసలాడే ప్రదేశం

సేవా సంకల్ప సిద్ధికి కేంద్రం

నేడు భారతదేశం అభివృద్ధి చెందిన భారత్, స్వయం-సమృద్ధ భారత్ లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

మనం కోట్లాది మంది దేశవాసులకు పేదరికం నుంచి విముక్తి కలిగించాలి. బానిసత్వ భావనల నుంచి దేశాన్ని విముక్తం చేయాలి. సేవా శక్తి ద్వారా మాత్రమే ఈ లక్ష్యాలను మనం సాధించగలుగుతాం.

*ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

యుగే యుగే భారత్ మ్యూజియంలో అంతర్భాగంగా ఉంటాయన్నారు. ఈ భవనాలు భవిష్యత్ తరాల స్ఫూర్తి కేంద్రాలుగా ఉండడంతో పాటు యువత వాటిని సందర్శించినప్పుడు దేశ చారిత్రక వారసత్వం వారికి మార్గదర్శకం చేస్తుందని పేర్కొన్నారు. వలసవాద మనస్తత్వం ఇక ఏ మాత్రం కొనసాగకూడదని 2014 సంవత్సరంలో దేశం సంకల్పించుకుందని పిఎం శ్రీ మోదీ తెలిపారు. ఆ తరహా మనస్తత్వాన్ని మార్చడం లక్ష్యంగా ఒక ప్రచారోద్యమం ప్రారంభమయిందని; ఫలితంగా మృత వీరుల సంస్మరణార్థం నేషనల్ వార్ మెమోరియల్, పోలీసుల సాహసానికి గుర్తింపుగా పోలీస్ మెమోరియల్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అలాగే రేస్ కోర్స్ రోడ్డుకు లోక్ కల్యాణ్ మార్గ్‌గా నామకరణం చేసినట్టు తెలియచేశారు. ఇది కేవలం పేరు మార్పే కాదని, అధికార దర్పాన్ని సేవా భావంగా మార్చే ప్రయత్నమని ఆయన అన్నారు.

సేవా తీర్థ్ కూడా కేవలం పేరు కాదన్నారు. పౌరులకు సేవలందించే పవిత్ర ప్రదేశం, సేవలను సంపూర్ణతా సిద్ధికి చేర్చే స్థలం అన్న సంకల్పానికి చిహ్నమని తెలిపారు. తీర్థ్ అంటే కష్టాల నుంచి విముక్తి కలిగించి లక్ష్యాలకు సాధించేందుకు దోహదపడే సామర్థ్యం గల ప్రదేశమని అర్థంగా ఆయన వివరించారు.

గత 11 సంవత్సరాల కాలంలో సరికొత్త పాలనా నమూనా రూపు దిద్దుకుందని, పౌరుల ప్రయోజనాలే విధాన నిర్ణయాలకు లక్ష్యంగా మారాయని ప్రధానమంత్రి తెలిపారు. "నాగరిక దేవో భవ" అనేది ఒక పదబంధం కాదని, పని సంస్కృతి అని పేర్కొంటూ ఈ కొత్త భవనాల్లోకి ప్రవేశించగానే అధికారులకు ఆ భావం ఏర్పడాలని సూచించారు.

### కోట్లాది మంది పౌరుల జీవనాలు సరళం చేస్తాం

సేవా తీర్థ్‌లో తీసుకునే ప్రతీ నిర్ణయం, అక్కడ కదిలే ప్రతీ ఒక్క ఫైల్, అక్కడ గడిపే ప్రతీ ఒక్క క్షణం 140 కోట్ల మంది పౌరుల జీవితాలు మెరుగుపరిచేందుకే అంకితం కావాలి. ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగి, కర్మయోగి ఒక్క క్షణం పాటు ఆగి "నేడు తాము చేస్తున్న పని కోట్లాది మంది పౌరుల జీవితాలను సరళం చేస్తుందా" అని తమను తాము ప్రశ్నించుకోవాలని సూచించారు. ఇలాంటి ఆత్మశోధనే ఈ ప్రదేశానికి అతి పెద్ద బలం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### 2047 నాటికి వికసిత్ భారత్ దిశను ఈ భవనాలే నిర్దేశిస్తాయి

సేవా తీర్థ్, కర్తవ్య భవన్‌లలో తీసుకునే ప్రతీ నిర్ణయం ఒక ఫైల్‌ను ఆమోదించడానికే పరిమితం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ దిశకు ఒక బాట వేస్తాయి. ఈ లక్ష్యం చేరే మార్గంలో ప్రతీ ఒక్క సంస్థ, ప్రతీ ఒక్క అధికారి, ప్రతీ ఒక్క ఉద్యోగి, ప్రతీ ఒక్క కర్మయోగి పాత్ర అత్యంత కీలకం. సేవా తీర్థ్ సునిశిత ప్రభుత్వ చిహ్నం కావాలి, పౌరుల క్షేమమే ప్రధానంగా సాగే పాలనా నమూనా కావాలి అని ప్రధానమంత్రి తన భావాలను వివరిస్తూ చెప్పారు.




**వందేమాతరంపై ఎంహెచ్ఏ సరికొత్త నిబంధనావళి**

# గీతంలోని ఆరు చరణాలు పాడడం తప్పనిసరి
# సమయం : 3నిముషాల 10 సెకండ్లు

***జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు దేశం నిర్వహించుకుంటోంది. ఈ వేడుకల్లో భాగంగా హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) ఈ గేయానికి సంబంధించి రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థలకు తాజా ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాల ప్రకారం ఏ కార్యక్రమంలో అయినా జాతీయ గీతం జన గణ మన కన్నా ముందుగా ప్రారంభంలో తప్పనిసరిగా జాతీయ గేయం వందేమాతరం గీతం పాడాలి లేదా వినిపించాలి. రాష్ట్రపతి రాక, జాతీయ పతాక ఆవిష్కరణ, గవర్నర్ ప్రసంగం వంటి అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల్లోనూ జాతీయ గేయం అధికారిక వెర్షన్ పాడడం తప్పనిసరి.***

బంకిం చంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం "వందే మాతరం" ఆలాపన విషయంలో అధికారిక నిబంధనావళిని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నాయి. ప్రభుత్వ అధికారక కార్యక్రమాల్లో వందేమాతరం గేయాన్ని ఎప్పుడు, ఎలా పాడాలన్న విషయం ఆ మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. ఆ గీతాలాపన సమయం ఎంత పడుతుంది, ఆ సమయంలో పౌరుల ప్రవర్తన ఎలా ఉండాలి, పాడే విధానం ఏమిటి అన్న అంశాలు ఆ మార్గదర్శకాల్లో పొందుపరిచారు.

కాలపరిమితి

వందే మాతరం గేయం ఆలాపన లేదా వినిపించేందుకు సమయం సుమారు 3నిముషాల 10 సెకండ్లు పడుతుంది.

## మొదట జాతీయ గేయం

ఏ కార్యక్రమంలో అయినా జాతీయ గేయం, జాతీయ గీతం రెండూ పాడడం, వినిపించడం తప్పనిసరి. ఇందులో మొదట జాతీయ గేయాన్ని, ఆ తర్వాత జాతీయ గీతాన్ని ఆలపించడం లేదా వినిపించాల్సి ఉంటుంది.

సినిమా హాళ్లు, చిత్ర ప్రదర్శనలకు ప్రత్యేక మినహాయింపులు

జాతీయ గేయాన్ని ఎప్పుడు ఆలపించినా లేదా వినిపించినా ప్రేక్షకులు కదలకుండా నిలబడాలి. అయితే ఒక న్యూస్‌రీల్ లేదా డాక్యుమెంటరీలో భాగంగా జాతీయ గేయాన్ని ప్రదర్శించినప్పుడు మాత్రం ప్రేక్షకులు అలా నిలబడాల్సిన అవసరం లేదు. చలన చిత్ర ప్రదర్శనకు ఆటంకం ఏర్పడుతుందని, అందువల్ల జాతీయ గేయానికి గౌరవం ప్రదర్శించడానికి బదులుగా గందరగోళం ఏర్పడుతుందన్న భావనే ఇందుకు కారణం.

## మార్గదర్శకాల సిఫారసు

వందేమాతరం గేయాన్ని బ్యాండుపై వాయించినప్పుడు ఆలాపన ప్రారంభానికి ముందు డ్రమ్ బీట్ ద్వారా లేదా భజంత్రీ మోగించడం ద్వారా సంకేతం ఇవ్వాలి.

జాతీయ గేయాన్ని ఆలపించేందుకు అనుమతి (వాద్య ప్రదర్శనకు భిన్నంగా)

జాతీయ గేయం అధికారిక వెర్షన్‌ను ఏయే సందర్భాల్లో పాడడానికి

# वन्दे मातरम्

## राष्ट्रीय गीत के 150 वर्ष का स्मरणोत्सव




### "వందేమాతరం" జాతీయ గేయం చరణాలు

वंदे मातरम्।
सुजलाम् सुफलाम् मलयजशीतलाम्,
शस्यश्यामलाम् मातरम्। वंदे मातरम्।

शुभ्रज्योत्स्ना पुलकितयामिनीम्,
फुल्लकुसुमित द्रुमदलशोभिनीम्,
सुहासिनीम् सुमधुरभाषिणीम्,
सुखदाम् वरदाम् मातरम्। वंदे मातरम्।

कोटि-कोटि कण्ठ कल-कल निनाद कराले,
कोटि-कोटि भुजैर्धृत खरकरवाले,
के बॉले मां तुमि अबले,
बहुबलधारिणीं नमामि तारिणीम्,
रिपुदलवारिणीं मातरम्। वंदे मातरम्।

तुमि विद्या तुमि धर्म, तुमि हृदि तुमि मर्म,
त्वम् हि प्राणाः शरीरे, बाहुते तुमि मां शक्ति,
हृदये तुमि मां भक्ति, तोमारेई प्रतिमा गडि मंदिरे-मंदिरे।
वंदे मातरम्।

त्वम् हि दुर्गा दशप्रहरणधारिणी,
कमला कमलदलविहारिणी,
वाणी विद्यादायिनी, नमामि त्वाम्,
नमामि कमलाम् अमलाम् अतुलाम्,
सुजलां सुफलां मातरम्। वन्दे मातरम्।

श्यामलाम् सरलाम् सुस्मिताम् भूषिताम्,
धरणीम् भरणीम् मातरम्। वंदे मातरम्।

అనుమతిస్తారు (వాద్య ప్రదర్శనకు భిన్నంగా) అన్నది తెలియచేసేందుకు ఒక పెద్ద జాబితా ఇవ్వడం సాధ్యం కాదు. మాతృభూమిపై సముచితమైన గౌరవం ఉండి, సముచితమైన ప్రవర్తన కలిగి ఉన్న ఒక బృందం జాతీయ గేయాన్ని ఆలపించేందుకు సిద్ధపడితే అందుకు ఎలాంటి అభ్యంతరం ఉండదు.

### పాఠశాలల్లో బృందగానం

పాఠశాల పని ప్రారంభానికి ముందు అందరూ ఒక బృందంగా జాతీయ గేయం ఆలపించవచ్చు. పాఠశాలల అధికారులు విద్యార్థుల్లో జాతీయ పతాకం పట్ల గౌరవ భావాన్ని ప్రోత్సహిస్తూ తమ కార్యక్రమాల్లో జాతీయ గేయం లేదా జాతీయ గీతం ఆలపించేందుకు తగు ఏర్పాట్లు చేయవచ్చు.

### వాద్య సంగీతంగా జాతీయ గేయం ప్లే చేయడం

ఈ దిగువన పొందుపరిచిన సందర్భాల్లో జాతీయ గేయం అధికారిక వెర్షన్‌ను వాద్య సంగీతంగా వినిపించవచ్చు.

★పౌర సన్మాన కార్యక్రమాలు

★అధికారిక ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ నిర్వహణలోని ఇతర కార్యక్రమాలకు రాష్ట్రపతి వచ్చినప్పుడు; కార్యక్రమం నుంచి తిరిగి వెళ్లేటప్పుడు

★ఆకాశవాణి, టెలివిజన్‌లో జాతి నుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగంప్రారంభంలోను, చివరన

★రాష్ట్రప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంత అధికార యంత్రాంగాలు నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు గవర్నర్/లెఫ్టినెంట్ గవర్నర్ వచ్చినప్పుడు, తిరిగి వెళ్లేటప్పుడు


★జాతీయ పతాకను కవాతుగా తీసుకుని వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన ఏ ఇతర సందర్భాల్లో అయినా జాతీయ గేయాన్ని ప్లే చేయాలి. ●

## ప్రగతి@50

# సమయానుగుణ అభివృద్ధి అసాధారణ పురోగమనం...

**భారత్ 2014లో నవ్య ప్రగతి పథాన పాదం మోపిన రోజునే- కేవలం ఆమోదాలతో కాకుండా సకాలంలో.. సమన్వయంతో.. జవాబుదారీతనంతో పనిచేస్తేనే ప్రధాన ప్రాజెక్టులు, పథకాలు విజయవంతం కాగలవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రహించారు. ఈ దృక్పథంతో క్రమబద్ధ సమీక్ష, పర్యవేక్షణ లక్ష్యంగా 2015 మార్చి నెలలో 'ప్రగతి' వేదికకు శ్రీకారం చుట్టగా, గత దశాబ్ద కాలంలో ఇది 50 సమావేశాలను పూర్తి చేసుకుంది. తద్వారా దేశవ్యాప్తంగా ₹85 లక్షల కోట్లకు పైగా విలువైన 382 ప్రాజెక్టుల పనులు వేగం పుంజుకున్నాయి. వివిధ రాష్ట్రాల్లో స్తంభించిన, జాప్యంతో కునారిల్లుతున్న కోట్లాది రూపాయల విలువైన ప్రాజెక్టులు ఈ ప్రత్యేక కార్యక్రమం వల్ల వేగంగా పూర్తి కావడంతో అభివృద్ధి ఫలితాలపై దేశంలోని 140 కోట్ల మంది పౌరుల హక్కుకు భరోసా లభించింది.**





- **ఉత్తరప్రదేశ్‌లో సరయు కాలువ ప్రాజెక్టుకు 1978లో ఆమోదం.. 4 దశాబ్దాల తర్వాత 2021లో పూర్తి.**
- **కేరళలోని కొల్లం బైపాస్ ప్రాజెక్టుకు 1975లో ఆమోదం.. 5 దశాబ్దాల తర్వాత 2019లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం.**
- **బీహార్‌లో కోసి రైల్ మహాసేతుకు 2003-04లో ఆమోదం.. రెండు దశాబ్దాల తర్వాత 2020లో పూర్తి.**
- **అస్సాంలో బోగీబీల్ వంతెన ప్రాజెక్టుకు 1997లో ఆమోదం. 2 దశాబ్దాల తర్వాత 2018లో పూర్తి.**
- **అటల్ టన్నెల్ ప్రాజెక్టుకు 2000లో ఆమోదం.. రెండు దశాబ్దాల తర్వాత 2020లో పూర్తి.**
- **తూర్పు-పశ్చిమ పరిధీయ ప్రాజెక్టుకు 2006లో ఆమోదం.. దశాబ్దం తర్వాత 2016-18లో పూర్తి.**
- **నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్టుకు 2007లో ఆమోదం.. రెండు దశాబ్దాల తర్వాత 2025 డిసెంబరులో పూర్తి.**
- **జమ్మూ-ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టుకు 1994లో ఆమోదం.. 3 దశాబ్దాల తర్వాత 2025 జూన్‌లో పూర్తి.**



***ఇప్పుడు ఒక్కసారి ఆలోచించండి... ఓ ప్రాజెక్టు పూర్తి కావడంలో ఇంతింత జాప్యం ఏ జాతీయ ప్రయోజనం కోసం? ఏదో ఒక కారణంతో పనులు ఆగితే.. ఏళ్ల తరబడి స్తంభించిపోయే మునుపటి ప్రభుత్వ పనితీరును ఇది స్పష్టం చేయడం లేదా? జవాబుదారీతనం లేదు... అడిగే వారెవరూ లేరు.. ప్రణాళికలు ఫైళ్లకు పరిమితం.. రాజకీయ స్వార్థం కోసం ప్రకటనలు.. జ్యోతి వెలిగించే వేడుక తప్ప దేశానికి ఒరిగిందేమీ లేదు.. శంకుస్థాపన రాళ్లకు ఏళ్లు రావడం తప్ప పనులు ముందడుగు వేసింది లేదు.. ఈ అసమర్థ వల్ల అనేక ప్రాజెక్టులు దశాబ్దాల తరబడి కాగితాలు దాటి బయటకు రాలేదు.***

ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్చి 2015లో 'ప్రగతి' పేరిట సాంకేతికాధారిత వేదికకు శ్రీకారం చుట్టారు. ఇటీవల ముగిసిన ఈ వేదిక 50వ సమావేశం మన దేశ పురోగమన పథంలో ఓ కీలక మలుపుగా నిలిచింది. ప్రగతి వేదిక ద్వారా ఇప్పటివరకూ ₹85 లక్షల కోట్లకు పైగా విలువైన 382 ప్రాజెక్టులు వేగం పుంజుకున్నాయి. ఈ వేదిక సమావేశాల్లో ఆయా ప్రాజెక్టుల పనుల ప్రగతిని సమీక్షిస్తారు.

## ప్రగతి: సంక్షిప్తంగా

- **ప్రగతి: నవ్య పురోగమన పథం: దేశంలో ఒకనాడు అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రకటన తర్వాత క్షేత్రస్థాయిలో అవి శాశ్వతంగా స్తంభించిపోయే దుస్థితి ఉండేది. కేరళలోని కొల్లంలో 13.5 కిలోమీటర్ల బైపాస్ రహదారి నిర్మాణానికి 5 దశాబ్దాలకు పైగా పట్టింది. ఒడిశాలో ఖుర్దా-బోలంగీర్ రైలు మార్గం పూర్తి కావడానికి 25 ఏళ్లకు పైగా కాలం కరిగిపోయింది.**
- **ప్రగతి ఇది సమాచారం.. సంభాషణ.. సాంకేతికత (ఐసీటీ) ఆధారిత బహుళ-విధాన వేదిక. ప్రాజెక్టులపై క్రమబద్ధ సమీక్ష, అవరోధాల తొలగింపు దీని లక్ష్యం.**
- **ప్రగతి 50వ సమావేశం (2025 డిసెంబర్ 31) మొత్తం ₹85 లక్షల కోట్లకు పైగా విలువైన 382 ప్రాజెక్టులపై సమీక్షను పూర్తిచేసింది.**



*జమ్మూకశ్మీర్ పరిధిలోని రోహ్‌తాంగ్ పాస్ సమీపాన మనాలి–లేహ్ రహదారిని ఏటా శీతాకాలంలో 6 నెలల పాటు మూసివేయాల్సి వచ్చేది. మళ్లీ వేసవి వచ్చేదాకా దేశంలోని ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయేవి. ఇప్పుడీ రహదారిలో ఏడాది పొడవునా.. వాహన రాకపోకలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ మార్గంలో నిర్మించిన అటల్ సొరంగాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2020 అక్టోబరు 3న దేశానికి అంకితం చేయడంతో అసాధ్యం అనుకున్నది సుసాధ్యమైంది.*

> **ఉత్తరం నుంచి దక్షిణం వరకూ...తూర్పు నుంచి పడమర దాకా...దశాబ్దాలపాటు స్తంభించిన.. జాప్యం చోటుచేసుకున్న ప్రాజెక్టులన్నీ సమయానుగుణంగా పూర్తి కావడాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూశారు**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*




కేంద్రంలోని ప్రతి మంత్రిత్వ శాఖ సహా దేశంలోని ప్రతి రాష్ట్రంలో చట్టాలు సహా వీటికి ఎదురయ్యే అవరోధాలు–ఆటంకాల సంబంధిత సమస్యలను ఈ వేదిక పరిశీలిస్తుంది. అన్నిటినీ జాగ్రత్తగా గమనించాక పరిష్కారాన్వేషణ చేస్తారు. ఇలా చురుకైన సమీక్ష, పరిష్కార చర్యలు చేపట్టడంతో రైల్వేలు, రహదారులు, నీటిపారుదల లేదా గ్రామీణ మౌలిక సదుపాయాలు వంటి అనేక రంగాల్లో ప్రాజెక్టులకు అడ్డంకులు తొలగిపోయాయి. ఇందులో భాగంగా జమ్మూ–ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు మార్గం పనులు ఇటీవలే పూర్తయ్యాయి. దట్టమైన మంచు కమ్ముకున్న ఈ పర్వత మార్గంలో వందే భారత్ రైలు ఇప్పుడు సాఫీగా సాగిపోయే వీడియో నేడు విశేష ప్రాచుర్యం పొందుతోంది. ఈ మేరకు ఇక్కడి ప్రజలు– "ఇదేదో విదేశీ విశేషమని పొరబడకండి... ఇది సాక్షాత్తూ భారత్‌లో కనిపించే దృశ్యమే" అని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, ఈ ప్రాజెక్టు పనులు 3 దశాబ్దాలుగా స్తంభించిపోగా, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ చొరవతో ఇది పూర్తయిందనే వాస్తవాన్ని అవగతం చేసుకోవడం ముఖ్యం. అలాగే, అరుణాచల్ ప్రదేశ్‌తో అస్సాంను కలిపే కీలక బోగీబీల్ వంతెన అస్సాంలో నిర్మితమైంది. ఈ ప్రాజెక్టు ఏళ్ల తరబడి నత్తనడకన సాగిన నేపథ్యంలో దీని పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఫలితంగా అస్సాం సహా ఈశాన్య భారత రాష్ట్రాలకు గణనీయ ప్రయోజనంగల ఈ వంతెన ఎట్టకేలకు పూర్తయింది.

ఏదైనా ప్రణాళిక అమలులో... అంటే– పనులు పూర్తికావడంలో విపరీత జాప్యానికి ఇలాంటి నిదర్శనాలు వేల సంఖ్యలో ఉన్నాయి. మరి, దశాబ్దాలుగా స్తంభించిన ఈ పనులను పూర్తి చేసే బాధ్యతను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు భుజాన

వేసుకున్నారు? అన్నది ప్రశ్న... వాస్తవానికి ప్రణాళిక ఎలాంటిదైనా.. సంకల్ప, విధాన, నిర్ణయ సమ్మేళనమే దానికి ప్రాతిపదిక. కాబట్టే, పురోగతి నేడు దానికి పర్యాయపదంగా మారింది. ఇది పాత ప్రాజెక్టులకు పరిమితం కాలేదు... తాను శ్రీకారం చుట్టిన పనుల పురోగమనంపైనా ప్రధానమంత్రి నిరంతరం దృష్టి సారిస్తున్నారు.

‘స్వాగత్’ నుంచి ‘ప్రగతి’ దాకా... నవ్య పురోగమన పథం

ప్రగతి వేదికనే ఉదాహరణగా తీసుకుందాం... ముంబయి నుంచి హిమాచల్ ప్రదేశ్‌లోని ఊనా వరకు కొత్త రైలును నడుపుతామని పార్లమెంటులో నాటి ప్రభుత్వం ప్రకటించింది. కానీ, మోదీ అధికారంలోకి వచ్చేదాకా దశాబ్దాల పాటు అది పట్టాలు ఎక్కలేదు సరికదా... కనీసం కాగితాల మీదకైనా రాలేదు. చివరకు ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన ప్రగతి వేదికపై సమీక్షకు వచ్చినపుడు, పర్వత ప్రాంతాల ప్రజల కలలను నిజం చేస్తూ ఈ సమస్యకు పరిష్కారం లభించింది. ఇలాంటి అనేకానేక సమస్యలను ప్రగతి వేదిక పరిష్కరించింది. ఈ ప్రాజెక్టులన్నీ ఎందుకు స్తంభించాయి.. అంచనా వ్యయం పెరుగుదలకు కారణాలేమిటి? ఏ శాఖ లేదా విభాగం వల్ల జాప్యం చోటుచేసుకుంది? ఇందుకు కారకులెవరు? వంటి అంశాలన్నిటినీ ప్రగతి సమీక్షించింది. ఒక ప్రాజెక్టును ₹900 కోట్ల అంచనా వ్యయంతో పూర్తయ్యేలా ప్రణాళిక రచించినా, పనులు ముగిసే సరికి అది కాస్తా ₹9000 కోట్లకు చేరడం జాప్యానికి నిదర్శనం. అదేవిధంగా నవీ ముంబయి విమానాశ్రయం పనులు ఆగిపోవడంపై 2015లో ప్రగతి వేదికపై సమీక్షించినపుడు ప్రధానమంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దేశ వాణిజ్య రాజధాని ముంబయిలో రెండో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంపై 1997లో తొలుత కమిటీ ఏర్పాటైంది. అంతే... దాదాపు 20 ఏళ్లపాటు ఫైళ్ల

## ప్రగతి వేదిక వేగం.. ప్రాధాన్యాలను ఇలా అర్థం చేసుకోవచ్చు

**‘ప్రగతి’ ప్రారంభం... 2015 మార్చి 25.**

**50** ఇప్పటిదాకా నిర్వహించిన సమావేశాల సంఖ్య.

**382** ప్రధాన ప్రాజెక్టులపై సమీక్ష.

**85** ప్రాజెక్టు పనుల్లో వేగం... వీటి విలువ ₹1 లక్ష కోట్లు.

ఇందులో 61 ప్రభుత్వ పథకాలు కాగా... వీటిలో- ప్రధానమైనవి.. “ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు, పీఎం జనారోగ్య యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం స్వానిధి పథకం, స్వచ్ఛభారత్ కార్యక్రమం.”

**36** రంగాల్లో సమస్యల పరిష్కారం... వీటిలో కరోనా, రెరా, బ్యాంకింగ్, బీమా, మాతృవందన యోజన, జన్‌ధన్ యోజన.


**7,735** సమస్యల ప్రస్తావన → **7,156** పరిష్కారం.

**మూలధన వ్యయం**

ప్రాజెక్టులపై అంచనా మూలధన వ్యయం 2014లో ₹4.26 లక్షల కోట్లు కాగా, 2015-16 నాటికి మూడున్నర రెట్లు పెరిగి, ₹15.53 లక్షల కోట్లకు చేరింది.



# సమస్యల పరిష్కార యంత్రాంగం





అటూఇటూ తిరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి.. కానీ, నవీ ముంబయి విమానాశ్రయం ఫైల్ అటకెక్కింది. దీనిపై ప్రధానమంత్రి మోదీ ప్రగతి సమీక్షలో అన్ని శాఖల, విభాగాల అధికారులను ఏకతాటిపైకి తెచ్చి ఆటంకాలన్నిటినీ తొలగించడంతో ఈ స్వప్నం సాకారమైంది. అలాగే, ఢిల్లీలో డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రం నిర్మాణానికి 1992 నాటి నిర్ణయం 2014 దాకా.. అంటే– 23 ఏళ్లపాటు అమలు కాలేదు. చివరకు ప్రధానమంత్రి మోదీ పునాది రాయి వేసి, 2017లో తానే ప్రారంభించారు.


ఇది కేవలం ఒక ప్రాజెక్టు వృత్తాంతం.. ఇలాంటి 382 ప్రాజెక్టులలో ఇప్పుడు కొన్ని పూర్తికాగా, మరికొన్ని కొనసాగుతున్నాయి. పని సంస్కృతిలో వినూత్న పరిణామానికి ఇదొక నిదర్శనం. వివిధ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో స్తంభించిన అనేక ప్రాజెక్టులు, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించాక ఆయన ప్రత్యేక చొరవతో వేల కోట్ల రూపాయల వ్యయంతో పూర్తవుతున్నాయి. ఇది కచ్చితంగా ప్రగతి వేదిక ద్వారా వచ్చిన విప్లవాత్మక మార్పు. దీనివల్ల అవినీతి నిర్మూలన సహా వ్యయం, సమయం కూడా ఆదా అయ్యాయి. ఈ సమగ్ర ప్రగతి ఫలితాలు నేడు మారుమూల ప్రాంతాల రైతులు, గిరిజనులు, పేదలు, మహిళలకు నేరుగా అందుతున్నాయి. ప్రధానమంత్రి మోదీ మార్గదర్శకత్వాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శాఖలు–విభాగాల మధ్య సమన్వయంతో ఎన్నో ప్రాజెక్టులు సంపూర్ణమయ్యాయి. ఈ వేదిక ద్వారా ఆయా ప్రాజెక్టుల పురోగతిని ప్రధానమంత్రి మోదీ సమీక్షించడమేగాక స్వయంగా పర్యవేక్షిస్తారు. ఈ విధంగా దాదాపు 96 శాతం ప్రాజెక్టుల సమస్యలు పరిష్కృతమయ్యాయి. నిర్మాణంలో జాప్యం, వ్యయంతోపాటు సమన్వయ అంతరం గణనీయంగా తగ్గింది. ప్రతి శాఖతో చర్చల సౌలభ్యం, తక్షణ, ప్రత్యక్ష పరిష్కారాలను కూడా ఈ వేదిక సుసాధ్యం చేసింది. ప్రధానమంత్రి మోదీ గుజరాత్ అనుభవం ప్రాతిపదికగా ఈ వేదిక రూపుదిద్దుకుంది. లోగడ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మోదీ 'స్వాగత్' వేదికను ప్రారంభించారు. వివిధ సమస్యలు నేరుగా తనకే చేరడం ద్వారా సకాలంలో పరిష్కరించేలా దీన్ని తీర్చిదిద్దారు. 'స్వాగత్' వేదిక ద్వారా పారదర్శకత, జవాబుదారీతనానికి పునాది పడింది. ఇదే అనుభవాన్ని ఆయన ప్రధానమంత్రి అయ్యాక జాతీయ స్థాయికి వర్తింపజేస్తూ సమాఖ్య తత్వానికి ఉజ్వల ఉదాహరణగా సమగ్ర, బహుళ–సంస్థల వేదిక 'ప్రగతి'ని ఏర్పాటు చేశారు. అటుపైన సమస్య పరిష్కారం, ఆలస్య నివారణ లక్ష్యంగా అన్ని కీలక ప్రాజెక్టులను ఒకే గొడుగు కిందకు చేర్చారు. ప్రగతి వేదిక కింద మంత్రిత్వశాఖలు, విభాగాలు విడివిడిగా కాకుండా ఉమ్మడిగా సమస్యలకు పరిష్కారాలను అన్వేషిస్తాయి.

పనితీరును, జవాబుదారీతనాన్ని వ్యవస్థీకరిస్తూ 2014 నుంచి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని ప్రధానమంత్రి మోదీ స్వయంగా

## ప్రగతి ఆధారిత వ్యవస్థ కింద సమస్యల పరిష్కారం

**7,735 పరిశీలనకు వచ్చిన అంశాలు** | **7,156 పరిష్కృత అంశాలు**




చెప్పారు. నిరంతర పర్యవేక్షణతో నిర్దిష్ట గడువు, నిర్దేశిత నిధుల వినియోగంతో పనుల పూర్తి ద్వారా అభివృద్ధికి భరోసా ఇచ్చే వ్యవస్థను ప్రగతి సృష్టించిందని ఆయన తెలిపారు. గతంలో ప్రారంభించి, మధ్యలో వదిలేసిన లేదా విస్మృత ప్రాజెక్టులను జాతీయ ప్రయోజనాల దృష్ట్యా పునరుద్ధరించి, పూర్తి చేశామన్నారు. దశాబ్దాలుగా స్తంభించిన ఎన్నో ప్రాజెక్టుల సమస్యలను ప్రగతి వేదిక పరిశీలనకు తెచ్చాక అవి పూర్తయ్యాయి.

### 'టీమ్ ఇండియా'కు ఉజ్వల ఉదాహరణ

ప్రాజెక్టులు సాకారం కాకపోవడానికి సంకల్ప లోపం ఒక్కటే కారణం కాదన్నది ప్రధానమంత్రి విశ్వాసం. సమన్వయం లేకపోవడం, 'ఎవరికివారే యమునా తీరే' తరహా పనితీరు కూడా ఇందుకు దారితీసిందని ఆయన చెబుతారు. ఈ లోటుపాట్లన్నిటినీ సరిదిద్ది, సత్ఫలితాలు సాధించేందుకు భాస్వాములందర్నీ ప్రగతి వేదిక ఏకతాటిపైకి తెచ్చింది. కేంద్ర–రాష్ట్రాలు ఒక జట్టుగా పనిచేసే సహకారాత్మక సమాఖ్య తత్వానికి ఈ వేదిక ఒక ప్రభావశీల నమూనా. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో దాదాపు 500 మంది కార్యదర్శులు, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు ఈ వేదిక ఆరంభం నుంచి ప్రగతి సమావేశాలలో పాల్గొంటున్నారని ప్రధానమంత్రి ఇటీవలి 50వ సమావేశంలో పేర్కొన్నారు. జాతీయ ప్రాధాన్యాలకు తగిన వనరుల కేటాయింపు సహా వివిధ రంగాలలో స్థిరమైన పెట్టుబడులకు ఈ వేదిక భరోసా ఇచ్చింది. ఆ విధంగా 'సంస్కరణ, సామర్థ్యం, సమూల మార్పు' సూత్రంతో ముందడుగు వేసిన ప్రధానమంత్రి మోదీ ఇప్పుడు ప్రగతి వేదికపై "సంస్కరణతో సరళీకరణ, సామర్థ్యంతో సత్ఫలితం, సమూల మార్పుతో ప్రభావం" తారక మంత్రంగా తదుపరి కార్యాచరణకు సిద్ధమయ్యారు.

### సాంకేతికత దన్నుగా నవ్య పథంలో 'ప్రగతి'

"ప్రణాళికలు వేగం పుంజుకుంటే దేశం పురోగమిస్తుంది" అన్నది సాహసోపేత సంస్కరణ వాదానికి ఆద్యులైన ప్రధానమంత్రి మోదీ దృక్కోణం. నవ్యారంభం, ఆత్మవిశ్వాసం పునరుద్ధరణకు ఈ దార్శనికత ఒక ప్రతీక. ఒకనాడు 'అసాధ్యం లేదా అనవసరం'గా పరిగణించి కాలానికి వదిలేసిన ఆశలు–ఆకాంక్షలు నేడు సాకారమవుతున్నాయి. దేశం 2047లో శతాబ్ది స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకునే నాటికి ఈ సంకల్పాలన్నీ నెరవేరి, నవ భారత్‌ను ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన దేశాల్లో ఒకటిగా నిలిపేందుకు 'ప్రగతి' వేదిక దిశానిర్దేశం చేస్తోంది. ప్రజల అవసరాలు–ఆకాంక్షలను అర్థం చేసుకుంటూ, వేగంగా కృషి చేస్తే నవ భారత నిర్మాణ సంకల్పం సాకారం కాగలదు. ఈ దిశగా కీలక కార్యాచరణలో 'ప్రగతి' వ్యవస్థకు అగ్ర స్థానం ఉంటుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగిరపరచడంలో ఈ వేదిక ప్రధాన పాత్ర పోషించగలదు. ఆ మేరకు 'ప్రగతి' సమావేశాలు దశాబ్దాలుగా స్తంభించిన ప్రాజెక్టులను పూర్తిచేయడంలో అందరు


# ఆక్స్‌ఫర్డ్‌లోని సైద్ బిజినెస్ స్కూల్ అధ్యయనం

**అగ్ర నాయకత్వ దిశానిర్దేశం: నిర్ణయాత్మక, చురుకైన అగ్ర నాయకత్వం... ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వ దిశానిర్దేశం ఫలితమే ప్రగతి వేదిక ప్రస్తుత రూపం. క్రమబద్ధ నెలవారీ సమీక్ష, ఉన్నత స్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణతో విస్పష్ట దిశను నిర్దేశించడమే కాకుండా సమస్యల పరిష్కారాన్ని కూడా ఇది వేగిరపరచింది. భాగస్వాములందరిలో సమష్టి జట్టు కృషి భావనను బలోపేతం చేసింది.**

**'ప్రగతి' ప్రభావం ఆర్థిక వృద్ధికి పరిమితం కాలేదు... సామాజిక ప్రగతిని పర్యావరణ సుస్థిరతను కూడా ప్రోదిచేసింది. రహదారులు, రైలు మార్గాలు, నీటి సరఫరా, విద్యుత్తు తదితర కీలక సేవలందించే ప్రాజెక్టు పనుల వేగం పెంచింది. తద్వారా లక్షలాది పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరిచింది. తన పనితీరులో స్థిరత్వాన్ని ఏకీకృతం చేస్తూ పర్యావరణ అనుమతి-ఆమోదాలను వేగిరపరచడంలోనూ ఈ వేదిక తోడ్పడుతుంది. కాలుష్యరహిత సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సమగ్ర విధానం భారత పురోగమనాన్ని సార్వజనీనం, సుస్థిరం చేస్తోంది.**

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్ఐపీఎఫ్‌పీ) అధ్యయనాలను ఉటంకిస్తూ- మౌలిక సదుపాయాలపై వెచ్చించే ప్రతి రూపాయికి స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ₹2.5 నుంచి 3.5 మేర లాభపడుతుందని నిదర్శనాధ్యయనం పేర్కొంది.**

**మనం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు నిర్వహించుకునే నాటికి "అభివృద్ధి చెందిన దేశం"గా రూపొందాలనే లక్ష్యంతో "వికసిత భారత్-2047" పేరిట ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వాన సాగుతున్న మౌలిక సదుపాయాల విప్లవం ఒక మూలస్తంభం. మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వృద్ధి, సామాజిక-సాంకేతిక పురోగమనం, సుస్థిర ప్రగతి సహా విస్తృత శ్రేణి జాతీయ అభివృద్ధి లక్ష్యాలు ఈ కార్యక్రమంలో అంతర్భాగం. తదనుగుణంగా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థాయి ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందాలన్నది ధ్యేయం. అలాగే 100 శాతం అక్షరాస్యత, సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ సౌలభ్యం, పరిశోధన-ఆవిష్కరణల ప్రపంచ కూడలిగా దేశాన్ని రూపుదిద్దడం వంటివి మరికొన్ని ప్రధాన లక్ష్యాలు.**




భాగస్వాములతో ప్రత్యక్ష చర్చకు మార్గం సుగమం చేస్తాయి. ఏళ్ల తరబడి స్తంభించిన ప్రాజెక్టుల సత్వర పూర్తిని ప్రోత్సహిస్తూ జాతీయ ప్రగతి వేగం పెంచుతుంది. చిన్న వ్యాపారాలు... ముఖ్యంగా 'ఎంఎస్ఎంఈ'లు ప్రపంచవ్యాప్త భారీ మార్కెట్లలో పోటీపడగల విశ్వాసాన్ని ప్రోది చేసుకున్నాయి. అగ్ర దేశాలతో పోల్చదగిన మౌలిక సదుపాయాలు ఇప్పుడు వారికి అందుబాటులో ఉన్నాయి.

సాంకేతికతను సమీకృతం చేసి, దాన్ని కీలక సుపరిపాలన ఉపకరణంగా మార్చడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిస్సందేహంగా ఎంతో చతురత ప్రదర్శించారు. అట్టడుగు స్థాయి వ్యక్తులతో బలమైన వ్యక్తిగత బంధం నెరపడంతోపాటు బలమైన సామాజిక మాధ్యమ వేదికలలోనూ ఆయన చురుగ్గా ఉంటారు. దేశంలో సాంకేతిక పరిజ్ఞానంపై అమిత పట్టుగల నాయకుడుగానూ పరిగణనలో ఉన్నారు. ప్రజలకు చేరువై, వారి జీవన స్థితిగతులను మార్చడంలో సామాజిక మాధ్యమ వేదికలను ఆయన వివేచనతో ఉపయోగిస్తారు. అదే తరహాలో సాంకేతికతను జోడించడం ద్వారా చాలా కాలం నుంచీ స్తంభించిన ప్రాజెక్టుల పూర్తి ద్వారా దేశాభివృద్ధికి నవ్య దిశను నిర్దేశించే 'ప్రగతి' వేదికను ఆయన సృష్టించారు.


### ఆక్స్‌ఫర్డ్ అధ్యయనంతో మార్పు ప్రేరకంగా ఈ వేదికకు గుర్తింపు

దేశంలోని ప్రధాన ప్రాజెక్టులను వేగిరపరచడంలో 'ప్రగతి' వేదిక పోషించిన విశిష్ట పాత్రను 2024 డిసెంబరులో ఆక్స్‌ఫర్డ్ అధ్యయనం ప్రముఖంగా చాటింది. గేట్స్ ఫౌండేషన్ తోడ్పాటుతో ఆక్స్‌ఫర్డ్‌లోని సైద్ బిజినెస్ స్కూల్ ఒక సంచలనాత్మక నిదర్శనాధ్యయనం నిర్వహించింది. "ఫ్రమ్ గ్రిడ్‌లాక్ టు గ్రోత్: హౌ లీడర్‌షిప్ ఎనేబుల్స్ ఇండియాస్ 'ప్రగతి' ఇకోసిస్టమ్ టు పవర్ ప్రోగ్రెస్' పేరిట సాగిన ఈ అధ్యయనం, భారత డిజిటల్ పరిపాలన రంగంలో పురోగమన ప్రేరకంగా 'ప్రగతి'ని ప్రముఖంగా ప్రకటించింది. ప్రగతి వేదిక నేడు సాంకేతికత–పాలనల విశిష్ట సమ్మేళనంగా ప్రాజెక్టులకు ఎదురయ్యే అన్ని అవరోధాలనూ తొలగిస్తూ అవి సకాలంలో పూర్తయ్యేందుకు భరోసా ఇస్తోంది.

### నవ్య సంప్రదాయాలతో ఇనుమడించిన ఉరవడి

దేశాన్ని 2047కల్లా వికసిత భారత్‌గా రూపుదిద్దాలనే ప్రతినలో భాగమైన అమృత మహోత్సవంతో నవ భారతావనికి పునాది పడింది. పాతికేళ్ల "అమృత కాలం" పేరిట ఎర్రకోట పైనుంచి ప్రయాణారంభ ప్రకటన లేదా పరిశుభ్రత, శానిటరీ ప్యాడ్‌ల వినియోగంపై అవగాహన దిశగా పిలుపుతో ఈ ప్రస్థానం మొదలైంది. అలాగే, కేంద్ర బడ్జెట్‌లోనవ్యోత్తేజం నింపడం లేదా "ప్రగతి" వంటి వేదిక ద్వారా దశాబ్దాలుగా

## 'ప్రగతి' వేదికపై ప్రధానమంత్రి సమీక్షించిన వివిధ రంగాల ప్రాజెక్టులివే..




"ఇది 21వ శతాబ్దపు భారత్... భారీ నిర్ణయాలను వేగంగా తీసుకుంటుంది. ఈ దేశం భారీ లక్ష్యాలతో ముందడుగు వేస్తుంది. నిర్దిష్ట వ్యవధిలో సత్ఫలితాల సాధన తర్వాత మాత్రమే విశ్రాంతి తీసుకుంటుంది."

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

మూలపడిన ప్రాజెక్టుల వేగం పెంపు నుంచి యువత-విద్యార్థులు-క్రీడాకారులు, పథకాల లబ్ధిదారులతో ప్రత్యక్ష సంభాషణ దాకా... వాణిజ్య సౌలభ్యం నుంచి జీవన సౌలభ్యం వైపు మార్పు లేదా విస్మృత జాతీయ దిగ్గజాలకు సముచిత గౌరవం వరకూ ఇది కొనసాగింది. అంతేకాకుండా పాలన వ్యవస్థ క్రమబద్ధీకరణ, చివరి అంచెదాకా సేవా ప్రదానానికి భరోసా లేదా పాలన సంస్కరణల కోసం "మిషన్ కర్మయోగి" కార్యక్రమం, మంత్రిత్వ శాఖలు-విభాగాల మధ్య సమన్వయం మెరుగుదల వగైరాలకూ తోడ్పడింది. దశాబ్దాల అంతరం తొలగింపు, 'ఒకే దేశం-ఒకే పన్ను' (జీఎస్టీ) రూపంలో ఆర్థిక విప్లవానికి అంకురార్పణ లేదా జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు సహా ఒకనాడు అసాధ్యం లేదా అల్పమైనవిగా భావించి వదిలేసిన కార్యక్రమాలన్నీ ఇప్పుడు సజావుగా అమలవుతున్నాయి. దేశం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు నిర్వహించుకునే నాటికి అన్ని సంకల్పాలను సాకారం చేసి, ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన దేశాల్లో ఒకటిగా భారత్‌ను నిలిపేందుకు 'న్యూ ఇండియా' పేరిట కొత్త మార్గాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది.

వికసిత భారత్-2047 నిస్సందేహంగా ఒక జాతీయ సంకల్పం. అంతేకాదు... నిర్దిష్ట వ్యవధిలో సాకారం కాగల లక్ష్యం కూడా. ఈ నేపథ్యంలో జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం 'ప్రగతి' బలమైన పునాది వేస్తోంది. నేడు దేశ ప్రజలకు హక్కులు దఖలుపరిచే ఉపకరణంగా ఈ వేదిక రూపొందింది. లోగడ అనేక పథకాలు మూడు, నాలుగు దశాబ్దాలపాటు స్తంభించాయి. అయితే, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తి చేసేందుకు చొరవ చూపింది. తదనుగుణంగా పారదర్శకత పెంపుతోపాటు పని సంస్కృతిలో పరిణామశీల మార్పులను ప్రగతి వేదిక తెచ్చింది. సకాలంలో ప్రాజెక్టుల పూర్తి, నిర్దేశిత లక్ష్యాల సాధన, భావి తరం మౌలిక సదుపాయాల కల్పన వేగం-స్థాయి తదితర ప్రక్రియలన్నిటా సంస్కరణలు వచ్చాయి. క్షేత్రస్థాయిలో పారదర్శకతకు భరోసా ఇవ్వడం ద్వారా మాత్రమే ఇవన్నీ సాధ్యమయ్యాయి. ఈ అద్భుత కృషి వెనుక 21వ శతాబ్దపు భారత యువత ఆకాంక్షలెన్నో ఉన్నాయి. కనీస సౌకర్యాలు, భద్రత కరవైతే ఈ ఆకాంక్షలన్నీ నెరవేరడం అసాధ్యం. కాబట్టే, ప్రగతి వంటి ప్రభావశీల వేదిక ద్వారా నవ భారత్ అన్ని సమస్యలనూ పరిష్కరిస్తోంది. యువతరం కలలకు సాధికారతనిస్తూ, దృఢ సంకల్పమే ఆయుధంగా 2047 నాటికి వికసిత భారత్ గమ్యాన్ని చేరుకోవడం ద్వారా 140 కోట్ల మంది పౌరుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దృక్కోణానికి నిదర్శనమిది.

***వికసిత భారత్‌కు పునాది వేసిన ప్రగతి వేదిక ద్వారా పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను మరింత లోతుగా పరిశీలిద్దాం...***

ప్రాజెక్ట్

# బ్రహ్మపుత్ర నదిపై బోగీబీల్ రైలు-రోడ్డు వంతెన

ఆమోదించిన తేదీ
**మార్చి 1997**

ప్రగతి సమీక్ష తేదీ
**మే 27, 2015**

వ్యయం
**₹5,920** కోట్లు

ప్రారంభోత్సవం
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
**డిసెంబరు 25, 2018**

ప్రయోజనాలు
బ్రహ్మపుత్ర నదిపై అస్సాంలోని దిబ్రూగఢ్, ధేమాజీ జిల్లాల మధ్య నిర్మితమైన ఈ వంతెన దేశానికి ఆర్థికంగానే కాకుండా వ్యూహాత్మకంగానూ కీలకమైనది.

> ఇది కేవలం ఒక వంతెన కాదు... ఈ ప్రాంతంలోని లక్షలాది ప్రజల జీవితాలను సంధానించే జీవనాడి. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల మధ్య దూరాన్ని తగ్గించి, అనేక కష్టనష్టాల నుంచి ప్రజలను విముక్తం చేసింది
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

## బోగీబీల్ వంతెన: అస్సాం-అరుణాచల్ సరికొత్త జీవనాడి

*అస్సాంలో బోగీబీల్ వంతెన ప్రాజెక్టుకు 1997లో ఆమోద ముద్ర పడగా, రెండు దశాబ్దాల జాప్యం తర్వాత ఎట్టకేలకు 2018 లో పూర్తయింది.*

- దేశంలో పూర్తిగా ఉక్కుతో నిర్మించిన తొలి వంతెన ఇది. జల మట్టానికి 30 మీటర్లకు పైగా ఎత్తులో నిర్మించిన ఈ వారధి ఇంజనీరింగ్-సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనం.
- ధేమాజీ-దిబ్రూగఢ్ మధ్య దూరం 550 కిలోమీటర్లు కాగా, ప్రయాణ సమయం 24 గంటలుగా ఉండేది. అయితే, 4.94 కిలోమీటర్ల పొడవైన ఈ వంతెనతో ఆ దూరం 100 కిలోమీటర్లకు తగ్గిపోగా, ఎంతో సమయం ఆదా అవుతోంది.
- దేశంలోనే అత్యంత పొడవైన ఈ రైలు-రోడ్డు వంతెన ఎగువన రహదారి, దిగువన రైలు మార్గంతో నిర్మితమైంది. బోగీబీల్ వంతెన కోసం 1965 నుంచి ప్రజలు డిమాండ్ చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో దీన్ని 125 మీటర్ల పొడవున 39 గర్డర్లతో 30 లక్షల బస్తాల సిమెంటును ఉపయోగించి నిర్మించారు.





ప్రాజెక్ట్

# సరయు కాలువ జాతీయ ప్రాజెక్టు నాలుగు దశాబ్దాల తర్వాత పూర్తి

ఆమోదించిన తేదీ
**1978 సం||**

ప్రాజెక్టు పొడవు: 318 కి.మీ.
లింకేజీలు: 6,590 కి.మీ.

**ఆయకట్టు లక్ష్యం:** 1.4 మిలియన్ హెక్టార్ల భూమి

**ప్రారంభోత్సవం**
**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**
**డిసెంబరు 11, 2021**

**అవరోధాలు**
**వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రాజెక్టు ఆలస్యమైంది.**

> ప్రభుత్వ సొమ్మే కదా.... అదెలా ఖర్చవుతుందో నేనెందుకు పట్టించుకోవాలి?' ఇలాంటి వైఖరే భారత్ సమతుల, సర్వతోముఖాభివృద్ధికి అతిపెద్ద అవరోధంగా మారింది. ఈ ధోరణి ఫలితంగానే సరయు కాలువ ప్రాజెక్టు కూడా జాప్యం కోరల్లో చిక్కుకుంది. గడచిన ఐదు దశాబ్దాల్లో చేసిన పనులతో పోలిస్తే కేవలం ఐదేళ్లలోనే అంతకన్నా ఎక్కువగా మేం పనులు చేయించాం. ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడమే మా ధ్యేయం.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



- ప్రాజెక్ట్ ప్రారంభం నుంచి 6 సార్లు వ్యయం అంచనాలను సవరించాల్సి వచ్చింది. విపరీత జాప్యం ఫలితంగా నిర్మాణ సామగ్రి, శ్రమ శక్తి, భూ సేకరణ ఖర్చులు పెరిగిపోయాయి.
- ఈ ప్రాజెక్టును 1988-89కల్లా పూర్తి చేయాలని 1982లో లక్ష్యనిర్దేశం చేశారు.
- కానీ, 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వాన ప్రభుత్వం పని చేయడం ప్రారంభించాక దేశంలోని 99 ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులు దశాబ్దాలుగా స్తంభించాయని సమీక్షలో వెల్లడైంది. వాటిలో సరయు కాలువ జాతీయ ప్రాజెక్టు కూడా ఒకటి.
- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ప్రగతి వేదికపై ఇలాంటి ప్రాజెక్టుల మీద సమీక్ష నేపథ్యంలో సరయు కాలువ ప్రాజెక్టుకు గల అడ్డంకులను సకాలంలో పరిష్కరించారు.
- ఉత్తరప్రదేశ్‌లోని బలరామ్‌పూర్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2021 డిసెంబర్ 11న ఈ ప్రాజెక్టును ప్రారంభించారు.
- ఇది ఉత్తరప్రదేశ్‌లోని 9 జిల్లాలు: బహ్రైచ్, శ్రావస్తి, బలరామ్‌పూర్, గోండా, సిద్ధార్థనగర్, బస్తీ, సంత్ కబీర్ నగర్, గోరఖ్‌పూర్, మహారాజ్‌గంజ్‌లలోని 29 లక్షల మందికిపైగా రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది.
- ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం ఆదిలో ₹100 కోట్ల కన్నా తక్కువే... విపరీత జాప్యం ఫలితంగా అది పూర్తయ్యేసరికి ₹10 వేల కోట్లు దాటింది.



ప్రాజెక్ట్

# పాట్నా గంగా రైలు-రోడ్డు వంతెన

ఆమోదించిన తేదీ
**నవంబరు 5, 2001**

ప్రగతి సమీక్ష తేదీ
**మార్చి 25, 2015**

వ్యయం
**₹3,774 కోట్లు**

ప్రాజెక్టు పూర్తి
**మార్చి 3, 2022**

**అవరోధాలు**
భూ సేకరణ, నష్టపరిహారం-పునరావాసం, పూర్తి ప్రాజెక్టు అమలు

## ప్రధానమంత్రి ఆదేశాలు

- పాట్నా గంగా రైలు-రోడ్డు వంతెనను (కొత్త మార్గం) 'జేపీ సేతు'గానూ వ్యవహరిస్తారు. ఇది బీహార్ ఉత్తర-దక్షిణ ప్రాంతాల మధ్య నిరంతర, అధిక-సామర్థ్యంగల రైలు-రోడ్డు సంధానం కల్పిస్తుంది.
- దీని పొడవు సుమారు 4.55 కిలోమీటర్లు కాగా, ఈ సంయుక్త రైలు వంతెన నిర్మాణంతో పాత వంతెనలపై ఒత్తిడి ఉపశమించింది. రోడ్డు ప్రయాణ దూరం 20-25 కిలోమీటర్ల దాకా తగ్గింది.



## ప్రాజెక్టు ప్రయోజనాలు

- పనుల్లో జాప్యంతో వ్యయం 5 రెట్లు పెరిగింది... రైలు మార్గానికి రెండు వైపులా ఖాళీ స్థలం సహా భూమిని రైల్వేలకు అప్పగించాలి. బాధిత ప్రజలకు పరిహారం సత్వర పంపిణీతో పాటు పునరావాస ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలి.
- ఈ ఆదేశాల నేపథ్యంలో ఉత్తర-దక్షిణ దిక్కుల్లో రైలు అప్రోచ్‌ల సంబంధిత అన్ని రైట్-ఆఫ్-వే సమస్యలు 2015 మే నాటికి పరిష్కృతమయ్యాయి.
- పాట్నా నగరంలో వాహన రద్దీ కూడా తగ్గింది. రైలు మార్గాల్లో పాత వంతెనలపై భారాన్ని ఈ కొత్త వంతెన తగ్గించింది. ప్రయాణిక, సరకు రవాణా రైళ్ల నిర్వహణ వెసులుబాటు సహా ఏటా సుమారు 27.8 మిలియన్ టన్నుల సరకు రవాణాలో ఇది తోడ్పడుతోంది.
- తూర్పు-ఉత్తర-ఈశాన్య భారత ప్రాంతాలను సంధానించే ప్రధాన రైలు మార్గాల్లో రైళ్ల రాకపోకల సమయం మెరుగుపడింది. గంగానది రెండు తీరాల మధ్య ప్రత్యక్ష సంధానంతో ఉపాధి కేంద్రాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, మార్కెట్ల సౌలభ్యం ఇనుమడించింది.
- కొత్త వంతెన నిర్మాణంతో ఏటా దాదాపు 1.49 బిలియన్ కిలోల కర్బన ఉద్గారాల విడుదల తప్పింది. అంటే- సుమారు 6 కోట్ల మొక్కలు నాటడంతో సమానంగా పర్యావరణ ప్రయోజనం చేకూరింది.

> **వికసిత భారత్... అంటే వేగం, పురోగమనం గల దేశం.. ప్రజా ప్రయోజనమే దీనికి అత్యంత ప్రధానం... ఈ దేశంలో ప్రభుత్వ పథకాలు పౌరులకు జీవన సౌలభ్యం కల్పిస్తాయి.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*





ప్రాజెక్టు

## కోసి రైల్ మహాసేతు

| ఆమోదం | ప్రాజెక్టు పొడవు |
|---|---|
| 2003-04 సం॥ | 1.9 కిలోమీటర్లు |

| వ్యయం | ప్రారంభోత్సవం |
|---|---|
| ₹516 కోట్లు | సెప్టెంబరు 18, 2020 |

ప్రయోజనాలు

- ఈ వంతెన నిర్మాణంతో దూరం 22 కిలోమీటర్లకు తగ్గిపోగా, ప్రయాణ సమయం 8 గంటల నుంచి కేవలం 30 నిమిషాలకు తగ్గిపోయింది.
- ఈ మార్గం సుపౌల్, అరారియా, సహర్సా జిల్లాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరం. కోల్‌కతా, ఢిల్లీ, ముంబై వంటి సుదూర నగరాల మధ్య ప్రజల రాకపోకల సౌలభ్యం ఎంతగానో మెరుగుపడింది.
- ఈ ప్రాంత ప్రజల 86 ఏళ్ల స్వప్నం సాకారమైంది. నిర్మాలి-భప్టియాహి (సరాయ్‌గఢ్) మధ్య 1887లో మీటర్-గేజ్ మార్గం ప్రారంభంతో దీర్ఘకాల నిరీక్షణ ముగిసినా, 1934 నాటి భీకర వరదలు, భారత్-నేపాల్ భూకంపంలో అది ధ్వంసమైంది.
- అటల్ బిహారీ వాజ్‌పేయి 2003లో ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నితీష్ కుమార్ రైల్వే శాఖ మంత్రిగా ఈ ప్రాజెక్టుకు ప్రణాళిక రూపొందింది. తదనంతరం ప్రభుత్వాల మార్పు ఫలితంగా పనుల వేగం మందగించింది.



ప్రాజెక్టు

## తూర్పు-పశ్చిమ పరిధీయ ఎక్స్‌ప్రెస్‌వే

***తూర్పు-పశ్చిమ పరిధీయ ప్రాజెక్టుకు 2006లో ఆమోద ముద్ర పడగా, దశాబ్దం జాప్యంతో ఇది 2016-2018 మధ్య కాలంలో పూర్తయింది.***

### తూర్పు పరిధీయ ఎక్స్‌ప్రెస్ వే

| శంకుస్థాపన | ప్రారంభోత్సవం |
|---|---|
| నవంబరు 5, 2015 | మే 27, 2018 |

వ్యయం **₹11,000 కోట్లు**

**ప్రగతి సమీక్ష**

ప్రాజెక్ట్ సమీక్షలో అనేక అంతరాలు వెల్లడైన నేపథ్యంలో నిరంతర పర్యవేక్షణ తర్వాత పనులు వేగం పుంజుకోగా, ప్రజల సుదీర్ఘ నిరీక్షణ ఎట్టకేలకు ముగిసింది.

**ప్రాజెక్టు పొడవు: 270 కిలోమీటర్లు**

- కుండ్లి-మనేసర్-పాల్వాల్ (కేఎంపీ) పశ్చిమ పరిధీయ ఎక్స్‌ప్రెస్‌వే కింద కుండ్లి-మనేసర్ విభాగం 2018 నవంబర్ 19న ప్రారంభమైంది.
- శంకుస్థాపన అనంతరం 910 రోజుల్లో ప్రాజెక్ట్ పూర్తి కావాలన్నది లక్ష్యం కాగా, కేవలం 500 రోజుల్లోనే పనులు సమాప్తమయ్యాయి.
- తూర్పు పరిధీయ ఎక్స్‌ప్రెస్‌వే కోసం సుమారు ₹5,900 కోట్లతో మొత్తం 1,700 హెక్టార్ల భూమిని సేకరించారు.
- మొత్తం 135 కిలోమీటర్ల తూర్పు పరిధీయ ఎక్స్‌ప్రెస్‌వే కారిడార్‌లో దేశం మొత్తంమీద సౌరశక్తిని ఉపయోగిస్తున్న తొలి మార్గమిదే.
- జాతీయ రాజధాని ప్రాంతంలో వాహన రాకపోకల రద్దీతోపాటు కాలుష్యం స్థాయి తగ్గించడమే ఢిల్లీ చుట్టూ నిర్మించిన ఈ ఎక్స్‌ప్రెస్‌వే లక్ష్యం.

ప్రాజెక్ట్

# అటల్ సొరంగం - ఆర్థిక... వ్యూహాత్మక శక్తికి ప్రతీక

*మనాలి-లేహ్ హైవేపై దశాబ్దం నుంచీ స్తంభించిన రోహ్‌తాంగ్ పాస్ సొరంగం పనులు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమివ్వడంతో కేవలం ఆరేళ్లలో పూర్తయ్యాయి. భారత్ స్వావలంబన సాధన సంకల్పానికి ఈ సొరంగం ఒక ఉజ్వల ఉదాహరణగా మారింది...*

**శంకుస్థాపన తేదీ**
**మే 26, 2002**

దీంతోపాటు అప్రోచ్ రోడ్డుకు కూడా ఆనాటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి పునాది రాయి వేశారు.

**శంకుస్థాపన చేసింది 2002లో అయినా, 2013-14 దాకా కేవలం 1,300 మీటర్ల సొరంగం పని మాత్రమే పూర్తయింది. పనులు ఇలాగే సాగి ఉంటే ఈ సొరంగం 2040 నాటికి గానీ పూర్తయ్యేది కాదు.**

**వ్యయం — ₹950 కోట్లు.. జాప్యం ఫలితంగా ₹3,200 కోట్లకు చేరింది**

ప్రారంభోత్సవం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
**అక్టోబరు 3, 2020**

అవరోధాలు

**అటల్ సొరంగం నిర్మాణం సులభ సాధ్యమేమీ కాదు... 587 మీటర్ల పొడవైన తూము నుంచి నిమిషానికి 8,000 లీటర్ల ప్రవాహం పనులకు అవరోధంగా మారింది. ఇది పెను సవాలుగా పరిణమించడంతో సకాలంలో పనులు పూర్తి చేయడం కోసం 3,000 మంది కార్మికులు, 650 మంది సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) సిబ్బంది 3 షిఫ్టులలో పనిచేస్తూ మార్గం సుగమం చేశారు.**

### అటల్ సొరంగం ఎందుకింత ప్రత్యేకం?

- లదాఖ్‌లో మోహరించిన భారత సైన్యానికి ఈ సొరంగం ఎంతో ఉపయోగకరం. శీతాకాలంలో కూడా వారికి ఆయుధాలు, ఇతరత్రా సామగ్రి రవాణా సులభమవుతుంది.
- రోహ్‌తాంగ్ పాస్‌ను జోడిస్తూ 10,171 అడుగుల ఎత్తులో నిర్మితమైన ఈ సొరంగం ప్రపంచంలోనే ఎత్తయిన-పొడవైన హైవే మార్గంగా రికార్డులకెక్కింది.
- ఈ సింగిల్-ట్యూబ్, డబుల్-లేన్ సొరంగం గుర్రపునాడా ఆకారంలో 5,525 మీటర్ల ఓవర్ హెడ్ క్లియరెన్స్‌తో నిర్మితమైంది.
- అత్యాధునిక ఎలక్ట్రో-మెకానికల్ వ్యవస్థలతోపాటు సెమీ ట్రాన్స్‌వర్స్ సిస్టమ్, 'స్కాడా' నియంత్రిత అగ్నిమాపక, లైటింగ్, పర్యవేక్షణ వ్యవస్థలు కూడా ఇందులో ఉన్నాయి.



**ప్రాజెక్ట్**

## ముంబై ట్రాన్స్-హార్బర్ లింక్ అటల్ సేతు

| | |
|---|---|
| శంకుస్థాపన తేదీ | డిసెంబరు 24, 2016 |
| పూర్తయిన తేదీ → | డిసెంబరు 31, 2023 |
| వ్యయం ₹20,550 కోట్లు | ప్రారంభోత్సవం జనవరి 12, 2024 |

- ఈ ఆరు వరుసల వంతెన పొడవు దాదాపు 21.8 కిలోమీటర్లు కాగా, ఇందులో 16.5 కిలోమీటర్ల మేర సముద్రంపైన, మరో 5.5 కిలోమీటర్లు భూ మార్గంలో నిర్మితమైంది.
- ఇది దేశంలోనే అత్యంత పొడవైన సముద్ర వంతెన... 'ప్రగతి' వేదిక ద్వారా పర్యవేక్షణ వల్ల క్రమబద్ధంగా, సకాలంలో పూర్తయింది.
- ముంబై, నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయాల మధ్య సత్వర సంధానంతోపాటు ముంబై నుంచి పుణె, గోవా సహా దక్షిణ భారతం వైపు ప్రయాణ సమయాన్ని ఈ వంతెన గణనీయంగా తగ్గిస్తుంది.
- అలాగే, ముంబై- జవహర్‌లాల్ నెహ్రూ నౌకాశ్రయాల మధ్య సంధానం కూడా మెరుగుపడింది.
- అటల్ సేతు నిర్మాణంలో భాగంగా సుమారు 17,000 మంది కార్మికులు, 1,500 మంది ఇంజనీర్లు ప్రత్యక్ష ఉపాధి పొందారు.
- అటల్ సేతు నిర్మాణంలో ఉపయోగించిన వైరుతో భూగోళాన్ని రెండుసార్లు చుట్టవచ్చు. ఈ ప్రాజెక్టులో వాడిన మొత్తం ఇనుము-ఉక్కుతో 4 హౌరా వంతెనలు, 6 స్వేచ్ఛా విగ్రహాలు (స్టాట్యూ ఆఫ్ లిబర్టీ) నిర్మించవచ్చు.





**దేశంలో 2014 నుంచి కనిపిస్తున్న మరో కీలక మార్పు ఏమిటంటే- ఏళ్ల తరబడి స్తంభించిన ప్రాజెక్టులను గుర్తించడంతో పాటు ఉద్యమ తరహా జోరుతో వాటిని పూర్తి చేస్తుండటం. వాటినిలా అర్థాంతరంగా వదిలేసిన కారణంగా నిజాయితీపరులైన పన్ను చెల్లింపుదారుల సొమ్ము వృథా అవుతుంది. అది చాలదన్నట్లు ఏటికేడు వ్యయం పెరుగుతూ, ప్రజలకు వాస్తవిక ప్రయోజనాలు దక్కవు. మన పన్ను చెల్లింపుదారులకు ఇంతకన్నా పెద్ద అన్యాయం మరొకటి ఉండదు**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*


ప్రాజెక్ట్

## కొల్లం బైపాస్

మంజూరు
1972

కేంద్ర ప్రభుత్వ ఆమోదం
జనవరి 2015

ప్రాజెక్టు పొడవు
13 కి.మీ. (ఎన్‌హెచ్-66)



ప్రారంభోత్సవం
జనవరి 15, 2019

వ్యయం
₹352 కోట్లు

### ప్రగతి సమీక్ష

దాదాపు 4 దశాబ్దాలుగా స్తంభించిన ఈ ప్రాజెక్టుపై ప్రగతి సమీక్ష అనంతరం పర్మిట్, ఆర్థిక ఇబ్బందులు సహా అన్ని అవరోధాలు తొలగిపోయాయి.

ప్రయోజనాలు

ఈ రెండు వరుసల బైపాస్ రహదారి వల్ల అలప్పుళ-తిరువనంతపురం మధ్య ప్రయాణ సమయంతోపాటు కొల్లం నగరంలో వాహన రాకపోకల రద్దీ కూడా గణనీయంగా తగ్గింది.

ప్రాజెక్ట్

## నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం

ఆమోదించిన తేదీ
జూలై 6, 2007

వ్యయం
₹19,646 కోట్లు

ప్రగతి సమీక్ష తేదీ
మార్చి 25, 2015
సెప్టెంబరు 29, 2021

పూర్తయిన తేదీ
డిసెంబరు 25, 2025

ప్రయోజనాలు

మధ్యప్రాచ్యంలోని సూపర్ మార్కెట్లతో మహారాష్ట్ర రైతుల అనుసంధానం





ప్రాజెక్ట్

## జమ్ము-ఉధంపూర్-శ్రీనగర్ బారాముల్లా రైల్ లింక్

స్వాతంత్ర్యం తర్వాత చేపట్టిన అత్యంత ప్రతిష్ఠాత్మక రైల్వే ప్రాజెక్టులలో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఒకటి. దుర్గమ హిమాలయాల్లో 272 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గంలో 119 కిలోమీటర్ల మేర 38 సొరంగాలు తవ్వాల్సి వచ్చింది. అలాగే లోయలు, పర్వత మార్గాలను సంధానించే 943 వంతెనలు కూడా ఉన్నాయి. జమ్ముకశ్మీర్‌లో రవాణా, వాణిజ్య, పర్యాటక రంగాలకు ఈ రైల్వే నెట్‌వర్క్ కొత్త ఊపిరులూదింది.

ఆమోదించిన తేదీ
మార్చి 31, 1994

వ్యయం
₹43,780 కోట్లు

రైలు మార్గం పొడవు
272 కి.మీ.


ప్రారంభోత్సవం
జూన్ 6, 2025

విశిష్టతలు

38 సొరంగాలు (119 కి.మీ. పొడవున)
943 వంతెనలు

ప్రగతి సమీక్ష తేదీ
జూన్ 24, 2015,
నవంబరు 6, 2019,
డిసెంబరు 30, 2020

- ప్రపంచంలో అత్యంత పొడవైన ఈ ఆర్చి వంతెన చీనాబ్ నదిపై 359 మీటర్ల ఎత్తుతో నిర్మితమైంది.
- కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా రైలు మార్గం అనుసంధానం.



**ప్రాజెక్ట్**

## ఖుర్దా-బొలంగీర్ కొత్త బ్రాడ్‌గేజి లింక్ రైలు మార్గం

ఆమోదం
**మార్చి 31, 1994**

పనులు ప్రారంభం
**మార్చి 8, 2001**

పొడవు
**301 కి.మీ.**

**ప్రగతి** సమీక్ష తేదీ
సెప్టెంబరు 30, 2015, జనవరి 22, 2020

**ముగింపు గడువు**
**డిసెంబరు 31, 2026**

వ్యయం
**₹5,089 కోట్లు**

ప్రయోజనాలు: ప్రాంతీయ వాణిజ్యానికి ప్రోత్సాహం, భువనేశ్వర్-బొలంగీర్ మధ్య దూరం తగ్గింపు.

**అవరోధాలు:** అటవీ అనుమతులు/భూ సేకరణ

ఈ రైలు మార్గంలోని 7 సొరంగాల నిర్మాణం పూర్తయింది.

**ప్రాజెక్టు**

## అగర్తల-సబరూమ్ కొత్త రైలు మార్గం

శంకుస్థాపన
**అక్టోబరు 2008**

**ప్రగతి** సమీక్ష తేదీ
**జూన్ 24, 2015**

వ్యయం
**₹5138.51 కోట్లు**

**అవరోధాలు:** అటవీ, వన్యప్రాణి, పర్యావరణ అనుమతులు

పనులు ప్రారంభం
**జూలై 29, 2009**

ప్రారంభోత్సవం
**అక్టోబరు 2019**

ప్రయోజనాలు: ఆహార ధాన్యాలు, ఇంధనం వంటి నిత్యావసరాల రవాణా వ్యయం తగ్గుదల. త్రిపుర మార్కెట్లకు నిరంతర సరఫరాపై భరోసా లభించడంతో ధరల స్థిరీకరణ.

**ప్రాజెక్ట్**

## సీవుడ్-బేలాపూర్-ఉరాన్ మార్గం

ఆమోదం
**జూలై 11, 1997**

**ప్రగతి** సమీక్ష తేదీ
**ఫిబ్రవరి 22, 2017**

వ్యయం
**₹2,980.41 కోట్లు**

**పూర్తయిన తేదీ**
**మార్చి 11, 2023**

ప్రయోజనాలు: ఇది నవీ ముంబై ప్రాంతంలో ప్రణాళికబద్ధ అభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన వ్యూహాత్మక శివారు రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టు.

**అవరోధాలు:** అటవీ, వన్యప్రాణి, పర్యావరణ అనుమతులు

**ప్రాజెక్ట్**

## హరిదాస్‌పూర్-పారాదీప్ కొత్త రైలు మార్గం

ఆమోదం
**జనవరి 1, 1997**

**ప్రగతి** సమీక్ష తేదీ
**ఆగస్టు 29, 2018**

**అవరోధాలు:** భూ సేకరణ, ఇతరత్రా అంశాలు

వ్యయం
**₹11,186 కోట్లు**

**పూర్తయిన తేదీ**
**జూలై 31, 2020**

ప్రయోజనాలు: పారాదీప్ రేవు నుంచి ఈ 40 కిలోమీటర్ల అనుసంధాన మార్గం నిర్మాణంతో ప్రయాణ దూరాలు తగ్గడమేగాక సరకు రవాణా సామర్థ్యం 25-30 శాతం, గూడ్సు రైళ్ల రాకపోకలు రోజుకు 20-25 శాతం పెరిగాయి.



## ప్రాజెక్ట్

### హైదరాబాద్ మెట్రో రైలు (72 కి.మీ)



ఆమోదం
2012

ప్రగతి సమీక్ష తేదీ
డిసెంబరు 31, 2015

వ్యయం
₹18,975 కోట్లు

పనులు పూర్తయిన తేదీ
07 ఫిబ్రవరి, 2020

**అవరోధాలు**
విద్యుత్ సరఫరా ధరలు సహా ఆర్థిక అడ్డంకులు

**ప్రయోజనాలు**
ఇది ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో నిర్మించిన ప్రపంచంలోనే తొలి అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ ప్రాజెక్టు. దీనివల్ల బహుళ రవాణా సంధానం సహా భారీ స్థాయిలో రవాణా ఆధారిత ప్రగతికి బాటలు పడతాయి. పట్టణ రవాణా రంగం, ఆర్థికాభివృద్ధిపైనా ఇది సానుకూల ప్రభావం చూపుతుంది.

## ప్రాజెక్ట్

### అహ్మదాబాద్ మెట్రో రైల్ (తొలి దశ)

ఆమోదం
నవంబరు 17, 2014

వ్యయం
₹12,924.5 కోట్లు

ప్రగతి సమీక్ష తేదీ
ఏప్రిల్ 25, 2018, డిసెంబరు 30, 2020

పనులు పూర్తయిన తేదీ
జనవరి 2026

అవరోధాలు: భూ సేకరణ, ఆర్థిక సమస్యలు

**ప్రయోజనాలు**
ప్రయాణ సమయం ఆదాతోపాటు ఇంధన పొదుపు. వాయు నాణ్యత మెరుగుదల, వాహన రాకపోకల భద్రత సహా రద్దీ తగ్గుదల

## ప్రాజెక్ట్

### ఢిల్లీ ఎంఆర్‌టీఎస్ ఫేజ్-3

ఆమోదం
డిసెంబరు 26, 2011

ప్రగతి సమీక్ష తేదీ
మే 27, 2015

వ్యయం
₹38,585 కోట్లు

పనులు పూర్తయిన తేదీ
ఆగస్టు 6, 2022

**ప్రయోజనాలు**
మెట్రో అనుసంధాన బలోపేతంతోపాటు ఢిల్లీ 'ఎన్‌సీఆర్' పరిధిలో ప్రయాణ సౌలభ్యం

**అవరోధాలు:** భూ సేకరణ, వ్యయంలో వాటా, నిర్మాణ సమస్యలు



ప్రాజెక్ట్

## గదర్వారా సూపర్ థర్మల్ పవర్



| ఆమోదం | శంకుస్థాపన | |
|---|---|---|
| 2008 | 2014 | 800 మె.వా. 2 యూనిట్లు |

**దేశానికి అంకితం**

అక్టోబరు 2025

**జాప్యానికి కారణాలు**
భూమి, ఇంధన సంధానం, అమలు సమస్యలు

**ప్రయోజనాలు**
మధ్యప్రదేశ్ సహా పశ్చిమ భారత రాష్ట్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా

- ప్రగతి వేదికపై సమీక్ష అనంతరం ప్రాజెక్టు పనులు వేగం పుంజుకున్నాయి.
- మధ్యప్రదేశ్‌లోని నర్సింగ్‌పూర్ జిల్లాలోగల ఈ 'ఎన్‌పీసీ' విద్యుత్ ప్రాజెక్టులో రెండు 800 మెగావాట్ల యూనిట్లున్నాయి.

ప్రాజెక్ట్

## కుడ్గి-1 సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్, 3x800 మె.వా, 'ఎన్‌టీపీసీ'

| ఆమోదం | ప్రగతి సమీక్ష తేదీ |
|---|---|
| మార్చి 1, 2012 | జూన్ 24, 2015 |

| వ్యయం | పనులు పూర్తయిన తేదీ |
|---|---|
| ₹18,382 కోట్లు | డిసెంబరు 3, 2018 |

**ప్రయోజనాలు**
దక్షిణ భారత పారిశ్రామిక ప్రాంతాలకు విద్యుత్ సరఫరా, గ్రిడ్ స్థిరత్వానికి భరోసా

**అవరోధాలు:** భూ సేకరణ, వినియోగ హక్కు

ప్రాజెక్ట్

## షోలాపూర్ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్

| ఆమోదం | ప్రగతి సమీక్ష తేదీ |
|---|---|
| మార్చి1, 2012 | డిసెంబరు 30, 2015 |

| వ్యయం | పనులు పూర్తయిన తేదీ |
|---|---|
| ₹11,406 కోట్లు | మార్చి 29, 2019 |

**ప్రయోజనాలు**
ఈ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా విశ్వసనీయ విద్యుత్ సరఫరా, ఇంధన భద్రతకు భరోసా లభించింది. గణనీయ సామాజిక-ఆర్థిక ప్రయోజనాలతోపాటు ప్రాంతీయ ప్రగతికి తోడ్పాటు లభించింది.

**అవరోధాలు:** భూ వినియోగ/ ప్రయాణ హక్కు సహా విద్యుత్, ఇంధనం, భూ సేకరణ సమస్యలు



ప్రాజెక్ట్

## కామెంగ్ జల విద్యుత్తు

| ఆమోదం | ప్రగతి సమీక్ష తేదీ |
|---|---|
| నవంబరు 26, 2004 | డిసెంబరు 27, 2015 |

అవరోధాలు: అటవీ-వన్యప్రాణి-పర్యావరణ అనుమతులు, ప్రయాణ మార్గం హక్కు సమస్యలు

| వ్యయం | పనులు పూర్తయిన తేదీ |
|---|---|
| ₹8,458.95 కోట్లు | ఫిబ్రవరి 10, 2021 |

ప్రయోజనాలు

ఈ ప్రాజెక్టు అరుణాచల్ ప్రదేశ్‌ను దేశంలో విద్యుత్తు మిగులు రాష్ట్రంగా మార్చింది. మిగులు విద్యుత్తును ఆ రాష్ట్రం ప్రాంతీయ, జాతీయ గ్రిడ్‌లకు సరఫరా చేస్తోంది.



ప్రాజెక్ట్

## పరే జల విద్యుత్తు (110 మె.వా) 'నీపో్క' లిమిటెడ్

| ఆమోదం | ప్రగతి సమీక్ష తేదీ |
|---|---|
| నవంబరు 26, 2008 | డిసెంబరు 27, 2015 |

అవరోధాలు: అటవీ-వన్యప్రాణి-పర్యావరణ అనుమతులు, ప్రయాణ మార్గం హక్కు సమస్యలు

| వ్యయం | పనులు పూర్తయిన తేదీ |
|---|---|
| ₹1,656.74 కోట్లు | మే 24, 2018 |

ప్రయోజనాలు

ఈ ప్రాజెక్టుతో ఈశాన్యంలోని సప్త సోదరి రాష్ట్రాల జలవిద్యుత్ సామర్థ్యంలో వినూత్న మార్పు వచ్చింది. దేశం నిర్దేశించుకున్న ప్రతిష్టాత్మక కాలుష్యరహిత ఇంధన లక్ష్యాల సాధనలోనూ ఇది తోడ్పడుతుంది.

ప్రాజెక్ట్

## జైపూర్-సికార్-చురు గేజ్ మార్పిడి

| ఆమోదం | ప్రగతి సమీక్ష తేదీ |
|---|---|
| 2008-09 | సెప్టెంబరు 28, 2016 |

**అవరోధాలు**: అటవీ, వన్యప్రాణి, పర్యావరణ అనుమతుల సమస్య

| వ్యయం | పనులు పూర్తయిన తేదీ |
|---|---|
| ₹1,222 కోట్లు | ఏప్రిల్ 25, 2019 |

ప్రయోజనాలు

ఈ ప్రాంతంలో 1,500 మీటర్ల పొడవైన రైళ్ల నిర్వహణకు వెసులుబాటు కలిగింది. ఒక్కో రైలు సరకు రవాణా సామర్థ్యం సుమారు 5,000 టన్నుల నుంచి 13,000 టన్నులకు పెరిగింది.

ప్రాజెక్ట్

## జబల్పూర్-గోండియా 285 కిలోమీటర్ల గేజ్ మార్పిడి

| ఆమోదం | ప్రగతి సమీక్ష తేదీ |
|---|---|
| జనవరి 17, 2003 | మార్చి 23, 2016 |

**అవరోధాలు:** భూ సేకరణ, అటవీ-వన్యప్రాణి-పర్యావరణ అనుమతులలో సమస్యలు

| వ్యయం | పనులు పూర్తయిన తేదీ |
|---|---|
| ₹1,990.98 కోట్లు | మార్చి 21, 2021 |

ప్రయోజనాలు

జబల్పూర్ నుంచి ప్రధాన మెట్రో నగరాలతో అనుసంధానం వల్ల మార్పిడితో నిమిత్తం లేకుండా ప్రయాణ, సరకు రవాణా సౌలభ్యం కలుగుతుంది. సమయం, రవాణా వ్యయం తగ్గుతాయి. తూర్పు మధ్యప్రదేశ్‌లో గిరిజన-అటవీ ప్రాంతాలకు మార్కెట్లు, ఆరోగ్య సంరక్షణ, విద్య, జిల్లా కేంద్రాలు చేరువవుతాయి.





ప్రాజెక్ట్

## 2.5 'ఎంఎంటీ' పాడూర్ వ్యూహాత్మక ముడి చమురు నిల్వ కేంద్రం

ఆమోదం
**జనవరి 7, 2004**

**ప్రగతి** సమీక్ష తేదీ
**ఏప్రిల్ 22, 2015**
**మార్చి 23, 2016**

**అవరోధాలు**: భూ సేకరణ, ఆర్థిక పరమైన సమస్యలు

వ్యయం
**₹7,581 కోట్లు**

పనులు పూర్తయిన తేదీ
**డిసెంబరు 31, 2018**

ప్రయోజనాలు

కాలుష్య రహిత అణుశక్తికి ప్రోత్సహంతోపాటు ఖరీదైన విద్యుత్ కొనుగోళ్ల తగ్గింపు ద్వారా పవర్ గ్రిడ్ విశ్వసనీయత, ఇంధన భద్రత మెరుగుపడ్డాయి. భారత్ కర్బన్ తగ్గింపు లక్ష్యాలకు మద్దతు లభించడమే కాకుండా ప్రాంతీయ ఆర్థిక ప్రగతి, సామాజిక విశ్వాసం కూడా ఇనుమడించాయి.

ప్రాజెక్ట్

## కూడంకుళం-ఏపీపీ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ

ఆమోదం
**మే 12, 2005**

**ప్రగతి** సమీక్ష తేదీ
**నవంబరు 4, 2015**

**అవరోధాలు:** భూ వినియోగ, ప్రయాణ మార్గం హక్కు సహా ఇతరత్రా సమస్యలు.

వ్యయం
**₹2,577.23 కోట్లు**

పనులు పూర్తయిన తేదీ
**డిసెంబరు 31, 2019**

ప్రయోజనాలు

కాలుష్య రహిత అణుశక్తికి ప్రోత్సహంతోపాటు ఖరీదైన విద్యుత్ కొనుగోళ్ల తగ్గింపు ద్వారా పవర్ గ్రిడ్ విశ్వసనీయత, ఇంధన భద్రత మెరుగుపడ్డాయి. భారత్ కర్బన్ తగ్గింపు లక్ష్యాలకు మద్దతు లభించడమే కాకుండా ప్రాంతీయ ఆర్థిక ప్రగతి, సామాజిక విశ్వాసం కూడా ఇనుమడించాయి.

ప్రాజెక్ట్

## బెంబ్లా సాగునీటి పారుదల

ఆమోదం
**ఏప్రిల్ 2, 2007**

**ప్రగతి** సమీక్ష తేదీ
**అక్టోబరు 25, 2023**


అవరోధాలు: భూ సేకరణ, ఆర్థిక పరమైన సమస్యలు

వ్యయం
**₹2,685.41 కోట్లు**

పనులు పూర్తయిన తేదీ
**జూన్ 30, 2025**

ప్రయోజనాలు

ఈ ప్రాజెక్టు కరవు పీడిత ప్రాంతంలో వ్యవసాయంలో అనిశ్చిత పరిస్థితులను తొలగించింది. వర్షపాతంపై ఆధారపడే అవసరం తగ్గి, పంటల సాగు ముమ్మరమైంది.






# పట్టణ అనుసంధానం.. అంకుర సంస్థలు: పట్టణ సవాళ్ల పరిష్కార నిధికి ఆమోదం

***రైలు, రోడ్డు, మెట్రో సహా ప్రతి రంగంలోనూ అనుసంధానానికి నవ్యోత్తేజం ద్వారా 'వికసిత భారత్' లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం బలమైన పునాది వేస్తోంది. ఈ మేరకు ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో రైలు మార్గాల విస్తరణ చేపట్టింది. అలాగే, గుజరాత్‌లో ఎన్‌హెచ్-56, మహారాష్ట్రలో ఎన్‌హెచ్-160ఎ, తెలంగాణలో ఎన్‌హెచ్-167 రహదారుల విస్తరణ పనులు ప్రారంభించింది. మరోవైపు నోయిడా సెక్టార్-142 నుంచి బొటానికల్ గార్డెన్ వరకూ మెట్రో రైలు పొడిగింపు ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది. అంకుర నిధి (స్టార్టప్ ఫండ్ ఆఫ్ ఫండ్) సహా ₹1 లక్ష కోట్లతో పట్టణ సమస్యల పరిష్కార నిధి (అర్బన్ ఛాలెంజ్ ఫండ్), బ్రహ్మపుత్ర జలాంతర సొరంగం సహా పలు కీలక ప్రతిపాదనలకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది...***

**నిర్ణయం: అస్సాంలోని బ్రహ్మపుత్ర నద జలాల దిగువన 2 వరుసల ట్విన్-ట్యూబ్ 'టీబీఎం' రోడ్డు, సింగిల్ ట్యూబ్ రైల్వే మౌలిక సదుపాయాలతో 33.7 కిలోమీటర్ల పొడవైన సొరంగ నిర్మాణానికి ఆమోదం.**

**ప్రభావం:** ఈ ప్రాజెక్టు దేశంలో మొదటి... అంతర్జాతీయంగా రెండో జలాంతర రహదారి-రైలు సొరంగ మార్గం. దీనివల్ల అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ సహా ఇతర ఈశాన్య రాష్ట్రాలకు గణనీయ ప్రయోజనం ఉంటుంది. ఇది పూర్తయితే సరకు రవాణా సామర్థ్యం పెరగడంతోపాటు రవాణా వ్యయం తగ్గుదల సహా ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక ప్రగతి వేగం పుంజుకుంటుంది. ముఖ్యంగా ఇదొక వ్యూహాత్మక మార్గం కాగలదు. దేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాల మధ్య అనుసంధానం మెరుగుదల, ప్రాంతీయ ఆర్థిక ప్రగతి, వాణిజ్య-పారిశ్రామికాభివృద్ధి తదితరాలకు కొత్త బాటలు పడతాయి. పరోక్ష ఉపాధితోపాటు దాదాపు 80 లక్షల రోజువారీ ఉపాధి దినాలను ఇది సృష్టిస్తుంది.

**నిర్ణయం: ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని 12 జిల్లాల పరిధిలో 3 అదనపు రైలు మార్గాల నిర్మాణానికి ఆమోదం.**

**ప్రభావం:** భారతీయ రైల్వే నెట్‌వర్క్ దాదాపు మరో 389 కిలోమీటర్ల దాకా విస్తృతం అవుతుంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం ₹18,509 కోట్లు కాగా, 2030-31 నాటికి పూర్తయ్యేలా గడువు నిర్దేశించారు. ఈ వ్యవధిలో సుమారు 26.5 మిలియన్ మానవ దినాల ఉపాధి లభిస్తుంది. దీనివల్ల ప్రయాణ సౌలభ్యం కలగడమే కాకుండా రవాణా వ్యయం తగ్గుతుంది. చమురు దిగుమతులతోపాటు కర్బన ఉద్గారాలు కూడా తగ్గుతాయి. సుస్థిర, సమర్థ రైలు కార్యకలాపాలకూ ఇది దోహదం చేస్తుంది.

**నిర్ణయం: మార్కెట్ ఆధారిత పట్టణ రూపాంతరీకరణ వేగం పెంపు లక్ష్యంగా ₹1 లక్ష కోట్లతో 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' ఏర్పాటుకు ఆమోదం.**

**ప్రభావం:** ఈ నిధి మార్కెట్ రుణ సమీకరణ, ప్రైవేట్ భాగస్వామ్యం సహా పౌర-కేంద్రక సంస్కరణల ద్వారా అత్యుత్తమ నాణ్యతగల పట్టణ మౌలిక



**నిర్ణయం: దేశంలో వర్ధమాన అంకుర వ్యవస్థకు భారీ ప్రోత్సాహాన్నిస్తూ 'స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0' ఏర్పాటుకు ఆమోదం.**

**ప్రభావం:** అంకురావరణ వ్యవస్థ కోసం మద్దతు మూలధన (వెంచర్ కేపిటల్) సమీకరణ లక్ష్యంగా ₹10,000 కోట్ల మూలనిధితో దీనికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీర్ఘకాలిక దేశీయ మూలధన సమీకరణ ద్వారా వెంచర్ కేపిటల్ వ్యవస్థ బలోపేతం సహా ఆవిష్కరణ చోదిత వ్యవస్థాపనకు మద్దతిస్తూ భారత అంకురావరణ వ్యవస్థ భవిష్యద్దశకు ఉత్తేజమివ్వడం దీని ధ్యేయం. భారత్‌ను ప్రపంచంలోని ప్రముఖ అంకుర పరిశ్రమ దేశాలలో ఒకటిగా నిలబెట్టేందుకు దాదాపు దశాబ్దం పాటు ప్రభుత్వం నిర్విరామ కృషి చేసింది. ఈ శ్రమ ఫలించే దిశగా 'స్టార్టప్ ఇండియా' కార్యక్రమం కింద 'స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0' ప్రారంభమైంది.

సదుపాయాల కల్పనకు తోడ్పడుతుంది. దేశ ఆర్థిక వృద్ధిలో తదుపరి దశకు కీలక చోదకాలు కాగల పునరుత్థాన, ఉత్పాదక, సమ్మిళిత, వాతావరణ ప్రతిరోధక నగరాల సృష్టి ఈ నిధి పరమావధి. ఇది 2025-26 నుండి 2030-31 ఆర్థిక సంవత్సరం దాకా అమలులో ఉంటుంది. అవసరమైతే 2033-34 దాకా పొడిగించే వీలుంటుంది.

**"గోహ్‌పూర్-నుమాలిగఢ్ మధ్య 4 వరుసల సౌలభ్య నియంత్రిత కొత్త కారిడార్ నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మార్గంలో బ్రహ్మపుత్ర నదీ జలాల అడుగున దేశంలోనే తొలి రోడ్డు-రైలు సొరంగం నిర్మితమవుతుంది. ఈ వినూత్న ప్రాజెక్టు ద్వారా అస్సాం సహా ఈశాన్య భారత ప్రాంతమంతటా అనుసంధానం మెరుగుపడుతుంది. దీంతో రవాణా సదుపాయాల వ్యయం తగ్గడమే కాకుండా అభివృద్ధి వేగం పుంజుకుంటుంది."**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

**నిర్ణయం: ప్రధానమంత్రి కొత్త కార్యాలయానికి 'సేవాతీర్థ్'గా, ఇతర కార్యాలయాల సముదాయానికి 'కర్తవ్య భవన్'గా నామకరణం చేయడానికి మంత్రిమండలి ఆమోదం. దీంతో పాత 'నార్త్‌బ్లాక్, సౌత్ బ్లాక్'లను కలిపి 'యుగే యుగే భారత్' జాతీయ మ్యూజియంగా ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం.**

**ప్రభావం:** 'సేవా తీర్థ్'గా ఇప్పుడు వ్యవహరిస్తున్న ప్రధానమంత్రి కొత్త కార్యాలయాన్ని 2026 ఫిబ్రవరి 13న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ దేశానికి అంకితం చేశారు. అదే రోజున సౌత్ బ్లాక్‌లోని పాత కార్యాలయంలో చివరిసారిగా కేంద్ర మంత్రిమండలి సమావేశమైంది. ఈ నేపథ్యంలో కొత్త భవనంలోకి మార్పు ఒక విశేషం మాత్రమేగాక, చరిత్ర-భవిష్యత్తుల సంగమ ఘట్టంగా నిలిచింది. ఈ సమావేశంలోనే ఉత్తర-దక్షిణ బ్లాక్‌లను "యుగే యుగే భారత్ జాతీయ మ్యూజియం"గా రూపుదిద్దాలని మంత్రిమండలి నిర్ణయించింది. తద్వారా వేల ఏళ్ల మన నాగరికత తరతరాలకూ స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఈ మ్యూజియం మన ప్రాచీన, శాశ్వత సాంస్కృతిక వారసత్వాన్ని సగర్వంగా చాటుతుంది. అపురూపమైన మన గతాన్ని సుసంపన్న భవితతో సంధానిస్తుంది.

**నిర్ణయం: నోయిడాలోని సెక్టార్ 142 నుంచి బొటానికల్ గార్డెన్ వరకు 11.56 కిలోమీటర్ల మేర 8 స్టేషన్లతో విస్తరణ**

**నిర్ణయం: మహారాష్ట్రలోని ఎన్‌హెచ్-160ఎ పరిధిలో ఘోటి త్రయంబక్ (మోఖాడ)-జవహర్ మనోర్-పాల్ఘర్ విభాగం పునర్నవీకరణ, ఉన్నతీకరణకు ఆమోదం. తద్వారా అంచుల చదును సహా 2/4 వరుసల రహదారిని నిర్మిస్తారు.**

**ప్రభావం:** ఈ రహదారి పొడవు 154.635 కిలోమీటర్లు కాగా, మూలధన వ్యయం ₹3,320.38 కోట్లు. ఇంజనీరింగ్-భూ సేకరణ-నిర్మాణ విధానంతో ఇది పూర్తవుతుంది. దీనివల్ల నిరంతర, సురక్షిత వాహన రాకపోకలకు వీలు కలుగుతుంది. అంతేకాకుండా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ప్రాజెక్టు అమలుతో గిరిజన ప్రాంతంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. ఈ ప్రాజెక్టు పనుల ద్వారా దాదాపు 19.98 లక్షల మానవ దినాల ప్రత్యక్ష, 24.86 లక్షల మానవ-దినాల పరోక్ష ఉపాధి లభిస్తుందని అంచనా.

*మంత్రిమండలి నిర్ణయాలపై విలేకరుల సమావేశం వీక్షించేందుకు 'క్యూఆర్' కోడ్ స్కాన్ చేయండి*

**కారిడార్ నిర్మాణానికి ఆమోదం.**

**ప్రభావం:** ఈ కారిడార్‌లో 8 ఎలివేటెడ్ స్టేషన్లుంటాయి. దీని ప్రారంభంతో అదనంగా 61.62 కిలోమీటర్ల నోయిడా-గ్రేటర్ నోయిడాలతో మెట్రో రైలు నెట్‌వర్క్ అనుసంధానమవుతుంది. మరోవైపు బొటానికల్ గార్డెన్ (బ్లూ లైన్)- మెజెంతా లైన్ మధ్య మార్పిడి సహా అధిక డిమాండ్ గల కారిడార్లతో ప్రత్యక్ష సంధానం కలుగుతుంది.

**నిర్ణయం: గుజరాత్‌లోని జాతీయ రహదారి-56లో ధమాసియా-బిటాడా/మోవి; నాసర్‌పూర్-మలోథ విభాగాలను 4 వరుసల రోడ్లుగా మార్చేందుకు ఆమోదం.**

**ప్రభావం:** ఈ ప్రాజెక్ట్ పొడవు 107.67 కిలోమీటర్లు... మూలధన వ్యయం ₹4583.64 కోట్లు. ఇది జాతీయ రహదారి-56లో భాగం. వాహనాలు గంటకు గరిష్ఠంగా 100 కిలోమీటర్లు, సగటున 70 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా దీన్ని రూపొందించారు. దీనివల్ల ప్రయాణ సమయం దాదాపు 40 శాతం... అంటే- రెండున్నర గంటల నుంచి ఒకటిన్నర గంటలకు తగ్గిపోతుంది. మరోవైపు నిర్మాణ పనుల కింద దాదాపు 19.38 లక్షల మానవ దినాల ప్రత్యక్ష, 22.82 లక్షల మానవ దినాల పరోక్ష ఉపాధి లభిస్తాయి.

**నిర్ణయం: తెలంగాణలోని హైదరాబాద్-పణజి ఆర్థిక కారిడార్ పరిధిలోగల గూడెబెల్లూర్ నుంచి మహబూబ్‌నగర్ వరకు జాతీయ రహదారి-167 నాలుగు వరుసలుగా విస్తరణకు ఆమోదం.**

**ప్రభావం:** ఈ ప్రాజెక్ట్ పొడవు 80.01 కిలోమీటర్లు.. మూలధన వ్యయం ₹3,175.08 కోట్లు. దీన్ని జాతీయ రహదారులు (ఇతరాలు) పథకం కింద హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో నిర్మిస్తారు. ఈ ఉన్నతీకరణ తర్వాత ఇది ప్రాంతీయ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే ప్రధాన ఆధ్యాత్మిక, ఆర్థిక కూడళ్ల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమేగాక వాణిజ్య-పారిశ్రామిక ప్రగతికి కొత్త బాటలు పరుస్తుంది.●





'పరీక్షా పే చర్చ-2026' కార్యక్రమం రెండో భాగం

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంత్రం

# చదువు... కళలు... రెండూ ఉపయుక్తమే

***ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల నిర్వహించిన 'పరీక్షా పే చర్చ-2026' (పీపీసీ) కార్యక్రమం అసమానమైనదేగాక అసాధారణమైనది. ఈ కార్యక్రమాన్ని దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించాలని అనేకమంది విద్యార్థులు ఆయనకు విజ్ఞప్తి చేశారు. అందుకే ఈ ఏడాది దేశంలోని వివిధ ప్రాంతాల విద్యార్థులతో ఆయన పరీక్షలపై చర్చించారు. ఈ మేరకు ఫిబ్రవరి 9న ఈ కార్యక్రమం రెండో భాగంలో కోయంబత్తూర్, రాయ్‌పూర్, దేవ్‌మోగ్ర, గువహటి నగరాల విద్యార్థులతో ఆయన సంభాషించారు. ఈ సందర్భంగా అనేక విజయ సూత్రాలను వారితో పంచుకున్నారు...***

### మీరు ఏ వయసులోనైనా అంకుర సంస్థను ప్రారంభించవచ్చు

అంకుర సంస్థ ఏర్పాటు కోసం 25 ఏళ్లు వచ్చేదాకా మీరు వేచి ఉండనక్కర్లేదు. ఏ వయసులోనైనా... ఎంత చిన్న అంకుర సంస్థనైనా ప్రారంభించి, విజయం సాధించవచ్చు!

### ప్రధానమంత్రి మోదీ అభ్యసన మంత్రం

అటు చదువు.. ఇటు అభిరుచులు.. రెండూ ఉపయుక్తమే! అవి పరస్పర పూరకాలు... సృజనాత్మకతతో కూడిన అభ్యాసానికి కళ ఎంతగానో తోడ్పడుతుంది. మీలో అలసటను పోగొట్టి, అభ్యాసం వైపు ప్రోత్సహిస్తుంది. విద్యకు ప్రాధాన్యమిస్తూనే, మీ వ్యక్తిగత ఆసక్తులకు కొంత సమయం కేటాయించడమూ అవశ్యం.

### వికసిత భారత్ సాకారానికి యువత సహకారం అత్యావశ్యకం

ఎక్కడ పడితే అక్కడ చెత్త పడేయడం ఆమోదయోగ్యం కాదు... ఎర్ర లైటు వెలిగింది– నా వాహనాన్ని ఇక్కడ ఆపాలి. భోజన సమయంలో కంచంలోని ఏ పదార్థాన్నీ వదిలేయరాదనే నియమాన్ని మా కుటుంబాల్లో పాటిస్తాం... స్థానికం కోసం నినాదం కింద మనం దేశీయ ఉత్పత్తులనే కొనుగోలు చేస్తాం... ఇలా దేశంలోని పౌరులంతా ఏదో ఒక చిన్న బాధ్యతను నిర్వర్తిస్తే, వికసిత భారత్ సాకారంలో మన కర్తవ్యాన్ని మనం కచ్చితంగా నిర్వహించడమే కాగలదు.

### స్ఫూర్తి... క్రమశిక్షణ

జీవితంలో స్ఫూర్తి.. క్రమశిక్షణ– రెండూ కీలకమే... క్రమశిక్షణ లేని స్ఫూర్తి ఎంతటిదైనా నిరుపయోగమే! జీవితంలో క్రమశిక్షణ ఎంతో అవసరం... అది స్ఫూర్తికి మరింత వన్నె తెస్తుంది.

### సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన

ఏ సాంకేతిక పరిజ్ఞానాన్నైనా మరింత సద్వినియోగం చేసుకుంటూ దానికి బానిసలమై పోకుండా చూసుకోవాలి. వ్యక్తిగత వికాసం ఎంతో అవసరం... దానితో సాంకేతిక పరిజ్ఞాన శక్తిని సంధానించాలి. మనం చేసే ప్రతి పనికీ

మరింత విలువను జోడించాలి. తద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఎంత ఆధునికమైనదైనా ఆందోళన చెందే అవసరం ఉండదు.

## ప్రయాణం ద్వారా భారత వైవిధ్యంపై అవగాహన

పర్యటించడం ఎంతో సరదాగా ఉంటుంది... అయితే, ఎక్కడికి వెళ్లినా... మనను మనం విద్యార్థులుగానే పరిగణించుకోవాలి. రైళ్లలో ప్రయాణం, మనం తయారు చేసుకున్న ఆహారాన్ని తీసుకెళ్లడం గొప్ప అనుభూతి. ఆయా ప్రదేశాల్లో జనసందోహం, అక్కడి అనేకానేక అంశాలు, ప్రజల మధ్య సంభాషణ, వారి కార్యకలాపాలు.. ప్రతి ఒక్కటీ ఒక విశిష్ట అనుభవం, ఆనందం, అనుభూతినిస్తాయి. జీవితం నుంచి నేర్చుకోవడం అన్నది ఎంతో విలువైనది. మన దేశ వైవిధ్యం అనంతం... కాబట్టి, దాన్ని ప్రత్యక్షంగా అనుభవించి, అనుభూతి చెందాలంటే ఒక జీవితకాలం కూడా సరిపోదు.

## మీ అధ్యయనంలో ఏదీ వృథా కాదు

మీరు విన్నది.. కన్నది.. అధ్యయనం చేసింది... ఏదీ వృథా పోదు! మస్తిష్కంలో ఎక్కడో ఒక చోట అది నిక్షిప్తమై ఉంటుంది. కాబట్టి, పరీక్ష గదిలో ప్రశాంతంగా కూర్చోండి.. ఆందోళన ఎంతమాత్రం వద్దు.. ప్రశ్నపత్రం ఇవ్వగానే ఏకాగ్రతతో చదవండి. ముఖ్యంగా పాఠ్యాంశంపై మీరు పట్టు సాధిస్తే... నిశ్చల చిత్తంతో పరీక్ష రాయగల ఉత్తమ విద్యార్థి కాగలరు.

## ఆటలు-చదువు మధ్య సమతౌల్యం అవశ్యం

చదువన్నది ఇటు మన జీవితం కోసం... అటు సమాజం కోసం అవసరం. ఈ సూత్రాన్ని తక్కువ అంచనా

*ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా చూడటం కోసం 'క్యూఆర్' కోడ్‌ను స్కాన్ చేయండి*

## ప్రధానమంత్రి మోదీ జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర

ప్రధానమంత్రి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి ఒక విద్యార్థి ప్రశ్నించగా- వారెంతో కీలక పాత్ర పోషించారంటూ నరేంద్ర మోదీ స్పందించారు. నిత్యం గ్రంథాలయానికి వెళ్లాల్సిందిగా చెప్పేవారని, ఆంగ్ల భాషలో పట్టు కోసం 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికలో సంపాదకీయాలు చదవాల్సిందిగా ప్రోత్సహించేవారని తెలిపారు. వాటిని ఒక పుస్తకంలో రాసుకుని, మరునాడు చర్చించాల్సిందిగా సూచించేవారని గుర్తుచేశారు. ఈ క్రమంలో ఎంతో ఉత్సుకత కలగడమే కాకుండా తనకు క్రమశిక్షణ అలవడిందని చెప్పారు. ప్రాథమిక పాఠశాలలో తన ఉపాధ్యాయుడు 'పర్మార్ సర్' జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. శరీర దార్ఢ్యానికి ఆయనెంతో ప్రాధాన్యమిచ్చేవారని చెప్పారు. తనకు యోగా, మల్లఖంబ్ కసరత్తులు నేర్పారని, తాను ఆటగాడిని కాకపోయినా, ఆరోగ్యానికి గల ప్రాముఖ్యం ఎంతటిదో దీనివల్ల అర్థం చేసుకోగలిగానని తెలిపారు. ప్రతి గొప్ప వ్యక్తి తన జీవితాన్ని ప్రభావితం చేసిన ఇద్దర్ని ఎన్నడూ మరచిపోరాదని, వారిలో ఒకరు తల్లి.. మరొకరు అక్షరం నేర్పిన గురువు అని ఆయన స్పష్టం చేశారు.

## ప్రతి విద్యార్థి నుంచి వినడం... అర్థం చేసుకోవడం.. నేర్చుకోవడం

'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో పరీక్షలపై చర్చతోపాటు స్థానిక సంగీతం, అస్సామీ తేనీరు కూడా మధుర జ్ఞాపకాలుగా మారాయి. రెండు భాగాలుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విభిన్న వాతావరణం, నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులు, వారి విభిన్న అనుభవాలు అందరికీ చిరస్మరణీయాలే. అయితే, ప్రతి చర్చ లక్ష్యం ఒకటే... ప్రతి విద్యార్థితో ముచ్చటిస్తూ వినడం.. అర్థం చేసుకోవడం.. నేర్చుకోవడమే!



వేయరాదు... అలాగే, నేను ప్రతిభగల ఆటగాణ్ని కాబట్టి.. నాకు చదువుతో పనిలేదనే దురవగాహనకు తావీయకండి. విద్య ఒక్కటే అన్నిటికీ పరిష్కారం కాదు... మీ ప్రతిభకు మరింత సానబెట్టుకోవాలి. క్రీడాకారులు కావడానికి ఆటలు ఆడటం ఒక అంశం... అయితే, క్రీడలు కూడా జీవితంలో అత్యంత అవశ్యం.

## పర్యావరణ పరిరక్షణ మన స్వభావంగా మారాలి

ప్రకృతి వనరుల పరిరక్షణ మన సహజ స్వభావంగా మారాలి. ప్రజలందరితో క్రమంగా అనుబంధం పెంచుకోవాలి. మనం మానవీయ రీతిలో ప్రవర్తిస్తే, మార్పు సాధ్యమవుతుంది.

## నాయకత్వ పాత్ర పోషణకు సిద్ధం కండి

మీరు చేసే పనిపై మనసును లగ్నం చేయండి... ఎవరు చేసినా, చేయకపోయినా.. నేను మాత్రం పూర్తిచేసి తీరుతాననే సంకల్పానికి రండి. అలా చేయగలిగినప్పుడు 'నేను నాతోనే ప్రారంభిస్తాను' అనే నిశ్చయానికి వస్తారు. నాయకత్వ పటిమ సహజంగా ఇనుమడించడం మీ అనుభవంలోకి వస్తుంది. సారథ్య బాధ్యతలకు మనను మనం సదా సిద్ధంగా ఉంచుకోవడానికి ఇదొక మార్గం. అయితే, నాయకుడంటే- రాజకీయ పార్టీ ఏర్పాటు, ఎన్నికల్లో పోటీ, ఏదైనా పార్టీలో చేరిక లేదా వాక్చాతుర్యంతో ప్రసంగించడం వంటివి కావు. నాయకుడంటే పది మందికీ మీ అభిప్రాయం అర్థమయ్యేలా చేయగల నాయకత్వ లక్షణం కలిగివాడై ఉండటం అత్యంత అవశ్యం.

## గుజరాత్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధి

గుజరాత్‌లోని పాల్-చిటారియా గిరిజన తెగ తమ ప్రగతి కోసం ఒకనాడు పెద్ద పోరాటమే చేయాల్సి వచ్చింది. తీవ్ర కరవు ఆ ప్రాంతాన్ని పీడించిన సమయంలో నేను చాలాకాలం అక్కడే ఉండి పనిచేశాను. గిరిజనులకు విద్యా సౌలభ్యంపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని అప్పుడు నేను గుర్తించాను. ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టినపుడు నా ఆలోచనను అమలులో పెట్టాను. అప్పట్లో ఉమర్గా నుండి అంబాజీ వరకూ ఒక్క సైన్స్ పాఠశాల కూడా ఉండేది కాదంటే మీరు ఆశ్చర్యపోతారు. ఇప్పుడక్కడ రెండు విశ్వవిద్యాలయాలు సహా సైన్స్ పాఠశాలలు, ఒక ఐటీఐ ఉన్నాయి. విస్తృత మార్పులతోపాటు సత్ఫలితాలు సిద్ధించాయి.

## తల్లిదండ్రులు పోలికలు తీసుకురాకూడదు

తల్లిదండ్రులందరికీ నాదొక విజ్ఞప్తి... మీ కుటుంబంలోని పిల్లల మధ్య పోలికలు తెచ్చి, ఒకరిని పొగడటం... మరొకరిని తెగడటం వంటివి చేయకండి. దానివల్ల పిల్లల అలవాట్లు పాడైపోతాయి. "అందరి ఎదుటా వాణ్ని మెచ్చుకుంటారు.. నా గురించి ఒక్క మంచి మాట చెప్పరు" అనుకునేలా ఒక బిడ్డను ఎక్కువగా చూడటం, వారితో మరొకరిని పోల్చడం దయచేసి మానుకోండి.





## మీకు ఏదైనా సాధ్యమే

మీలో ఆత్మవిశ్వాసం మెండుగా ఉన్నపుడు ఎంత భారీ విజయాన్నైనా సాధించగలరు. తనపై తనకు విశ్వాసం గల వ్యక్తి ఏం చేస్తాడు? తన మస్తిష్కంలోనే పరిస్థితి మొత్తాన్నీ అంచనా వేసి, కార్యాచరణకు ఉపక్రమించగలడు. కాబట్టి, మనం పరిసరాలను గమనిస్తే, పరిస్థితిని ఒకసారి అంచనా వేసుకుని, రంగంలో దిగవచ్చు. అప్పుడు "ఏం పర్వాలేదు... నేనిది చేయగలను" అనే భావనకు వస్తారు. మన జీవితంలో ఆత్మవిశ్వాసం అనే పదానికిగల శక్తిని వాస్తవికంగా అవగతం చేసుకోవాలి. ఇది ఆత్మకు సంబంధించిన అంశం... మనకు మనమే దాన్ని దారిలో పెట్టగలం.. మరెవరికో అది సాధ్యం కాదు.. ఆ బాధ్యత మనదే! ●



రాజ్యసభలో ధన్యవాద తీర్మానానికి ప్రధాని మోదీ సమాధానం

# భారతదేశం ఇప్పుడు ముందుండి నడిపిస్తుంది

"నేడు, దేశం తన పూర్తి శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తోంది. దేశం ఆర్థికంగా బలంగా ఉన్నప్పుడు, పౌరులు శక్తివంతం అయినప్పుడు, దృఢమైన తయారీ రంగం ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యపడుతుంది. అప్పుడు ప్రపంచం మీతో ఒప్పందం కోసం ముందుకు వస్తుంది.

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

***ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5వ తేదీన రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి ప్రతిస్పందిస్తూ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్య ఒప్పందాలు సహా పలు అంశాలపై ప్రసంగించారు. దాదాపు గంటన్నర పాటు జరిగిన తన ప్రసంగంలో, రాష్ట్రపతి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశం ఇకపై వెనుకబడి ఉండదని.. అది ముందుండి నడిపిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ప్రధాని ప్రసంగంలోని పలు ముఖ్యమైన అంశాలు మీకోసం...***

## గత సంవత్సరంలో వేగవంతమైన పురోగతి

అభివృద్ధి చెందిన దేశంగా మారుతున్న భారతదేశ ప్రయాణంలో వేగవంతమైన పురోగతికి గత ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ప్రతి రంగంలోనూ, సమాజంలోని ప్రతి వర్గంలోనూ స్పష్టమైన మార్పులు కనిపించాయి. దేశం సరైన దిశలో వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రపతి ప్రసంగంలో ఈ అంశాన్ని సున్నితత్వంతో, స్పష్టతతో ప్రస్తావించారు. పార్లమెంట్‌లో గౌరవ రాష్ట్రపతి భారత దేశ పురోగతిపై సమగ్ర వివరణను తెలియజేస్తూ మధ్య, దిగువ మధ్యతరగతి, పేదలు, గ్రామాలు, రైతులు, మహిళలు, విజ్ఞానం, సాంకేతికత, వ్యవసాయం వంటి వివిధ అంశాలను ప్రస్తావించారు. అలాగే భారత సామర్థ్యాన్ని దేశ యువత ఎలా ముందుకు తీసుకెళ్తుందో రాష్ట్రపతి సవివరంగా చర్చించారు.

## మనం వేగంగా ముందుకు సాగి లక్ష్యాలను సాధించాలి

21వ శతాబ్దంలో పావు భాగం ముగిసింది. భారత స్వాతంత్ర్య సమరంలో గత శతాబ్దం ఎంత కీలకమైందో, ఇదే విధంగా ఈ శతాబ్దపు రెండో పాదం అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో అంతే శక్తివంతంగా, వేగంగా ఉండనుంది. దేశం ఒక కీలక దశకు చేరుకుందని ప్రతి పౌరుడు భావిస్తున్నాడు. ఇప్పుడు ఆగడం లేదా వెనక్కి తిరిగే ప్రసక్తే లేదు. వేగవంతమైన పురోగతి మాత్రమే అవసరం. లక్ష్యాన్ని సాధించాలి, సాధించిన తరువాత మాత్రమే విశ్రమించవచ్చు. ఇదే దిశగా దేశం ముందుకు సాగుతోంది.

## యువ జనాభా గల దేశం

ప్రస్తుతం భారత్‌కు అనేక అనుకూల పరిస్థితులు ఒకేసారి



లభిస్తున్నాయి. ఇది నిజంగా అరుదైన, అదృష్టకరమైన సమన్వయం. ముఖ్యంగా ప్రపంచంలోని సంపన్న దేశాలు వృద్ధాప్య దశలోకి ప్రవేశిస్తుండగా, వారి జనాభా వయోవృద్ధ దశకు చేరుకుంటుండగా, మన దేశాభివృద్ధిలో కొత్త శిఖరాలను అధిరోహిస్తూ ఒకేసారి యువ దేశంగా మారుతోంది. అధిక యువత కలిగిన దేశం, భారత్‌కు గొప్ప ప్రయోజనం. ప్రపంచానికి భారత్‌పై ఆకర్షణ పెరిగింది. అంతేకాకుండా, భారత ప్రతిభ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తిస్తోంది. నేడు ప్రపంచంలో మనకు అత్యంత ప్రధానమైన ప్రతిభా వనరు ఉంది. అదే... కలలు, సంకల్పం, సామర్థ్యంతో నిండిన యువ ప్రతిభా వనరు.

### ఆత్మవిశ్వాసంతో కూడిన భారత్

విజ్ఞానం, అంతరిక్షం లేదా క్రీడలు ఇలా నేడు ఏ రంగాన్ని చూసినా, ప్రతి రంగంలోనూ భారత్ ఆత్మవిశ్వాసంతో నిండిపోయి ఉంది. విశ్వ మిత్రుడిగా భారత్ అనేక దేశాలకు నమ్మకమైన భాగస్వామిగా మారింది. ప్రపంచ శ్రేయస్సు కోసం తగిన పాత్ర పోషిస్తూ ఒకరి సరసన ఒకరం నిలబడి ఉన్నాం.

### రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ మంత్రం

సంస్కరణ, పనితీరు, పరివర్తన మంత్రంతో మనం ముందుకు సాగడం జరిగింది. ఈరోజు దేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై ప్రయాణిస్తోంది. నిర్మాణాత్మక, ప్రక్రియాత్మక, విధాన పరమైన సంస్కరణలను అమలు చేయడం జరిగింది. తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి, పారిశ్రామికవేత్తలను శక్తివంతం చేయడానికి, భారత్ ఉత్పత్తి చేసే ప్రతి వస్తువుకు విలువను జోడించడానికి కృషి చేశాం. ఈరోజు భారత్ ప్రపంచంతో పోటీ పడేందుకు పూర్తిగా సిద్ధంగా ఉందని నేను విశ్వాసంతో చెప్పగలను.

### మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా భారత్ ముమ్ముందుకు...

ప్రపంచంలో ఈరోజు ఉద్భవిస్తున్న సవాళ్లకు పరిష్కారాలు అందిస్తూ, భారత్ ఆశాకిరణంగా నిలుస్తోంది. దేశ ప్రజలు మాకు సేవ చేసే అవకాశం ఇచ్చిన సమయంలో, ఈ దేశం 'ఫ్రజైల్ ఫైవ్' దేశాలలో ఒకటిగా ఉండేది. స్వాతంత్ర్యం పొందినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మనం ఆరో స్థానంలో ఉన్నాం. కానీ పరిస్థితులు మనల్ని 11వ స్థానానికి నెట్టాయి. ఈరోజు అయితే, మనం వేగంగా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా ముందుకు సాగుతున్నాం.



## చిన్న రైతుల అకౌంట్లలో రూ.4 లక్షల కోట్లు జమ

చిన్న రైతుల పట్ల మాకు అమితమైన గౌరవభావం ఉంది. నేలమీద ఉన్న వాస్తవ పరిస్థితుల గురించి మాకు స్పష్టమైన అవగాహన ఉంది. అందుకే మేం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజనను ప్రారంభించడం జరిగింది. అతి తక్కువ సమయంలోనే చిన్న రైతుల ఖాతాల్లో రూ.4 లక్షల కోట్ల రూపాయలను జమ చేశాం. దీనివల్ల చిన్న రైతులకు జవసత్వాలు లభించాయి. వారికి కొత్త కలలు కనగలిగే సామర్థ్యం లభించింది. భారతదేశం యొక్క ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రైతులు ఆ దిశగా తప్పకుండా ముందుకు సాగుతారని నాకు దృఢ విశ్వాసం ఉంది.




### ఎంఎస్ఎంఈ నెట్‌వర్క్‌పై పెరుగుతున్న అంతర్జాతీయ విశ్వాసం

దేశంలో ఎంఎస్ఎంఈ వ్యవస్థ ఎంత శక్తివంతంగా ఉంటే, అది దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థను అంతగా బలోపేతం చేస్తుంది. ఈ దిశగా మేము దృష్టి పెట్టి అనేక సంస్కరణలు అమలు చేశాం. నేడు ప్రపంచ స్థాయిలో మన ఎంఎస్ఎంఈ నెట్‌వర్క్‌పై విశ్వాసం పెరుగుతోంది. మేము పూర్తిగా విమానాలను తయారు చేయకపోయినా, విమానాలలో ఉపయోగించే అనేక భాగాలు భారతదేశంలోని చిన్న ఎంఎస్ఎంఈలలోనే తయారవుతున్నాయి.

### మెరుగుపడిన బ్యాంకింగ్ వ్యవస్థ

బ్యాంకుల వ్యవస్థ మెరుగుపడి వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముద్రా పథకం ద్వారా దేశ యువతకు రూ.30 లక్షల కోట్లకు పైగా రుణాలు పంపిణీ చేయడం జరిగింది. మహిళా స్వయం సహాయక సంఘాలను విస్తరించి, 10 కోట్ల మంది మహిళలకు నేరుగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈరోజు ఎన్‌పీఏలు ఒక శాతానికి తక్కువగా ఉన్నాయి. ఇది బ్యాంకుల స్వస్థతకు గొప్ప బలాన్ని చేకూరుస్తోంది. అంతేకాకుండా, బ్యాంకుల లాభాలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలపరుస్తోంది. బ్యాంకింగ్ వ్యవస్థ బలపడితే, మిగతా ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుంది. మేము అది సాధించాం. ప్రభుత్వరంగ సంస్థలకు సంబంధించి కూడా సంస్కరణలు చేపట్టడం జరిగింది. ఈరోజు మన ప్రభుత్వ రంగ సంస్థలకు దేశవిదేశాల నుంచి భారీ ఆర్డర్లు లభిస్తున్నాయి.

**ప్రపంచ మార్కెట్ ఇప్పుడు వారికి తెరచి ఉంది. అంతులేని అవకాశాలను అందిస్తోంది. "నా మిత్రులారా! ముందుకు రండి, నేను మీ సరసన నిలబడ్డాను. ధైర్యంగా ముందుకు సాగండి! దేశం మీతో ఉంది, ప్రపంచం మిమ్మల్ని ఆహ్వానించడానికి ఎదురుచూస్తోంది." అని నేను వారికి చెబుతున్నాను.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

### మనకు 140 కోట్ల పరిష్కారాలు ఉన్నాయి

140 కోట్ల మంది భారత పౌరులు సవాళ్లకు పరిష్కారాలు అందించే సామర్థ్యం కలిగి ఉన్నారని మేం విశ్వసిస్తున్నాం. ఇది మా నమ్మకం. మా పౌరులపై, వారి సామర్థ్యంపై మాకున్న విశ్వాసం. ఇదే ప్రజాస్వామ్యపు అసలైన సామర్థ్యం. ప్రతీ పౌరుడూ ఒక సృష్టికర్త, ఒక నిర్మాణకర్త, భారతదేశం యొక్క ప్రకాశవంతమైన భవిష్యత్తుకు సంరక్షకుడు.

### 2047 నాటికి వికసిత భారత్

వికసిత్ భారత్ అనే కలతో మేం ప్రయాణాన్ని ప్రారంభించాం. నేడు దేశ ప్రజల ఉత్సాహంతో ఆ కల ఒక సంకల్పంగా మారింది. ఈరోజు ఎక్కడికి వెళ్లినా, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. గతంలో "ఇండియా తన అవకాశాన్ని





## ప్రపంచ వేదికలపై గ్లోబల్ సౌత్‌కు భారత్ బలమైన స్వరం

**ఈరోజు ప్రపంచమంతా గ్లోబల్ సౌత్ గురించి చర్చిస్తోంది. అయితే ఆ చర్చకు దారితీసిన ముందడుగు దేశంగా, ప్రపంచ వేదికలపై గ్లోబల్ సౌత్‌కు భారత్ బలమైన స్వరంగా అవతరించింది. నేడు భారత్ అనేక దేశాలతో "భవిష్యత్‌కు సిద్ధమైన" వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఇటీవలి కాలంలో, 27 దేశాలతో ఒకేసారి కుదిరిన "మదర్ ఆఫ్ ఆల్ డీల్స్" (ఒప్పందాలన్నింటిలో అతి పెద్దది, గొప్పది) అయిన యూరోపియన్ యూనియన్ సహా, మొత్తం తొమ్మిది ప్రధాన దేశాలతో మేం వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం.**

కోల్పోయింది" అనే భావన ఉండేది. కానీ ఇప్పుడు భారత్ ఏ అవకాశాన్ని కోల్పోవడం లేదు. ముందుండి నాయకత్వం వహిస్తోంది.

### అమరమైన దేశం నా భారత్

మన దేశ భవిష్యత్తును కాంతివంతంగా మార్చాలి. వర్తమానాన్ని కూడా వెలుగొందించాలంటే నిరంతర కృషి అవసరం. మేం ఐదేళ్ల ప్రణాళికలు రూపొందించి, ప్రతి సంవత్సరం బడ్జెట్ సిద్ధం చేసి, స్పష్టమైన దిశను నిర్ధారిస్తున్నాం. ఎందుకంటే దేశం ఎల్లప్పటికీ ఉంటుంది. దేశ యువతకు సుసంపన్నమైన భారతాన్ని అందజేయాలని మేము నిర్ణయించుకున్నాం. ఇంట్లో పిల్లలను చూసినప్పుడు, "మన కృషికి తృప్తినిచ్చేలా వారికి ఒక అద్భుతమైన భారతాన్ని అందించాలి" అని నేను ఆలోచిస్తాను.

### విజయ గాథలతో ముందుకు దూసుకెళ్తున్న భారత్

అంతరిక్షం, శాస్త్రం, సాంకేతికత, సముద్ర గర్భం, భూమి, సముద్రాంతరాలు, ఆకాశం వంటి ప్రతి రంగంలో మేము తీసుకున్న కార్యక్రమాలు కొత్త సంకల్పంతో, కొత్త శక్తితో, కొత్త అడుగులతో, కొత్త విజయాలతో ముందుకు సాగుతున్నాయి. మేము గ్రీన్ హైడ్రోజన్‌పై పనిచేస్తున్నాం. భవిష్యత్ యుగాన్ని అర్థం చేసుకుంటున్నాం. క్వాంటం కంప్యూటింగ్ గురించి మాట్లాడుతున్నాం. ఏఐ మిషన్‌ను ముందుకు తీసుకెళ్తున్నాం. ఈరోజు ప్రపంచంలో కీలక ఖనిజమైన రేర్ ఎర్త్ రాజకీయ ఆయుధంగా మారింది. దానిపైనా మేము దృష్టి సారిస్తున్నాం.

### భవిష్యత్ భారత్ అవకాశాలతో నిండి ఉంది

రాబోయే కాలం భారత్‌కూ, దేశ యువతకూ అపార అవకాశాలు ఉన్నాయి. నేను దీనిని స్పష్టంగా చూస్తున్నాను. ఆ దిశగా విధానాలను రూపొందిస్తూ మేము ముందుకు సాగుతున్నాం. ఈరోజు నాణ్యత విషయంలో దేశ ప్రజల మద్దతు కోరుతున్నాను. నాణ్యతపై ఎలాంటి రాజీ పడకండి. మీరు చూడండి, ప్రపంచం 'మేడ్ ఇన్ ఇండియా', 'మేడ్ ఇన్ భారత్'కు ప్రశంసలు పొందడం ప్రారంభమవుతుంది. ●

*రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి, ప్రధానమంత్రి ధన్యవాద తీర్మానానికి చూసేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*




సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై భారత్ పయనం

# ...అందుకే వ్యవస్థ మొత్తాన్ని మార్చేందుకు శ్రమించాం

***ఈ దశాబ్దం భారత్‌కు అపూర్వమైన వృద్ధి, మెరుగైన పనితీరు, బలమైన ప్రజాస్వామ్యానికి చిహ్నంగా నిలిచింది. ఇది యాదృచ్ఛికంగా జరగలేదు. 2015లో విడుదలైన ఒక నీతి ఆయోగ్ పత్రంలోనే, దేశం ఏ విదేశీ అభివృద్ధి నమూనాను అనుసరించబోదని, తన అవసరాలు, అనుభవాల ఆధారంగా స్వంత మార్గాన్ని రూపొందించుకుంటుందని భారత్ స్పష్టం చేసింది. ఫిబ్రవరి 13న జరిగిన ఈటీ నౌ గ్లోబల్ బిజినెస్ సమ్మిత్ 2026లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగించారు. అస్వాభావికమైన సంస్కరణలు ఆశించిన ఫలితాలు ఇవ్వవని, అందుకే ప్రభుత్వం మొత్తం వ్యవస్థను మార్చేందుకు కృషి చేసిందని ప్రధానమంత్రి ఈ సందర్భంగా తెలిపారు...***

నవభారతం అనుసరిస్తున్న అభివృద్ధి విధానం దేశానికి తన అవసరాలు, ప్రయోజనాల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే విశ్వాసాన్ని ఇచ్చింది. అందువల్లే ఈ అల్లకల్లోల దశాబ్దంలో కూడా భారత ఆర్థిక వ్యవస్థ బలహీనపడకుండా మరింత బలపడింది. "ఒక దశాబ్దం అంతరాయం, ఒక శతాబ్దం మార్పు" అనే అంశంపై జరిగిన ఈటీ నౌ గ్లోబల్ సమ్మిత్ 2026లో ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గతంలో కేబినెట్ నోట్లు సిద్ధం చేయడానికి వారాలు లేదా నెలలు పట్టేవని ఉదాహరణగా చెప్పారు. దీనివల్ల పురోగతి మందగించేదని ఆయన పేర్కొన్నారు. తన ప్రభుత్వం నిర్ణయాల ప్రక్రియను సమయపాలనతో, సాంకేతిక ఆధారితంగా మార్చిందని, ఫైళ్లు నిరవధికంగా నిలిచిపోకుండా చూసిందని, దాని ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు.ఈ 21వ శతాబ్దంలో

## ప్రధాని ప్రసంగంలోని కొన్ని ముఖ్యాంశాలు

- భారత ఆర్థిక శక్తిని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం రాష్ట్రాలను కూడా శక్తివంతం చేసింది. 2004 నుండి 2014 వరకు రాష్ట్రాలకు సుమారు రూ.18 లక్షల కోట్లు పన్నుల వాటా రూపంలో లభించగా, 2014 నుండి 2025 వరకు రూ.84 లక్షల కోట్లు లభించాయి. ఈ సంవత్సరపు బడ్జెట్‌ను కలుపుకుంటే, రాష్ట్రాలకు మొత్తం పన్నుల పంపిణీ సుమారు రూ.100 లక్షల కోట్లకు చేరుకుంటుంది.
- ఈ 21వ శతాబ్దపు దశాబ్దంలో భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌పై ప్రయాణిస్తోంది. మేము సంస్కరణలను బలవంతంగా కాకుండా... నమ్మకంతో, సంస్కరణల పట్ల నిబద్ధతతో వేగవంతం చేస్తున్నాం.
- బడ్జెట్‌ను కేవలం వ్యయకేంద్రీతంగా కాకుండా ఫలితాలపై ఆధారపడే విధంగా రూపొందించారు. 2014కు ముందు ఆఫ్ బడ్జెట్ అప్పులపై ఎక్కువ చర్చ ఉండేది, కానీ ఇప్పుడు ఆఫ్-బడ్జెట్ సంస్కరణలపై చర్చ జరుగుతోంది.
- బడ్జెట్‌కు వెలుపల కూడా తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు అమలు చేశాం. ప్రణాళిక సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేశాం. ఆర్టికల్ 370ని రద్దు చేయడం జరిగింది. ట్రిపుల్ తలాక్ వ్యవస్థకు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చాం. నారీ శక్తి వందన్ చట్టాన్ని అమలు చేశాం. బడ్జెట్‌లో ప్రకటించినా లేదా బడ్జెట్ వెలుపల ప్రకటించినా, సంస్కరణల ఎక్స్‌ప్రెస్ నిరంతరం వేగం పెంచుకుంటూ ముందుకు సాగుతోంది.
- గత దశాబ్దంలో సాంకేతికత, ఆవిష్కరణలను వృద్ధి యొక్క ప్రధాన ప్రేరక శక్తులుగా పరిగణించాం. ఈ దృక్పథంతో దేశంలో స్టార్టప్ సంస్కృతి, హ్యాకథాన్ సంస్కృతిని ప్రోత్సహించడం జరిగింది.



> **ప్రస్తుతం ఉన్న ఈ తరం 2047 వరకు ఉండొచ్చు లేదా ఉండకపోవచ్చు. కానీ దేశం మాత్రం ఉంటుంది, భవిష్యత్ తరాలు తప్పకుండా ఉంటాయి. అందుకే భవిష్యత్తు సురక్షితంగా, అద్భుతంగా ఉండేలా చేయడం ప్రస్తుత తరానికి ఉన్న కర్తవ్యం.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

గడిచిన దశాబ్దం అనేక ఆటుపోట్లను ఎదుర్కొంది. కోవిడ్ మహమ్మారి, వివిధ ప్రాంతాల్లో ఉద్రిక్తత పరిస్థితులు, యుద్ధాలు, సరఫరా గొలుసుల విఘాతం వంటి పరిణామాలు ప్రపంచ సమతుల్యతకు విఘాతం కలిగించాయి. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి ఎన్నో అంతరాయాలు నెలకొన్నప్పటికీ ఈ దశాబ్దం భారత్‌కు విశేషమైన వృద్ధి, అద్భుతమైన పనితీరు, బలోపేతమైన ప్రజాస్వామ్యానికి గుర్తింపుగా నిలిచింది. ఈ విషయంపై గర్వం వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కష్టకాలాల్లోనే దేశం యొక్క నిజమైన శక్తి వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. గత దశాబ్ద ప్రారంభంలో భారత్ ప్రపంచంలో 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండగా, నేడు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు వేగంగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ప్రపంచ వృద్ధిలో భారత్ 16 శాతం కంటే ఎక్కువ భాగస్వామ్యం అందిస్తోంది. ఈ భాగస్వామ్యం ప్రతి ఏడాది మరింత పెరుగుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ప్రపంచవ్యాప్తంగా చర్చకు, విశ్లేషణకు గురవుతున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. అయితే 2014కి ముందు ఇలాంటి ఒప్పందాలు ఎందుకు సాధ్యపడలేదని ప్రశ్నించారు. దేశం అదే, యువశక్తి అదే, ప్రభుత్వ వ్యవస్థ కూడా అదే... అయితే మారింది ఏమిటి? మారింది ప్రభుత్వ దృష్టికోణం, విధానాలు సంకల్పం, అలాగే భారత్ సామర్థ్యాలు. గత దశాబ్దంలో భారత్ వివిధ రంగాల్లో 38 దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. నేటి భారత్ ఆత్మవిశ్వాసంతో, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేందుకు సిద్ధంగా ఉంది. గత 11 సంవత్సరాల్లో భారత్‌లో బలమైన తయారీ వ్యవస్థ అభివృద్ధి చెందింది. ఇది భారత్ వాణిజ్య విధానంలో కీలక మార్పునకు నాంది పలికింది. అభివృద్ధి చెందిన భారతదేశం దిశగా ప్రయాణంలో ఒక ప్రధాన అంశంగా మారింది. నేడు దేశం సామర్థ్యవంతంగా శక్తివంతంగా నిలిచింది. అందుకే ప్రపంచం భారత్‌పై విశ్వాసం ఉంచుతోంది. ●

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ప్రధాని మోదీ అస్సాం పర్యటన

# భద్రత, అభివృద్ధిలో కొత్త అధ్యాయం

***ఈశాన్య ప్రాంతం కేంద్ర ప్రభుత్వానికి అష్టలక్ష్మి వంటిది. అందుకే కేంద్ర బడ్జెట్‌లో అందుకే కేంద్ర బడ్జెట్ లో ఈశాన్య రాష్ట్రాలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రత్యేక చొరవ తీసుకుంది. ఈ సంవత్సరం అస్సాం రాష్ట్రానికి పన్నుల వాటా రూపంలో సుమారు రూ.50 వేల కోట్లు అందనున్నాయి. భద్రత, అభివృద్ధి కల్పనే ధ్యేయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 14న అస్సాంలో పర్యటించి రాష్ట్రానికి పలు ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించారు...***

***ఈరోజు దేశం తన సాయుధ దళాలను మరింత బలపరుస్తోంది. సరిహద్దుల వెంట అద్భుతమైన జాతీయ రహదారులు, సొరంగాలు, ఎత్తైన వంతెనలు, ఆధునిక విమానాశ్రయాలను నిర్మిస్తూ జాతీయ భద్రతను బలోపేతం చేస్తోంది. అస్సాం పర్యటనలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ (ఈఎల్ఎఫ్) వద్ద దిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఈరోజు దేశానికి కేవలం మరో అత్యవసర ల్యాండింగ్ స్ట్రిప్ మాత్రమే లభించలేదని, నవభారతం తన భద్రత కోసం ప్రతి విధంగానూ సిద్ధమవుతోందనే దానికి ఇది నిదర్శనమని తెలిపారు. ఈరోజు భారతదేశం తన సరిహద్దులను బలోపేతం చేయడమే కాకుండా, దేశ శత్రువులకు ఇళ్లలోకి చొచ్చుకొని వెళ్లి గట్టి సమాధానం ఇస్తోంది.***




## కుమార్ భాస్కర్ వర్మ సేతు ప్రారంభోత్సవం

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్రహ్మపుత్ర నదిపై సుమారు ₹3,030 కోట్ల వ్యయంతో నిర్మించిన కుమార్ భాస్కర్ వర్మ సేతును ప్రారంభించారు.
- గువాహటి, ఉత్తర గువాహటిని కలుపుతూ నిర్మించిన ఈ ఆరు లేన్ల ఎక్స్‌ట్రాడోస్డ్ ప్రీస్ట్రెస్డ్ కాంక్రీట్ (పీఎస్‌సీ) వంతెన ఈశాన్య భారతదేశంలో తొలి ఎక్స్‌ట్రాడోస్డ్ వంతెనగా నిలిచింది.
- ఈ వంతెన ప్రారంభంతో గువాహటి, ఉత్తర గువాహటి మధ్య ప్రయాణ సమయం కేవలం 7 నిమిషాలకు తగ్గుతుంది.
- ఈ ప్రాంతంలో అధిక భూకంప ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, ఫ్రిక్షన్ పెండ్యులం బేరింగ్స్‌తో కూడిన బేస్ ఐసోలేషన్ సాంకేతికతను వంతెన నిర్మాణంలో వినియోగించారు.
- వంతెన స్థిరత్వం, దీర్ఘకాలిక నిర్మాణ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి అధిక నాణ్యత గల స్టే కేబుల్స్‌ను ఉపయోగించారు.
- అదనంగా, వంతెన స్థితిని తక్షణంగా పర్యవేక్షించేందుకు, ప్రారంభ దశలోనే నష్టాన్ని గుర్తించేందుకు, భద్రతను మెరుగుపరచేందుకు బ్రిడ్జ్ హెల్త్ మానిటరింగ్ సిస్టమ్‌ను కూడా ఏర్పాటు చేశారు.

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*




**ఈశాన్య ప్రాంతానికి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ లభించడం అత్యంత గర్వకారణం. వ్యూహాత్మక దృష్టికోణంలోనూ, సహజ విపత్తుల సమయంలోనూ ఈ నిర్మాణం అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

## ఈశాన్య భారతదేశంలో మొట్టమొదటి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ

ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ వంటి సౌకర్యాన్ని నెలకొల్పడం ఈశాన్య భారతదేశంలో ఇదే మొదటిది కావడం విశేషం. ఈ సౌకర్యాన్ని అత్యవసర పరిస్థితుల్లో సైనిక, పౌర విమానాల ల్యాండింగ్, టేకాఫ్ కోసం భారత వాయుసేనతో సమన్వయంగా రూపకల్పన చేసి నిర్మించారు. ఇది అత్యవసర పరిస్థితుల్లో కీలకంగా పనిచేస్తుంది. సహజ విపత్తులు లేదా వ్యూహాత్మక అవసరాల సమయంలో ఈశాన్య ప్రాంతంలో రక్షణ, సహాయక చర్యలను వేగంగా అమలు చేయడానికి ఇది సహాయపడుతుంది. ఈ ఈఎల్ఎఫ్ రెండు విధాలుగా వినియోగించుకునే విధంగా నిర్మించారు. 40 టన్నుల వరకు బరువు కలిగిన యుద్ధవిమానాలు, గరిష్ట టేకాఫ్ బరువు 74 టన్నుల వరకు ఉన్న రవాణా విమానాలను నిర్వహించగల సామర్థ్యాన్ని ఈ ఈఎల్ఎఫ్ కలిగి ఉంది.

## ఈశాన్యానికి జాతీయ డేటా సెంటర్ ప్రారంభోత్సవం

- అస్సాంలోని కామ్రూప్ జిల్లాలోని అమింగావ్‌లో ఈశాన్య ప్రాంతానికి జాతీయ డేటా సెంటర్ ప్రారంభించబడింది.
- ఈ అత్యాధునిక డేటా సెంటర్‌కు మొత్తం ఆమోదిత సామర్థ్యం 8.5 మెగావాట్లు ఉండగా, ప్రతి ర్యాక్‌కు సగటు సామర్థ్యం 10 కిలోవాట్లు ఉంటుంది. ఇది వివిధ ప్రభుత్వ శాఖల మిషన్-క్రిటికల్ అనువర్తనాలను నిర్వహిస్తుంది.
- ఇది ఇతర జాతీయ డేటా సెంటర్‌లకు విపత్తు పునరుద్ధరణ కేంద్రంగా కూడా పనిచేస్తుంది.
- ఇది ఈశాన్య ప్రభుత్వాలకు అవసరమైన పౌర-కేంద్రీకృత సేవల డిజిటల్ డెలివరీని నిర్ధారించడంలో సహాయపడుతుంది.
- ఈ జాతీయ డేటా సెంటర్ ప్రాంతీయ ఐసీటీ మౌలిక వసతులను బలోపేతం చేయడం, అలాగే బలమైన, భద్రమైన, నిరంతరం అందుబాటులో ఉండే డిజిటల్ మౌలిక వసతులను నిర్ధారించడం లక్ష్యంగా రూపుదిద్దుకుంది.
- ఈశాన్య ప్రాంతంలో ఉన్నత విద్య, నిర్వహణ విద్యను కొత్త శిఖరాలకు తీసుకెళ్లే ఐఐఎం గౌహతిని కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు.

## ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- పీఎం ఈ-బస్ సేవ పథకం కింద గువాహటి (100), నాగ్‌పూర్ (50), భావ్‌నగర్ (50), చండీగఢ్ (25) నగరాల్లో మొత్తం 225 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించారు.
- ఈ నాలుగు నగరాల్లో పీఎం ఈ-బస్ సేవ ప్రారంభంతో 50 లక్షలకుపైగా పౌరులు స్వచ్ఛమైన, చౌకైన, విశ్వసనీయమైన ప్రజా రవాణా సేవల నుండి లబ్ది పొందనున్నారు.
- ఈ కార్యక్రమం పట్టణ రవాణా వ్యవస్థలను మెరుగుపరచడంలో, జీవన ప్రమాణాలను పెంపొందించడంలో గణనీయంగా దోహదం చేస్తుంది.

ఈ ఏడాది బడ్జెట్ ఈశాన్య భారతదేశ అనుసంధానతను మరింత బలోపేతం చేసింది. అనుసంధానత పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. అందువల్ల అస్సాంలో జాతీయ రహదారులు, ఇతర రహదారి ప్రాజెక్టుల కోసం వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. బడ్జెట్ ప్రకటనలతో అస్సాంలో పర్యాటక రంగం కూడా విస్తరించనుంది. 2014 నుండి ఈశాన్య ప్రాంతానికి చెందిన 125 మందికి పైగా ప్రముఖులు పద్మ పురస్కారాలు అందుకున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇది అస్సాం, ఈశాన్య ప్రాంతం యొక్క అపార సామర్థ్యాన్ని సూచిస్తోంది. ఈశాన్య ప్రాంతపు ఈ సామర్థ్యం ఇప్పుడు వికసిత భారత్‌కు ఒక ప్రధాన చోదక శక్తిగా మారుతోంది.




ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-ఎక్స్‌పో 2026

# కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, సంకల్పాల శక్తివంతమైన సంగమం

***భారతదేశం కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగంలో ప్రపంచ నాయకత్వాన్ని వహించే దిశగా వేగంగా పయనిస్తోంది. ఈ దిశగా నిర్వహించిన "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో 2026" దేశం యొక్క సాంకేతిక సామర్థ్యం, ఆవిష్కరణ, డిజిటల్ రూపాంతరంపై ఉన్న కట్టుబాటును ప్రతిబింబిస్తోంది. ఫిబ్రవరి 16-20 తేదీలలో ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఈ సమ్మిత్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "మనమందరం కలిసి భారతదేశానికే కాకుండా ప్రపంచమంతటికీ ప్రయోజనం చేకూర్చే పరిష్కారాలను సృష్టిద్దాం" అని అన్నారు.***

గ్లోబల్ సౌత్‌లో నిర్వహించిన ఇదే మొదటి అంతర్జాతీయ ఏఐ సదస్సు కాగా, అపూర్వమైన భాగస్వామ్యాన్ని చూసింది. ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో 2026 ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, తయారీ, బొమ్మలు, సుపరిపాలన వంటి రంగాల్లో కృత్రిమ మేధస్సు ఎలా నిజమైన మార్పును తీసుకొస్తుందో ప్రదర్శించింది. వికసిత భారత్ లక్ష్యంతో, సమగ్ర అభివృద్ధి, పారదర్శకత, పౌరుల సాధికారత కోసం సాంకేతికత వినియోగంపై ఈ ఎక్స్‌పో దృష్టి సారిస్తోంది. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు, ఏఐ యొక్క ఆచరణాత్మక వినియోగానికి వేదికగా నిలిచింది. ఇక్కడ విధానాలు అమలవుతున్నాయి, ఆవిష్కరణలు విస్తృత స్థాయిలో అమలవుతున్నాయి. సాంకేతికత ప్రయోజనాలు సాధారణ పౌరుడికి చేరుతున్నాయి.

ఈ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఈ ప్రదర్శన కృత్రిమ మేధస్సు శక్తిని, భారతీయ ప్రతిభను, ఆవిష్కరణలను ప్రదర్శిస్తుందని అన్నారు.



AI IMPACT SUMMIT भारत 2026 INDIA

# ఏఐ ఎక్స్‌పో, సమ్మిట్ ప్రధానాంశాలు

**20+** దేశాల అధినేతలు

**60** మంత్రులు, 500 అంతర్జాతీయ ఏఐ రంగ నాయకులు.

- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 'సూత్రాలు – ప్రజలు, పుడమి, పురోగతి' అనే మూడు మౌలిక అంశాలపై ఆధారపడింది.
- 70,000 చదరపు మీటర్లకు పైగా విస్తరించి 10 క్షేత్రాల్లో నిర్వహించిన ఈ ఎక్స్‌పోలో ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, అంతర్జాతీయ భాగస్వాములు పాల్గొన్నారు.
- ఈ ఎక్స్‌పోలో 13 దేశాల పెవిలియన్లు ఏఐ వ్యవస్థలలో అంతర్జాతీయ సహకారాన్ని ప్రదర్శించాయి. వీటిలో ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, సెర్బియా, ఎస్టోనియా, తజికిస్తాన్, ఆఫ్రికా దేశాల పెవిలియన్లు ఉన్నాయి.
- ఎక్స్‌పోలో 300కు పైగా ఎగ్జిబిషన్ పెవిలియన్లు, ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు.
- ఎక్స్‌పోలో 600కు పైగా ఉన్నత సామర్థ్య అంకుర సంస్థలు పాల్గొన్నాయి. వీటిలో అనేకం ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యత కలిగిన, సమగ్ర సామూహిక సమాచార పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ స్టార్టప్‌లు ఇప్పటికే వాస్తవ ప్రపంచంలో అమలులో ఉన్న సంబంధిత పరిష్కారాలను ప్రదర్శించాయి.
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026కు అంతర్జాతీయ ప్రతినిధులతో సహా 2.5 లక్షలకు పైగా సందర్శకులు హాజరయ్యారు.
- ఈ కార్యక్రమం గ్లోబల్ ఏఐ వ్యవస్థలో కొత్త భాగస్వామ్యాలను ప్రోత్సహించడం, వ్యాపార అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.
- సమ్మిట్ సందర్భంగా 500కు పైగా సెషన్లు నిర్వహించారు. ఇందులో దాదాపు 3,250కు పైగా దార్శనిక వక్తలు, ప్యానెలిస్టులు పాల్గొన్నారు.

> **భారతదేశంలోని 140 కోట్ల ప్రజలకు ధన్యవాదాలు. కృత్రిమ మేధస్సు పరివర్తనలో మన దేశం ప్రముఖ పాత్ర పోషిస్తోంది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుండి శక్తివంతమైన స్టార్టప్ ఎకోసిస్టమ్, అత్యాధునిక పరిశోధన వరకు, ఏఐ రంగంలో మన పురోగతి ఆకాంక్షతో పాటు బాధ్యతను కూడా ప్రతిబింబిస్తుంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

భారత్ కృత్రిమ మేధస్సు రంగంలో సాధించిన పురోగతి దేశానికి సరికొత్త, మార్పు తీసుకువచ్చే పరిష్కారాలను సృష్టించడంతో పాటు.. ప్రపంచ అభివృద్ధికి కూడా గణనీయంగా తోడ్పడుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భారతీయ ప్రతిభ ఏఐ భవిష్యత్తును నిర్ణయించగల సామర్థ్యాన్ని ప్రపంచానికి మరోసారి నిరూపించిందని ప్రధాని చెప్పారు. అలాగే, మానవ సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా, సమగ్రంగా, విస్తృత స్థాయిలో ఏఐ ని వినియోగించేందుకు భారత్ కట్టుబడి ఉందని ఇది స్పష్టంచేస్తుందని తెలిపారు. ●




# దేశ జనాభాలో సగభాగమైన మహిళలు దేశాభివృద్ధిని ముందుకు నడిపించగలరు

***భారత ప్రభుత్వం మహిళల భద్రత, సాధికారతకు నేడు ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ప్రభుత్వ పథకంలో మహిళల పట్ల గౌరవం, అలాగే వారి ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధికారత కలిగి ఉండేలా పొందుపరుస్తోంది. జనాభాలో సగభాగం సమానంగా పాల్గొనడం దేశం వేగవంతమైన, స్థిరమైన అభివృద్ధికి కీలకమని ప్రభుత్వం గుర్తిస్తోంది. కార్మిక శక్తిలో మహిళలు ఎక్కువగా పాల్గొనే దేశానికి ఆర్థిక వ్యవస్థ మరింత బలంగా ఉంటుంది...***

మహిళలకు సమాన భాగస్వామ్యం, హక్కులు కల్పించేందుకు ప్రపంచం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 యొక్క ఇతివృత్తం "ప్రతి మహిళ, బాలిక కోసం హక్కులు, న్యాయం, చర్య" ఎవరూ వెనుకబడి ఉండకూడదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల హక్కులను కాపాడటమే కాకుండా, వారికి న్యాయం అందేలా ప్రతి స్థాయిలో చర్యలు తీసుకుంటోంది. గత దశాబ్దంలో వారి ఆర్థిక, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు అనేక కొత్త పథకాలను, కార్యక్రమాలును ప్రారంభించింది. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత లక్ష్య సాధనలో మహిళల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమైనది. ఈ దిశగా దేశం ముందుకు సాగుతోంది. బడ్జెట్ కేటాయింపులు కూడా పెంచడం జరిగింది. దేశంలోని ఐటీఐలలో 30 శాతం సీట్లు బాలికలకు కేటాయించబడ్డాయి. సైనిక్ పాఠశాలల్లో బాలికలకు సీట్లను కేటాయించి, వారికి ఎన్‌డిఎలో ప్రవేశం కల్పిస్తున్నారు. అదనంగా, వికసిత భారత్ ఉపాధి హామీ, అజీవిక మిషన్ (గ్రామీణ) (వీబీ-జీ రామ్ జీ) చట్టం, 2025 కింద కనీసం మూడొంతుల పనులను మహిళలకు కల్పించే నిబంధనతో వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచేందుకు నారీ శక్తి వందన్ చట్టం 2023 నోటిఫికేషన్, అలాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద మహిళలకు గృహాల కేటాయింపు వంటివి తీసుకొచ్చారు. ఇవన్నీ మహిళల హక్కులను బలోపేతం చేస్తున్నాయి. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా మహిళలు ఇప్పుడు విద్య, ఆరోగ్యం, డిజిటల్ సమగ్రత, నాయకత్వ రంగాల్లో భారతదేశ సామాజిక, ఆర్థిక దృశ్యాన్ని రూపుదిద్దడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.

## మహిళల హక్కులను మరింత బలోపేతం చేసిన ప్రభుత్వ చర్యలు

- రాజకీయాల్లో పెరిగిన భాగస్వామ్యం: నారీ శక్తి వందన్ చట్టం, 2023 (106వ రాజ్యాంగ సవరణ) నోటిఫై చేయబడింది. ఈ చట్టం ప్రకారం లోక్‌సభ, దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలలో, దేశ రాజధాని ఢిల్లీ సహా, 33% స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయబడ్డాయి.
- నిర్లక్ష్యానికి గురికాని ఉపాధి: వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవిక హామీ మిషన్ (గ్రామీణ) (వీబీజీఆర్ఏఎమ్‌జీ) చట్టం, 2025 ప్రకారం పథకం కింద సృష్టించబడే పనుల్లో కనీసం మూడో వంతు మహిళలకు ఇవ్వడం తప్పనిసరి.
- ఇంటి యజమానులుగా మారడం: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ మహిళల పేరు మీద గృహాల కేటాయింపుపై చేపట్టింది. కొన్ని మినహాయింపులు తప్ప, గృహం మహిళ పేరుతో లేదా భార్యాభర్తల సంయుక్త పేరుతో కేటాయించాలని నిర్ణయించబడింది.
- ఉన్నత పదవుల వైపు మార్గం: కంపెనీల (డైరెక్టర్ల నియామకం, అర్హతలు) నిబంధనలు, 2014 ప్రకారం 100 కోట్లకు పైగా మూలధనం లేదా 300 కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న ప్రతి లిస్టెడ్ కంపెనీ కనీసం ఒక మహిళా డైరెక్టర్‌ను నియమించాలి.
- స్థానిక పరిపాలనలో భాగస్వామ్యం పెంపు: ప్రత్యక్ష ఎన్నికల ద్వారా భర్తీ చేయబడిన సీట్లలో కనీసం మూడింట ఒక వంతు (33%), ప్రతి పంచాయతీలో చైర్‌పర్సన్ పదవులు మహిళలకు తప్పనిసరి. ఇప్పటికే, 21 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు మహిళలకు 50% సీట్లను కేటాయించాయి. ప్రస్తుతం, పంచాయతీలలో ఎన్నికైన 2,441,741 మంది ప్రతినిధులలో, 1,214,885 (49.75%) మంది మహిళలు ఉన్నారు

## మహిళల సాధికారత, న్యాయం కోసం చర్యలు

- **న్యాయ సంహిత:** భారతీయ న్యాయ సంహిత, 2023లో మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను అధ్యాయం కింద సమగ్రంగా రూపొందించారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలకు శిక్షలను కఠినతరం చేశారు.
- **అనుకూలమైన కార్యాలయ వాతావరణం:** మహిళా కార్మికుల కోసం అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పించేందుకు వేతనాల కోడ్, పారిశ్రామిక కార్మిక కోడ్, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల నిబంధనలు, సామాజిక భద్రత నిబంధనల్లో అనేక మహిళల అనుకూల నిబంధనలు ప్రవేశపెట్టారు.
- **ఆరోగ్యంపై మరింత దృష్టి:** చెల్లింపుతో కూడిన ప్రసూతి సెలవును 2017 సంవత్సరంలో 26 వారాలకు పెంచడం జరిగింది. అంతకు ముందు ఇది 12 వారాలు మాత్రమే ఉండేది.
- **పని చేసే మహిళల నివాస సమస్యల పరిష్కారం:** దేశవ్యాప్తంగా 560 సఖీ నివాస్ (పని చేసే మహిళల వసతి గృహాలు) కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.
- **సంక్షోభంలో పునరావాసం:** దేశవ్యాప్తంగా 413 శక్తి సదన్లు (సమగ్ర సహాయం, పునరావాస కేంద్రాలు) కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇవి సంక్షోభంలో ఉన్న మహిళల కోసం సమగ్ర సహాయాన్ని, పునరావాస కేంద్రాలుగా పనిచేస్తూ 13వేల మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తున్నాయి.
- **పిల్లల సంరక్షణ:** 14,599 అంగన్‌వాడీ, శిశు సంరక్షణ కేంద్రాలు ఆమోదించారు. దేశవ్యాప్తంగా 2,820 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి.
- **గ్రామీణ జీవనోపాధి:** దీనదయాళ్ అంత్యోదయ యోజన (జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్) కింద 10.29 కోట్ల మంది మహిళలు మహిళా స్వయం సహాయక బృందాలతో అనుబంధం కలిగి ఉన్నారు. ఇది దేశ గ్రామీణ సామాజిక-ఆర్థిక దృశ్యాన్ని మారుస్తుంది.
- **శ్రమ, సంరక్షణ భారాన్ని తగ్గించడం:** స్వచ్ఛ భారత్ మిషన్ కింద 12 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణం, ఉజ్వల యోజన కింద 10.49 కోట్లకు పైగా మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందించడం, జల్ జీవన్ మిషన్ కింద 15.79 కోట్లకు పైగా గ్రామీణ గృహాలకు నల్లా నీటి కనెక్షన్లు కల్పించడం మహిళల జీవితాలను మార్చడంలో సహాయపడింది.
- **ఆడపిల్లలు ఎదిగి చదువుకునేందుకు:** బేటీ బచావో బేటీ పఢావో పథకాన్ని జనవరి 22, 2015న ప్రారంభించారు. లింగనిర్ధారణ జననాలను నిరోధించడం, ఆడపిల్లల మనుగడ, రక్షణను నిర్ధారించడం, వారి విద్య, అన్నింటిలో భాగస్వామ్యాన్ని నిర్ధారించడం ఈ పథక లక్ష్యం. లింగ నిష్పత్తి 2014-15లో 918 నుండి 2024-25లో 929కి పెరిగింది. 2014-15లో పాఠశాలల్లో బాలికల స్థూల నమోదు 75.51% నుండి 2024-25లో 80.2%కి పెరిగింది.
- **భవిష్యత్తును కాపాడటం:** సుకన్య సమృద్ధి ఖాతాలను జనవరి 22, 2015న ప్రారంభించారు, ఖాతాలు 21 సంవత్సరాల వయస్సులో పరిపక్వమవుతాయి. జనవరి 2026 నాటికి, లబ్ధిదారులు 4.53 కోట్ల ఖాతాలు తెరిచారు. డిపాజిట్లు 3.33 లక్షల కోట్లకు మించిపోయాయి.
- **పోషన్ భీ పఢాయ్ భీ:** మే 10, 2023న ప్రారంభించబడిన ఈ కార్యక్రమం, బాల్యంలో సరైన విద్య, పోషకాహారాన్ని నిర్ధారించడానికి ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చింది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 29 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు స్థాపించారు.
- **బాల్యవివాహాల నుండి విముక్తి:** నవంబర్ 27, 2024న, భారత ప్రభుత్వం చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా కార్యక్రమం (బాల్యవివాహాల విముక్తి భారత్) ప్రారంభించింది. అవగాహన కార్యక్రమం 60 మిలియన్లకు పైగా పౌరులను చేరుకుంది. బాల్యవివాహాల విముక్తి కోసం ఏర్పాటు చేసిన పోర్టల్‌లో 28 లక్షలకు పైగా ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.

### మహిళల సాధికారత కోసం కార్యక్రమాలు

- 2022-23 నుండి 'మిషన్ శక్తి' పథకం అమలు చేస్తున్నారు. మహిళల భద్రత, రక్షణ, సాధికారతను బలోపేతం చేయడం దీని లక్ష్యం.
- 'సంబల్' అనేది మహిళల భద్రత, రక్షణ కోసం ఉద్దేశించిన ఒక ఉప-పథకం. ఇందులో వన్ స్టాప్ సెంటర్లు, మహిళా హెల్ప్‌లైన్లు, బేటీ బచావో బేటీ పడావో, నారీ అదాలత్ ఉన్నాయి.
- 'సమర్థ్య' ఉప-పథకం మహిళల సాధికారత కోసం ఉద్దేశించినది. ఇందులో ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, శక్తి సదన్, సఖి నివాస్, పాలనా, సంకల్ప్ - మహిళా సాధికారత కేంద్రం మొదలైనవి ఉన్నాయి.

### బాలికలు, మహిళలకు నైపుణ్య శిక్షణ

- కౌశల్ వికాస్ యోజన కింద దేశవ్యాప్తంగా నైపుణ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. మహిళలు ఈ శిక్షణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు.
- గత దశాబ్దంలో ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, జన శిక్షణ సంస్థాన్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్, ఐటీఐల క్రాఫ్ట్‌మన్ ట్రైనింగ్ స్కీమ్ కింద 1.27 కోట్లకు పైగా మహిళలు శిక్షణ పొందారు.
- ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) కింద శిక్షణ పొందిన మొత్తం శిక్షణార్థులలో మహిళలు 45% కంటే ఎక్కువగా ఉన్నారు, జన శిక్షణ సంస్థాన్ నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల లబ్ధిదారులలో వారు 83% ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**3,327** మంది మహిళా పైలట్లు క్రియాశీలంగా ఉన్నారు. (2025 డిసెంబర్ 31 నాటికి)

2021లో జారీ చేసిన 243 లైసెన్సులతో పోలిస్తే, 2025లో సుమారు 90% ఎక్కువగా (461) లైసెన్సులు జారీ చేశారు.

### ఇది మహిళల ఆర్థిక భాగస్వామ్యానికి నిదర్శనం



**56%** ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఖాతాలు

**54%** బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన.

**51%** బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన.

**82%** రుణాలు, స్టాండ్ అప్ ఇండియా.

**67%** రుణాలు, ప్రధానమంత్రి ముద్రా యోజన

- ప్రభుత్వ రంగ బ్యాంకుల డేటా ప్రకారం, గత ఐదు సంవత్సరాలలో రిటైల్ రంగంలో మహిళా రుణగ్రహీతల భాగస్వామ్యం 2.14 రెట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో 2.62 రెట్లు పెరిగింది.

**2.94**


**దేశవ్యాప్తంగా 2.94 కోట్ల మహిళల నేతృత్వంలో స్థూల, చిన్న, మధ్యతరహా సంస్థలు నమోదయ్యాయి.**





## మహిళలకు 6 సంవత్సరాలలో మూడింతలు పెరిగిన బడ్జెట్ కేటాయింపులు

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం లింగ వివక్ష రహిత పరిపాలన పరిపాలన, బడ్జెట్ విధానాలను ప్రోత్సహిస్తూ మహిళల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని వేగవంతం చేస్తోంది. ఈ నేపథ్యంలో, 2026-27 బడ్జెట్‌లో మహిళలు, బాలికల సంక్షేమం కోసం రూ.5 లక్షల కోట్లు కేటాయించారు.




## 2026-27 బడ్జెట్‌లో మహిళల కోసం ప్రత్యేక కేటాయింపులు

- 2026-27 బడ్జెట్‌లో 1.5 లక్షల బహుళ నైపుణ్యాలున్న(మల్టీ స్కిల్డ్) సంరక్షకుల శిక్షణను ప్రతిపాదించారు. ఇది వృద్ధులు, పిల్లలు, సంబంధిత సంరక్షణ సేవలను మెరుగుపరుస్తుంది.
- మహిళా స్వయం సహాయక వ్యాపారాలను ప్రోత్సాహించేందుకు షీ మార్ట్ (సెల్ఫ్ హెల్ప్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్) లను స్థాపించనున్నారు. ఈ సమాజ ఆధారిత వనరులు మహిళల ఆధ్వర్యంలోని స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు వ్యవస్థీకృతమైన స్థిరమైన మార్కెట్ ప్రవేశాన్ని అందిస్తాయి.
- ఉన్నత విద్యలో సమానత్వం, భద్రతను నిర్ధారించడానికి ప్రతి జిల్లాలోని స్టెమ్ సంస్థలలో బాలికల హాస్టళ్లను ఏర్పాటు చేశారు. ఇది అధునాతన టెక్నాలజీ ఆధారిత రంగాల్లో యువ మహిళలకు అవకాశాలు కల్పిస్తుంది.




## తన సోషల్ మీడియా ఖాతాలను మహిళలకు అప్పగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

08, మార్చి, 2025న మహిళా దినోత్సవం సందర్భంగా, వివిధ రంగాల్లో విశేష ప్రగతి సాధిస్తున్న దేశవ్యాప్తంగా ఉన్న మహిళలను గౌరవిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా వేదికలకు సంబంధించిన ఖాతాను వారికి అప్పగించారు. ఆ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "ఈ మహిళలు భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి, అనేక రంగాల్లో ప్రతిభ కనబరిచారు. అయితే వారందరిలో ఒకే సామ్యమైనది భారత నారీ శక్తి యొక్క బలం. వారి సంకల్పం, విజయం మహిళల అపార సామర్థ్యాన్ని మనకు గుర్తు చేస్తాయని పేర్కొన్నారు. ఈ రోజు, ప్రతి రోజూ, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించేందుకు మనం కలిసికట్టుగా పనిచేస్తున్నాం" అని తెలిపారు.





భారత్- మలేషియా

# స్నేహం నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యం వరకు..

***భారత్ - మలేషియా దేశాల మధ్య దౌత్య సంబంధాలు 1957లో ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ఈ రెండు దేశాల సంబంధాలు పరస్పర గౌరవం, సహకారంపై ఆధారపడి కొనసాగుతూ వచ్చాయి. ఆగస్టు 2024లో ఈ సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా (కాంప్రహెన్సివ్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్) మరింత ఉన్నత స్థాయికి చేరాయి. ఈ బంధాలను మరింత బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 7 -8 తేదీల్లో మలేషియాను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా రెండు దేశాల మధ్య అనేక ముఖ్యమైన ఒప్పందాలు కుదిరాయి.***

భారత్–మలేషియా మధ్య ఉన్న చారిత్రక సంబంధాలు గత కొన్నేళ్లలో స్థిరమైన పురోగతిని సాధించాయి. మలేషియాలో నివసిస్తున్న సుమారు ముప్పై లక్షల మంది భారతీయ సమాజం ఈ సంబంధాలలో కీలక పాత్ర పోషించింది. మలేషియా ప్రధానమంత్రి దతో సెరి అన్వర్ ఇబ్రాహీం ఆహ్వానంపై ప్రధానమంత్రి మోదీ చేసిన మూడవ అధికారిక సందర్శన (2015 నుంచి). రెండు రోజుల ఈ పర్యటనలో రాజకీయ పరస్పర సంబంధాలు, రక్షణ, భద్రతా సహకారం, సముద్ర సహకారం, వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, విజ్ఞానం, సాంకేతికత, ఇంధనం, వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, సంస్కృతి, పర్యాటకం, యువత మార్పిడి కార్యక్రమాలు, ఆర్థిక, ఆవిష్కరణ రంగాలు తదితర కొత్త రంగాలలో సహకారాన్ని విస్తరించడం వంటి అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి. అంతేకాకుండా, పరస్పర ఆసక్తి గల ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై కూడా ఇరు నేతలు చర్చించారు. ఈ పర్యటన దేశపు యాక్ట్ ఈస్ట్ విధానం, ఇండో–పసిఫిక్ దృష్టికోణం, 'విజన్ మహాసాగర్'లో భాగంగా భారత్–మలేషియా సంబంధాలను బలోపేతం చేయాలన్న భారతదేశం యొక్క దృఢ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా, శతాబ్దాల నాటి భారత్–మలేషియా సంబంధాలు, ప్రజల మధ్య బలమైన అనుబంధాలు ఈ భాగస్వామ్యానికి మూలస్తంభమని రెండు దేశాల నాయకులు గుర్తు చేసుకున్నారు. సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు వంటి కొత్త రంగాలలో సహకారాన్ని పెంపొందించడంపై కూడా చర్చించారు. పార్లమెంటరీ, విశ్వవిద్యాలయ మార్పిడి కార్యక్రమాల ద్వారా యువత అనుసంధానాన్ని బలోపేతం చేయాలని ప్రధానమంత్రి మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మలేషియాలో ప్రారంభించిన భారతదేశ మొదటి కాన్సులేట్ కార్యాలయం, వాణిజ్య, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయనుంది. ఇరు పక్షాలు 10వ భారత్–మలేషియా సీఈఓ ఫోరమ్ ఫలిత పత్రాన్ని కూడా ఆమోదించాయి.

రెండు దేశాల మధ్య సంబంధాల అసలు బలం ప్రజల మధ్య ఉన్న అనుబంధంలోనే

**మలేషియాలో భారతీయ కార్మికులను సంక్షేమం కోసం సామాజిక భద్రత ఒప్పందం, పర్యాటకానికి ఉచిత ఈ-వీసా (Gratis e-Visa), అలాగే మలేషియాలో డిజిటల్ చెల్లింపు వ్యవస్థ యూపీఐ అమలు... ఈ నిర్ణయాలు ఇరు దేశాల పౌరుల జీవితాలను సులభతరం చేస్తాయి. ఎందుకంటే ఏ భాగస్వామ్యమైనా విజయవంతం కావాలంటే, దాని ప్రయోజనాలు నేరుగా ప్రజలకు అందాలి.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*



## ఇరు దేశాలకు వారధిగా భారతీయ మూలాల ప్రజలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కౌలాలంపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. దాదాపు 800 మంది నృత్యకారులు ప్రధానిని స్వాగతిస్తూ రికార్డు స్థాయిలో అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 2026 సంవత్సరంలో ఇది తన మొదటి విదేశీ పర్యటన అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ పండుగ సమయంలో భారతీయ సమాజం మధ్య ఉండడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని అన్నారు. భారత్ -మలేషియా ప్రజల హృదయాలను కలిపే అనేక అంశాలు ఉన్నాయని చెప్పారు. రెండు దేశాల మధ్య ఉన్న సారూప్యతలను ప్రస్తావిస్తూ, మలేషియాలోని రోటి చనై.. భారతదేశంలోని మలబార్ పరోటా ఒకేలా ఉంటాయని అన్నారు. కౌలాలంపూర్, కొచ్చిలో కొబ్బరి, మసాలాలు, తెహ్ తారిక్ రుచులు సమానంగా ఉంటాయని చెప్పారు. రెండు దేశాల ప్రజలు ఒకరిని ఒకరు బాగా అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. దీనికి ఒక కారణం భారతీయ భాషలలోని, మలయ్ భాషలోని అనేక పదాలు ఒకేలా ఉండటమే అని తెలిపారు. భారతీయ సినిమాలు, సంగీతం మలేషియాలో ఎంతో ప్రాచుర్యం పొందిన విషయాన్ని గుర్తు చేశారు. మలేషియాలో నివసిస్తున్న భారత వంశావళి ప్రజలు తమ సంప్రదాయాలను శతాబ్దాలుగా సంరక్షించుకున్నారు. "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, మలేషియాలో 500కు పైగా పాఠశాలల్లో భారతీయ భాషలు పిల్లలకు బోధిస్తున్నారని మన్ కీ బాత్ కార్యక్రమంలో తాను దేశానికంతటికీ తెలిపినట్లు ప్రధాని చెప్పారు. ప్రపంచానికి తమిళ భాషను భారత్ ఇచ్చిన కానుక అని పేర్కొన్నారు. తమిళ సాహిత్యం శాశ్వతమైనది, తమిళ సంస్కృతి ప్రపంచవ్యాప్తమైనది. తమ ప్రతిభ ద్వారా తమిళ ప్రజలు మానవాళికి సేవలు అందించారని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

మలేషియాలో 100కు పైగా భారతీయ ఐటీ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తూ వేలాది ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. మలేషియా ఇండియా డిజిటల్ కౌన్సిల్ డిజిటల్ సహకారానికి కొత్త మార్గాలను తెరుస్తోంది. భారతదేశ యూపీఐ వ్యవస్థ త్వరలో మలేషియాలో ప్రారంభం కానుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. భారతదేశం తన ప్రవాస భారతీయ సోదర సోదరీమణులను ఎల్లప్పుడూ ఆహ్వానిస్తుందని అన్నారు. చారిత్రాత్మక నిర్ణయంగా, ఇప్పుడు ఆరో తరం వరకు భారత వంశావళి కలిగిన మలేషియా పౌరులు ఓసీఐ(ఓవర్సీస్ సిటిజెన్ ఆఫ్ ఇండియా) కార్డు పొందగలరని తెలిపారు. త్వరలో మలేషియాలో ఒక కొత్త భారత రాయబార కార్యాలయం ప్రారంభం కానుందని తెలిపారు. ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలపరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### భారత్-మలేషియా మధ్య కీలక ఒప్పందాలు

- ఆడియో విజువల్ సహ ఉత్పత్తి
- అవినీతి నిరోధక చర్యలు
- ఐక్యరాజ్యసమితి శాంతి స్థాపన కార్యకలాపాలు
- విపత్తు నిర్వహణ ■ సెమీకండక్టర్ రంగం
- అంతర్జాతీయ బిగ్ క్యాట్స్ అలయన్స్
- వృత్తి విద్య, శిక్షణ
- భారత జాతీయ భద్రతా మండలి సచివాలయం
- మలేషియా జాతీయ భద్రతా మండలి
- ఆరోగ్య, వైద్య రంగాలలో సహకారం

### వ్యాపార వర్గాలతో ప్రధాని మోదీ భేటీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మలేషియాకు చెందిన నాలుగు ప్రముఖ పారిశ్రామిక నాయకులతో పరస్పర సంభాషణ జరిపారు. ఈ సమావేశంలో మలేషియా వ్యాపారవేత్తలు ముఖ్యంగా మౌలిక వసతులు, పునరుత్పాదక శక్తి, డిజిటల్ సాంకేతికత, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు, ఆరోగ్య రంగాలలో భారతదేశంలో లభ్యమవుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రోత్సహించారు. వికసిత్ భారత్ నిర్మాణం దిశగా భారత ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను వ్యాపార నాయకులు ప్రశంసించి, భారతదేశ అభివృద్ధి గాథపై తమ బలమైన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సుమారు మూడు మిలియన్ల భారత మూలాలు కలిగిన మలేషియన్లు మన దేశాల మధ్య సజీవ వంతెనలా ఉన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటంలో.. స్నేహపూర్వక దేశాల మద్దతు అత్యంత కీలకం. ప్రపంచ అస్థిరతలు నెలకొన్న ఈ కాలంలో, సముద్ర పొరుగు దేశాలైన భారత్ –మలేషియా తమ సంబంధాల సంపూర్ణ సామర్థ్యాన్ని సాకారం చేసుకోవడం అవసరం. ప్రధాని చేపట్టిన ఈ పర్యటన యొక్క అంతర్లీన సందేశం స్పష్టమని.. భారత్– మలేషియాతో తన సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.●



ఆర్థిక శక్తుల సమ్మేళనం

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంతో నూతన అవకాశాలు

***గత కొన్ని సంవత్సరాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వాణిజ్య రంగంలో చురుకైన, ఆత్మవిశ్వాసంతో కూడిన ఒక స్థితిని ఏర్పరుచుకుంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఈ దిశలో ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పవచ్చు. ప్రపంచంలోని అతిపెద్ద రెండు ప్రజాస్వామ్య, ఆర్థిక శక్తుల మధ్య కుదిరిన ఈ ఒప్పందం వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సరఫరా గొలుసులకు కొత్త దిశను ఇవ్వడమే కాకుండా, వికసిత్, ఆత్మనిర్భర భారత లక్ష్యాన్ని మరింత బలపరుస్తుంది...***

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 2025లో అమెరికా పర్యటన చేసినప్పటి నుండి, ఇరు దేశాల నడుమ సమతుల్యమైన, పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి తుదిరూపు దిద్దేందుకు క్రమానుగత చర్చలు జరుగుతున్నాయి. గత ఏడాది కాలంలో, తమ తమ ఆర్థిక వ్యవస్థలకు కీలకమైన రంగాలను సంరక్షిస్తూ, వివిధ స్థాయిలలో విస్తృత చర్చలు జరిపి చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి దారితీశారు. ఫలితంగా, ఫిబ్రవరి 2న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ద్వైపాక్షిక, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన విస్తృత అంశాలపై చర్చించారు. అనంతరం అధ్యక్షుడు ట్రంప్ అమెరికాకు ఎగుమతి అయ్యే భారత వస్తువులపై సుంకాలను 18%కి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకం, ఇతర పోటీ దేశాలపై అమెరికా విధించిన సుంకాల కంటే గణనీయంగా తక్కువగా ఉంది. భారత్-అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన రూపకల్పనపై కుదిరిన అంగీకారాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వాగతించారు. ప్రధాన మంత్రి రెండు దేశాల మధ్య సంబంధాలను బలపరచడంలో వ్యక్తిగత నిబద్ధత చూపినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రూపకల్పన భారత్-అమెరికా భాగస్వామ్యంలోని పెరుగుతున్న విశ్వాసాన్ని, క్రియాశీలతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ ఒప్పందం రైతులు, వ్యాపారవేత్తలు,

## అమెరికా- భారత్ సంయుక్త ప్రకటన

*అమెరికా–భారత్ మధ్య జరిగిన ఈ మధ్యంతర వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనాలు, నిర్దిష్ట ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. ఇది సమతుల్య వాణిజ్యానికి ఉమ్మడి నిబద్ధతను కూడా ప్రతిబింబిస్తుంది. అమెరికా, భారతదేశం మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం యొక్క కీలక నిబంధనలు...*

- అమెరికాకు చెందిన అన్ని పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగిస్తుంది లేదా తగ్గిస్తుంది. వీటిలో డ్రైడ్ డిస్టిల్లర్స్ గ్రెయిన్స్ (డీడీజీలు), పశుగ్రాసం కోసం ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా, ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, అదనపు ఉత్పత్తులు ఉన్నాయి.
- అమెరికా ఏప్రిల్ 2, 2025 నాటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను సవరించనుంది. దీని ప్రకారం వస్త్రాలు, దుస్తులు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్‌లు, రబ్బరు, సేంద్రీయ రసాయనాలు, గృహోపకరణాలు, హస్తకళ ఉత్పత్తులు, కొన్ని యంత్రాలు వంటి భారతదేశంలో తయారు చేయబడిన వస్తువులపై 18 శాతం పరస్పర సుంకం రేటును విధిస్తుంది.
- కొన్ని భారతీయ విమానాలు, విమాన భాగాలపై విధించిన సుంకాలను అమెరికా తొలగిస్తుంది.
- అమెరికా, భారత్ తమ తమ ఆసక్తి రంగాల్లో పరస్పరం ప్రాధాన్యత కలిగిన మార్కెట్ ప్రాప్యతను నిరంతర ప్రాతిపదికపై అందించేందుకు కట్టుబడి ఉన్నాయి.
- ఈ ఒప్పందం యొక్క ప్రయోజనాలు ప్రధానంగా రెండు దేశాలకు అందేలా చూసే తయారీ నిబంధనలను అమెరికా-భారతదేశం ఏర్పాటు చేస్తాయి.
- అమెరికా- భారతదేశం ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రభావితం చేసే నాన్-టారిఫ్ అడ్డంకులను పరిష్కరిస్తాయి.
- ఇరు దేశాలు వారికి వర్తించే సాంకేతిక నియమావళులకు అనుగుణంగా ఉండడాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా, పరస్పరం అంగీకరించిన రంగాల్లో తమ తమ ప్రమాణాలు, అనుసరించాల్సిన ప్రక్రియలపై అమెరికా, భారత్ చర్చించనున్నాయి.
- ఏ దేశమైనా విధించే సుంకాల్లో మార్పు జరిగిన సందర్భంలో, మరో దేశం తన కట్టుబాట్లను సవరించుకోవచ్చని అమెరికా, భారత్ అంగీకరించాయి.
- బిటిఎ చర్చల సమయంలో భారతీయ వస్తువులపై సుంకాలను తగ్గించాలనే భారతదేశ అభ్యర్థనను పరిశీలిస్తామని అమెరికా ధృవీకరించింది.
- ఇరు దేశాల మధ్య ఆర్థిక భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడానికి సరఫరా గొలుసుల స్థైర్యం ఆవిష్కరణలను పెంపొందించేందుకు అమెరికా-భారత్ అంగీకరించాయి. దీనికోసం, తృతీయ పక్ష మార్కెటేతర విధానాలను పరిష్కరించేందుకు పరస్పర అనుకూల చర్యలు తీసుకోబడతాయి.
- భారతదేశం రాబోయే ఐదు సంవత్సరాలలో అమెరికా నుండి $500 బిలియన్ల విలువైన ఇంధన ఉత్పత్తులు, విమానాలు, విమాన భాగాలు, విలువైన లోహాలు, సాంకేతిక ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గును కొనుగోలు చేయాలని యోచిస్తోంది.



ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థల ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలను అందించడం ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని బలోపేతం చేయడంతో పాటు మహిళలు, యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రూపకల్పన పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యాలను మరింత బలపరిచి, దృఢమైన, విశ్వసనీయ సరఫరా గొలుసులను బలోపేతం చేసి అంతర్జాతీయ వృద్ధికి తోడ్పడుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ పార్లమెంట్‌లో

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ముఖ్యాంశాలు

అమెరికాకు చెందిన **$30** ట్రిలియన్ల మార్కెట్ ఇప్పుడు భారతదేశానికి ప్రాధాన్యత ప్రవేశాన్ని మంజూరు చేస్తుంది.

- వస్త్రాలు, దుస్తులపై సుంకాలు 50% నుండి 18%కి తగ్గుతాయి. 113 బిలియన్ డాలర్ల యూఎస్ మార్కెట్‌లో పట్టుపై సున్నా శాతం సుంకాన్ని విధించనున్నారు.
- యంత్రాల ఎగుమతులపై సుంకాలు 18 శాతానికి తగ్గుతాయి. 477 బిలియన్ల డాలర్ల అమెరికాలో మార్కెట్‌లో అవకాశాలు ప్రారంభమవుతాయి
- 1.36 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ వ్యవసాయ ఎగుమతులపై సున్నా శాతం సుంకం ఉండనుంది.
- సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీ, పండ్లు, గింజలు, ప్రాసెస్ చేసిన ఆహారాలు వంటి కీలక ఉత్పత్తులు సున్నా సుంకాలు ఉండనున్నాయి.
- పాడి, మాంసం, పౌల్ట్రీ, తృణధాన్యాలు వంటి అత్యంత సున్నితమైన రంగాలు పూర్తిగా రక్షించబడ్డాయి.

**“ప్రియ మిత్రుడు, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడటం ఆనందంగా ఉంది. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులపై సుంకం ఇప్పుడు 18%కి తగ్గించబడినందుకు ఆనందంగా ఉంది. రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థలు, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పనిచేసినప్పుడు, అది మన ప్రజలకు ప్రయోజనం కలిగించడంతో పాటు పరస్పర ప్రయోజనకర సహకారానికి అపారమైన అవకాశాలను తెరుస్తుంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

### ఇతర పోటీ దేశాలపై అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు

భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఇతర పోటీ దేశాల కంటే తక్కువ సుంకాలను విధిస్తోంది. అమెరికా మార్కెట్లో ఇంకా అధిక సుంకాలను ఎదుర్కొంటున్న దేశాలు: చైనా (35%), వియత్నాం (20%), బంగ్లాదేశ్ (20%), మలేషియా (19%), ఇండోనేషియా (19%), ఫిలిప్పీన్స్ (19%), కాంబోడియా (19%), థాయిలాండ్ (19%).

### భారత ఉత్పత్తులపై అమెరికాలో తగ్గించిన టారిఫ్‌లు

తోలు, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాలు, గృహ అలంకరణ ఉత్పత్తులు, బొమ్మలు, యంత్రాలు, వాటి భాగాలు (విమాన భాగాలు మినహా)పై అమెరికా సుంకాలు తగ్గనున్నాయి.

### వ్యవసాయ ఉత్పత్తులపై సున్నా సుంకం విధింపు

అమెరికా 1.36 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన భారతీయ ఎగుమతులపై ఎటువంటి అదనపు సుంకాలు విధించదు. దీని ద్వారా లాభం పొందే ఉత్పత్తులు: మసాలాలు, టీ, కాఫీ, వాటి నుంచి తయారయ్యే ఉత్పత్తులు, కొబ్బరి, కొబ్బరి నూనె, వృక్ష మైనం, పోక చెక్క, బ్రెజిల్ నట్, జీడిపప్పు, చెస్ట్‌నట్ వంటి గింజలు, అవకాడో, అరటి, జామ, మామిడి, కివీ, బొప్పాయి, అనాస, షిటాకే, పుట్టగొడుగులు వంటి పండ్లు, కూరగాయలు, బార్లీ, కనారీ విత్తనాల వంటి ధాన్యాలు, బేకరీ ఉత్పత్తులు, కోకో, కోకో ఉత్పత్తులు, నువ్వులు, గసగసాలు, అలాగే ఫలాల గుజ్జు, జ్యూస్‌లు, జామ్‌ల వంటి ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు.

### గత కొన్నేళ్లలో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు

యూరోపియన్ యూనియన్‌తో పాటు, 2014 నుండి భారత ప్రభుత్వం మారిషస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ కింగ్డమ్, ఒమన్, ఆస్ట్రేలియాతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. న్యూజిలాండ్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించింది. 2025లో ఒమన్, యునైటెడ్ కింగ్డమ్‌తో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది.

మాట్లాడుతూ, ఇండియా-అమెరికా వాణిజ్య ఒప్పందం ముఖ్యంగా కార్మిక ఆధారిత, తయారీ రంగాల్లో భారతీయ ఎగుమతిదారులకు గణనీయమైన లాభాన్ని చేకూరుస్తుందని తెలిపారు. ఈ ఒప్పందం ఆహారం, వ్యవసాయ రంగాల్లో భారతదేశానికి సంబంధించిన కీలక సున్నిత అంశాలను పూర్తిగా పరిష్కరిస్తుందని తెలిపారు. ఇది చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపారవేత్తలు, నైపుణ్య కార్మికులు, పరిశ్రమలకు కొత్త అవకాశాలను అందిస్తుంది. ఇది “ప్రపంచానికి మేక్ ఇన్ ఇండియా”, “ప్రపంచానికి డిజైన్ ఇన్ ఇండియా”, “ప్రపంచానికి ఇన్నోవేట్ ఇన్ ఇండియా” అనే భారత దృష్టిని సాకారం చేయడానికి సహాయపడుతుంది. భారతదేశపు ఇంధన భద్రతను నిర్ధారించడం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత, అలాగే ప్రత్యామ్నాయ మార్కెట్లను, మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇంధన వనరుల వైవిధ్యీకరణ అత్యవసరం. వాణిజ్య మంత్రి పార్లమెంట్‌లో స్పష్టం చేస్తూ, వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అవసరమైన సాంకేతిక విధానాలను పూర్తి చేయడం, ఒప్పంద పత్రాల ప్రక్రియను ఖరారు చేయడానికి ఇరు పక్షాలు కలిసి పనిచేస్తాయని తెలిపారు.



**Narendra Modi** @narendramodi

यह हमारे लिए अत्यंत गर्व की बात है कि India AI Impact Summit के लिए दुनियाभर से लोग भारत आ रहे हैं। इससे हमारे देश के युवाओं के सामर्थ्य का भी पता चलता है। यह अवसर इस बात का भी प्रमाण है कि हमारा देश विज्ञान और टेक्नोलॉजी के क्षेत्र में तेजी से प्रगति कर रहा है और वैश्विक विकास में अहम योगदान दे रहा है।


दाने तपसि शौचं च विज्ञानं विनये नये।

विस्मयो न हि कर्तव्यो बहुरत्ना वसुन्धरा।।



**Rajnath Singh**
@rajnathsingh

**राष्ट्र की सुरक्षा का अर्थ, केवल उसकी भौगोलिक सीमाओं की रक्षा नहीं है। एक राष्ट्र की सांस्कृतिक अस्मिता की रक्षा, एक राष्ट्र की सभ्यतागत चेतना की सुरक्षा भी उतनी ही महत्वपूर्ण है। ऐसे में हमारे संत सदियों से भारत की सांस्कृतिक धारा के संरक्षक हैं।**



**Amit Shah** @AmitShah

जो PM गरीब कल्याण अन्न योजना देश के गरीबों के कल्याण का माध्यम बनी है, वह टेक्नोलॉजी से संपन्न होकर और भी अधिक पारदर्शी बनने जा रही है। गांधीनगर (गुजरात) में सेंट्रल बैंक डिजिटल करेंसी (CBDC) आधारित सार्वजनिक वितरण व्यवस्था का शुभारंभ किया। इससे देश भर में PDS आधुनिक व सरल बनेगा और मोदी जी के 'मिनिमम गवर्नमेंट, मैक्सिमम गवर्नेंस' के संकल्प को जमीन पर उतारेगा।

साथ ही पोषण, अन्नपूर्ति मशीन व उपभोक्ता हित से जुड़ी अन्य 5 योजनाओं का लोकार्पण किया व 'गरिमा पोषण' कार्यक्रम की राशि वितरित की।



**Nitin Gadkari**
@nitin_gadkari

**खादी, हथकरघा और हस्तशिल्पों को बढ़ावा देने के लिए 'महात्मा गांधी ग्राम स्वराज योजना' की पहल का ऐतिहासिक निर्णय #ViksitBharatBudget में लिया गया है। इस योजना के जरिए खादी, हैंडलूम और हैंडीक्राफ्ट को ग्लोबल मार्केटिंग से जोड़ा जाएगा, बुनकरों को बेहतर ट्रेनिंग मिलेगी जिससे ग्रामीण अर्थव्यवस्था को मजबूती मिलेगी।**

#UnionBudget2026



**Sarbananda Sonowal** @sarbana...

Gratitude to Hon'ble PM Shri @narendramodi ji for inspiring thousands of grassroots BJP karyakartas at the Booth Vijay Sankalp Sabha in Guwahati.

PM Modi ji gave the mantra of reaching every doorstep to take the message of development to all. Under his leadership, we are set for a rousing third term in Assam.

#PMModiInAssam



**Gajendra Singh Shekhawat** @gs...

किसान पहले, देश सर्वोपरि! 🌾🇮🇳

मोदी सरकार की स्पष्ट नीति — किसान हित से कोई समझौता नहीं।

भारत-अमेरिका ट्रेड डील में साफ संदेश: रागी, गेहूं, चावल, ज्वार, बाजरा, मक्का, कोदो, सांवा, कंगनी, ओट्स, अमरनाथ और नारियल जैसे भारतीय अनाज बाहर से नहीं आएंगे।

आत्मनिर्भर कृषि, स्वदेशी अन्न और अन्नदाता का सम्मान — यही है नए भारत की असली पहचान। 💪🌾

# Reforms to innovation: PM sets decade's agenda

**Press Trust of India**
letters@hindustantimes.com

**NEW DELHI:** Asserting that his government's "Reform Express" is benefitting common citizens in a big way, Prime Minister Narendra Modi on Sunday said his top three reform priorities for the next decade will be continued structural reforms, deepening innovation and further simplification of governance.

In an interview to PTI, Modi also said that by temperament, he is never satisfied as he believes that public life demands a certain constructive restlessness, a constant urge to do more, to improve faster, to serve better.

He was asked whether he was satisfied with the progress made on the reforms front.

Asked to prioritise three economic reforms for the next decade, Modi said, "Our direction is clear, rather than limiting it to a fixed number.

"First, we will continue structural reforms that improve competitiveness and productivity. Second, we will deepen innovation in technology, manufacturing and services. Third, we will simplify governance further so that citizens and businesses can operate with greater ease and trust," he said.

Modi said reforms have helped the common citizen, the menace of middlemen has reduced and infrastructure expansion has improved connectivity and cut down logistics costs.

"Often, there is a limited understanding of the word 'reforms' as referring only to the economy and industry. But reforms in the social sector are as important.

"Programmes like Aspirational Districts and Aspirational Blocks have transformed lives in areas once neglected as

continued on →9
→FULL INTERVIEW, P13

## What Modi said on...

**TRADE DEALS** These trade agreements... are the outcome of a more competitive domestic industry, a confident approach and an open outlook... When we ensured political stability, policy predictability and a reform-oriented approach, the world wanted to invest in India...We are entering into these trade deals from a position of strength.

**BUDGET 2026** None of our budgets has been made with an attitude of creating a run-of-the-mill 'bahi khata'...This is not a 'now or never' moment born out of compulsion. It's a 'we-are-ready' moment born out of preparation... Budget reflects a yearning to become a developed nation.

**DEFENCE SECTOR** During Operation Sindoor, one could see the benefits of the reforms we have undertaken in the last decade...In this year's budget, a record Rs 7.85 lakh crore have been allocated to the defence sector...Our government has been clear -- we will do whatever it takes to support our forces.

**WOMEN EMPOWERMENT** Welfare of women guides every decision our government takes. Whether it is space or start-ups, they [women] are making a great impact...It is my conviction that women will play the most important role in creating 'Viksit Bharat'.

**AI INFRASTRUCTURE** ...Artificial Intelligence needs computing power and data centre infrastructure. By expanding capacity today, we are laying the foundations for a thriving Indian AI ecosystem.

# Safety to equity: India AI summit set to put Global South at forefront

5-day event begins today amid push for democratising AI resources

AASHISH ARYAN
New Delhi, 15 February

The five-day India AI Impact Summit 2026, which begins here on Monday, is set to become the first such gathering aimed at amplifying the voice of the Global South — its concerns and expectations — in the debate across the world on artificial intelligence.

Government officials said the AI Impact Summit will put forth India's perspective, alongside that of several other developing nations, on "democratising AI resources for social and economic growth," with an emphasis on making the technology more human-centric.

Officials said this approach marks a shift from earlier AI summits, which largely reflected priorities of developed economies, particularly their focus on safety. The first of those meetings, the Bletchley Park summit in the United Kingdom in November 2023, was explicitly framed as the AI Safety Summit.

Deliberations there focused on risks posed by frontier AI models and on regulatory frameworks governments might adopt to ensure the technology delivered societal benefits while mitigating harm. The second Safety Summit followed in South Korea in May 2024. It was succeeded by the AI Action Summit in Paris in February 2025, where sustainability emerged as the central theme.

The theme for the summit that India is hosting has transitioned from "safety" to "action" to "impact", an official noted. "Over the past three years, the ambit of the impact of AI has expanded from worrying about just safety and action taken to issues such as innovation, future of work, development, democratising AI, social good and the Global South."

A senior Ministry of External Affairs official said India's priorities diverge from those of Europe. "Our perspective, unlike that of Europe, which is focused on security and safety, is how to use technology as a tool to empower our people — to increase inclusivity and deliver more efficient governance, especially to the remotest parts of the country." For the summit, discussions are expected to centre on equitable access to AI for developing economies, another official said. Participating nations and companies are also likely to examine how users can be better factored into AI deployment strategies. The agenda may include AI startup models and policy playbooks that could benefit Global South economies but have yet to scale, alongside debates on skilling and reskilling initiatives aimed at cushioning potential job displacement while positioning AI as an economic opportunity.

Achieving those goals, however, presents structural challenges. The US remains home to many of the companies leading the production, manufacturing, dissemination and consumption of graphics processing units (GPUs), the high-performance chips essential for training advanced AI models.

China, meanwhile, has pursued workarounds to technology and GPU sanctions while embracing a more open approach to AI models. Its most advanced system, DeepSeek R1, is claimed to have been developed at a fraction of the cost of rivals such as ChatGPT and has been open-sourced for broader experimentation and scrutiny. No major gaps have been publicly confirmed.

For India, which has advocated on behalf of countries with limited AI infrastructure, a key test will be crafting a declaration that calls for more equitable distribution of high-cost assets such as GPUs, while balancing commercial realities, including the interests of US technology companies.

The summit, to be held at Bharat Mandapam from February 16 to 20, will convene policymakers, industry leaders and technology innovators. "The key message we want to send is that whatever happens with AI needs to be human-centric and inclusive," IT Secretary S Krishnan said. "There needs to be democratic access to AI resources, and it needs to be done in a way where people are at the centre of this process."

As many as 20 heads of state and government are expected to attend, including French President Emmanuel Macron and Brazilian President Lula da Silva, along with ministerial delegations from more than 45 countries. The summit's theme is "People, Planet and Progress." Since September, seven thematic working groups, co-chaired by representatives from the Global North and Global South, have been developing proposed outcomes, including frameworks for AI Commons, trusted AI tools, shared compute infrastructure, and sector-specific compendiums of AI use cases.

UN Secretary-General António Guterres, who will travel to India for the summit, has warned against AI becoming the preserve of a handful of advanced economies. "It would be totally unacceptable that AI would be just a privilege of the most developed countries or a division only between two superpowers," Guterres told *PTI*. The next AI Summit is scheduled to be held in Switzerland.

WITH INPUTS FROM ARCHIS MOHAN & PTI

More on business-standard.com

AI IMPACT SUMMIT

### Delhi is all dressed up

New Delhi will this week host the India AI Impact Summit from February 16 to 20, the first such meet to be hosted in the Global South


AJAYA KUMAR MOHANTY

**What to expect**

- 250,000 registered participants
- 500 sessions across five days
- 100 CXOs expected
- 200,000 people on an average and rolling basis
- 400 firms' exhibition booths
- 450 start-up pods
- 100+ foreign delegations
- 20 head of states/ governments

**Security, air pollution and beautification**

- 22 VVIP motorcades in New Delhi on February 19 and 20
- 10,000 Delhi Police personnel
- 700 security cameras to be monitored
- 959 RFID-enabled bins installed by NDMC

**Other details**

- UPI backed by credit card will be payment option
- Access through QR codes as well as DigiYatra app

**Summit highlights**

- $70-100 bn investments expected to be announced
- 7 'chakras' or guiding principles to shape discussions
- 500 startups will showcase indigenous AI solutions, competing for over ₹2.5 cr
- Formal rollout of the IndiaAI Compute Pillar
- Companies looking to build localised solutions will get access to AI Kosh, a unified national data platform

**AI and India**

- 14% Indians actively use AI
- 86% of Indian firms exploring or deploying AI
- $928 mn in AI-focused VC investments were made last year, up 26% Y-o-Y
- India accounted for 16% of the world's 3.8 bn generative AI app downloads in 2025

Source: PIB, MEA, summit website, govt sources

## INFRA DEVELOPMENT ON FAST TRACK

# ₹1.5 Lcr Road and Railway Projects Get Green Signal




## Urban Challenge Fund of ₹1 lakh cr proposed to provide central assistance over 5 yrs

**Our Bureau**

**New Delhi:** The cabinet approved infrastructure projects worth about ₹1.50 lakh crore, spanning urban development, transport connectivity, rail capacity expansion and startup financing, in a push aimed at cutting travel time and logistics costs while crowding in private capital.

The centrepiece of the package is the proposed Urban Challenge Fund (UCF), which will provide ₹1 lakh crore in central assistance over five years. The fund will cover up to 25% of project costs, subject to states and urban local ... funding from the market.

The government said the UCF is expected to catalyse total investments of around ₹4 lakh crore in the urban sector over the next five years. The move signals a shift in India's urban development model — from grant-based financing to a market-linked, reform-driven and outcome-oriented framework.

The decisions underscore the government's dual strategy of accelerating infrastructure development while strengthening the financial architecture to support private enterprise. By blending public capital with market-based financing models such Was the hybrid annuity model (HAM) and structured fund-of-funds mechanisms, the package seeks to reduce logistics costs, enhance urban productivity and deepen capital markets, reinforcing infrastructure as a key driver of medium-term growth.

# PM lands on North-East's 1st highway airstrip in Assam

## Unveils Infra Projects Worth Over ₹5,500cr In Election-Bound State

Rajib Dutta & Prabin Kalita | TNN


A C-130J aircraft carrying PM Modi lands at the emergency landing facility

PTI

**Dibrugarh/Guwahati:** PM Narendra Modi landed on the North-East's first emergency landing facility, a highway airstrip at Moran in Assam's Dibrugarh district, and rolled out a package of infrastructure projects worth more than Rs 5,500 crore across the poll-bound state, spanning defence preparedness, connectivity, education and digital capacity.

Modi flew in from Chabua airfield on Saturday aboard an IAF C-130J, touching down on the 4.2km-long specially reinforced stretch of the Moran bypass built at a cost of Rs 100 crore. Designed for dual civil-military use, the emergency landing facility doubles as a national highway and can serve as a backup to Dibrugarh airport during natural disasters or conflict.

Officials said the strip can handle fighter aircraft up to 40 tonnes and transport planes up to 74 tonnes maximum take-off weight, strengthening rapid deployment and relief operations in a sensitive region close to the Chinese border.

The Prime Minister's landing was followed by a 40-minute IAF aerial display underscoring the strip's operational readiness. Sukhoi Su-30MKI and Rafale fighters conducted take-offs and landings, An-32 transports showcased short-field operations, and advanced light helicopters simulated humanitarian assistance and disaster relief missions. Garud Commandos rappelled onto the strip in a demonstration.

Later in Guwahati, Modi inaugurated the Kumar Bhaskar Varma Setu, a six-lane, 7.75km concrete bridge over the Brahmaputra built at a cost of Rs 3,030 crore. The bridge, the first of its kind in the North-east, cuts travel time between Guwahati and North Guwahati to about seven minutes from roughly 30 minutes via the Saraighat bridge. Designed for high seismicity, it uses friction pendulum bearings and a real-time bridge health monitoring system. Modi had laid the foundation stone in Feb 2019.

At Lachit Ghat, the PM unveiled the temporary campus of IIM Guwahati, the region's second IIM and India's 22nd. The Rs 555-crore permanent campus will be built at Palasbari near Guwahati, with classes beginning from a transit campus at Tech City, Bongora, under mentorship of IIM Ahmedabad.

He also inaugurated NE's National Data Centre at Amingaon in Kamrup, a Rs 348-crore facility with an 8.5-MW sanctioned load and advanced rack capacity to host mission-critical govt applications and serve as a disaster recovery hub under Digital India. A fleet of electric buses and other connectivity projects were also launched.

PM UNVEILS BRIDGE, IIM, DATA CENTRE

# Assam gets projects worth over ₹5,500 cr


PM Narendra Modi flanked by Assam CM Himanta Biswa Sarma (left), and Union Minister Sarbananda Sonowal (right), in Guwahati on Saturday

ANI

## Projects aim to boost connectivity, improve digital infrastructure

PRESS TRUST OF INDIA

... ister Himanta Biswa were present on the occasion. The bridge will cut travel time between Guwahati and North Guwahati to just seven minutes.

High-performance stay cables were used to ensure dura- ... east, and flagged off 225 electric buses for four cities, including the Assam capital. Union Minister of Ports, Shipping and Waterways Sarbananda Sonowal, several state ministers, MPs, MLAs and senior government officials

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం, మార్చి 15

# సురక్షిత ఉత్పత్తులు నమ్మకమైన వినియోగదారులు

*ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2026 యొక్క ఇతివృత్తం "సురక్షిత ఉత్పత్తులు, నమ్మకమైన వినియోగదారులు". ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరిశ్రమలను ఎప్పటి నుంచో లోపరహిత (జీరో-డిఫెక్ట్) ఉత్పత్తులను తయారు చేయాలని ప్రోత్సహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వినియోగదారుల హక్కులను రక్షించేందుకు అనేక డిజిటల్ వేదికలను అమలు చేస్తోంది. తప్పుదారి పట్టించే ప్రకటనలపై కఠిన చర్యలు తీసుకుంటూ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడుతోంది.*

- పాత చట్టాన్ని రద్దు చేస్తూ వినియోగదారుల హక్కుల రక్షణ వ్యవస్థను ఆధునికీకరించేందుకు వినియోగదారుల సంరక్షణ చట్టం, 2019 అమలు చేయబడుతుంది.
- ఈ-జాగృతి పోర్టల్ (https://e-jagriti.gov.in/) ను జనవరి 1, 2025న ప్రారంభించారు. ఇది కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, ఫేస్‌లెస్ ఆన్‌బోర్డింగ్ వంటి సౌకర్యాల ద్వారా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారాన్ని సులభతరం చేస్తుంది.
- విచారణకు ముందస్తు పరిష్కారం కోసం టోల్-ఫ్రీ నంబర్ 1915కు ఫిర్యాదు నమోదు చేయవచ్చు. పరిష్కారానికి గడువు 45 రోజులు. గత మూడు సంవత్సరాలుగా నెలకు సగటున ఒక లక్షకు పైగా ఫిర్యాదులు అందుతున్నాయి.






"ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులందరికీ శుభాకాంక్షలు. మన ఆర్థిక వ్యవస్థ మీ కొనుగోలు శక్తిపై ఆధారపడి అభివృద్ధి చెందుతుంది. భారత ప్రభుత్వం ప్రతి వినియోగదారుడిని రక్షించడానికి, సాధికారత కోసం కట్టుబడి ఉంది.

*– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

న్యూ ఇండియా సమాచార్ పక్ష పత్రిక

**RNI NO.: DELENG/2020/78811 MARCH 1-15, 2026**

RNI Registered No DELENG/2020/78811 (Publishing Date: February 19,2026 Pages-60)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003